
అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
బుధవారం 20-11-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 271 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50



కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చెల్లదు

ఇప్పటికే భర్తీ చేసిన వాళ్ల జోలికెళ్లొద్దు

కొత్తగా నియామకాలు

చట్ట ప్రకారమే ఉండాలి : హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 16ను హైకోర్టు రద్దు చేసింది. సెక్షన్ 10ఏ ప్రకారం రూపొందించిన జీవో 16కు చట్టబద్ధత లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు మంగళవారం హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ నామారపు రాజేశ్వర్‌రావుతో కూడిన ద్విసభ్య ధర్మాసనం 40 పేజీల తీర్పును వెలువరించింది. జీవో 16 చెల్లదంటూ కొట్టివేసింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గత ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారంటూ పలువురు నిరుద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేయాలనీ, చట్ట ప్రకారం పరీక్షలను నిర్వహించి అర్హులైన వారిని ఎంపిక చేసి పోస్టుల్లో భర్తీ చేయాలని నిరుద్యోగులు దాఖలు చేసిన పిటిషన్‌లలో పేర్కొన్నారు. ప్రభుత్వంలోని మొత్తం 40 విభాగాల్లోని 5,544 మంది కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ప్రస్తావించారు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న 2909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్ లెక్చరర్లు, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యా శాఖలో 131 మంది అటెండర్లు, వైద్యారోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసిందని వివరించారు. ప్రభుత్వ జీవో, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ...11లో

చనిపోయిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్

10లో..

నర్సాపూర్ పోలీసుల నిర్వాకం

ఖాకీల తీరుపై సర్వత్రా విమర్శలు





ఆడబిడ్డలను కోటీశ్వరుల్ని చేస్తాం

హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ అభివృద్ధి

- ఉమ్మడి జిల్లా అంతా మహిళామణులే అధికారులు
- రూ.6 వేలకోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు
- కుట్రలు చేస్తే ఊచలు లెక్కించాల్సిందే
- ఒక్కసారి ఓడిస్తే.. కేసీఆర్ ప్రజల ముఖం చూడరా?
- కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- కేసీఆర్ అనే మొక్కను మొలవనివ్వను
- కిషన్‌రెడ్డి గుజరాత్ వెళ్ళిపో.. : వరంగల్ ప్రజాపాలన విజయోత్సవసభలో సీఎం రేవంత్‌రెడ్డి

ఇందిరమ్మ రాజ్యం రావాలని నమ్మిన గడ్డ వరంగల్

ఇందిరమ్మ రాజ్యం రావాలని నమ్మిన గడ్డ వరంగల్.మహిళా పురోగతి సాధించేందుకు వరంగల్‌కు మొట్టమొదటిసారిగా అవకాశం ఇచ్చారు. మహిళా సభ్యులకు లోన్ తీసుకున్న కుటుంబంలో ఎవరికన్నా ఏమన్నా అయితే ఇబ్బందులు పడకుండా లోన్ బీమా ఎంతో ఉపయుక్తకరంగా ఉంటుంది.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నీ నెరవేరుస్తాం.

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తన ఆఖరి శ్వాస, చివరి రక్తపు బొట్టు వరకు రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతానని, కేసీఆర్ అనే మొక్కను మళ్లీ మొలవనివ్వనని సీఎం స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయాలని వరంగల్ గడ్డపై ఈ సభను నిర్వహిస్తున్నామని, ఈ సభ మహిళలకే అంకితమన్నారు. హైదరాబాద్‌కు దీటుగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఏడాది ప్రజాపాలన పూర్తవుతున్న సందర్భంగా మంగళవారం హనుమకొండలో నిర్వహించిన విజయోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఇందిరా మహిళా శక్తి మహిళా గ్రూపులు ఏర్పాటు చేసిన ఉత్పత్తుల మేళాను తిలకించారు. 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగసభలో సీఎం మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాళోజీ కళాక్షేత్రం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. పదేండ్లు వాళ్ల చేయని పనులను పది నెలల్లోనే కాంగ్రెస్ ప్రజాపాలనలో పూర్తి చేశామని, అందుకే వరంగల్ గడ్డపై ఈ విజయోత్సవ సభను నిర్వహించుకోవడం గర్వంగా ఉందని తెలిపారు. ఈ జిల్లా నుంచి ఎన్నికైన కొండా సురేఖ, సీతక్క.. మంత్రివర్గంలో మంత్రులుగా ఉన్నారని, మీ తీర్పు వల్లే ఇది సాధించగలిగామని తెలిపారు. పాలకుర్తిలో ఒక రాక్షసుడు రాజ్యమేలితే ఆ కొండను ఢీకొట్టి గెలిచిన మరో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అని అన్నారు. వరంగల్ ఎంపీగా డాక్టర్ కడియం కావ్య, మేయర్‌గా గుండు సుధారాణి, ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీగా, అనేక ప్రభుత్వ శాఖలకు అధికారులుగా, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లుగా మహిళాధికారులే ...10లో

అమ్మకానికి ప్రభుత్వ బ్యాంక్‌ల వాటాలు

నాలుగింటిలో విక్రయానికి కేంద్రం యోచన



ముంబయి : ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల విక్రయానికి మోడీ సర్కార్ మళ్లీ తెరలేపుతోంది. తాజాగా నాలుగు ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల్లో మైనారిటీ వాటాలను ప్రయివేటు శక్తులకు విక్రయించడానికి వీలుగా కేంద్ర ఆర్థిక శాఖ ప్రణాళికలు రూపొందిస్తుంది. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, యూకో బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్‌ల్లో వాటాలను ఉపసంహరించుకోనుందని రాయిటర్స్ ఓ రిపోర్టులో తెలిపింది. త్వరలో జరగన్ను కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఆయా బ్యాంక్‌ల్లో వాటాల విక్రయానికి సంబంధించి ఆమోదం తెలిపే అవకాశం ఉందని ఆర్థిక శాఖ వర్గాలు తెలిపాయి. స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ నిబంధనల పేరుతో వాటాల అమ్మకాన్ని తెరమీదకు తెస్తోంది.

ఈ ఏడాది సెప్టెంబర్ ముగింపు నాటికి సెంట్రల్ బ్యాంక్‌లో కేంద్రానికి 93 శాతం, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో 96.4 శాతం, యుకో బ్యాంకులో 95.4, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులో 98.3 శాతం చొప్పున వాటాలున్నాయి. ఓపెన్ మార్కెట్లో ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా వాటాల విక్రయం పరిశీలనలో ఉందని అధికార వర్గాల సమాచారం. లిస్టెడ్ కంపెనీల్లో 25 శాతం వాటాలను విక్రయించాలని సెబీ నిబంధనలు చెబుతున్నాయి. అయితే ఈ నిబంధన నుంచి ప్రభుత్వ రంగ సంస్థలకు 2026 ఆగస్టు వరకు మినహాయింపు ఉంది. అయినప్పటికీ మోడీ సర్కార్ ఎప్పటిలాగానే ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను విక్రయించడానికి ఆసక్తిగా ఉందని స్పష్టమవుతోంది. వాటాల విక్రయంపై బ్యాంక్ అధికారులు, ఆర్థిక శాఖ వర్గాలు అధికారికంగా స్పందించడానికి నిరాకరించాయి.

నేడే మహా సంగ్రామం

జార్ఖండ్‌లో రెండో విడత పోలింగ్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మహారాష్ట్రలో నేడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ మహా సంగ్రామానికి సంబంధించిన పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగియనుంది. అలాగే జార్ఖండ్‌లో రెండో విడత ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కానున్నది. అయితే కొన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ ముగియనున్నది. పోలింగ్ ముగిసిన అనంతరం సాయంత్రం 6 గంటలకు వివిధ సంస్థలు మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల అంసెబ్లీ ఎన్నికలపై ఎగ్జిట్‌పోల్స్ విడుదల చేయనున్నాయి.

మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు

మొత్తం 4,136 మంది అభ్యర్థులు

మహాయుతి కూటమి : బీజేపీ- 149, శివసేన (షిండే)- 81, ఎన్‌సీపీ (అజిత్ పవార్)- 59 పోటీ

ఎంవీఏ కూటమి : కాంగ్రెస్ 101, శివసేన (యూబీటీ) 95 మంది, ఎన్‌సీపీ ...11లో

ప్రభుత్వానికి భయమెందుకు?

ఫార్మా రైతులను కలిసేందుకొస్తే అరెస్టులు దుర్మార్గం

రైతులను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదు :

గిరిజన, వ్యవసాయ కార్మిక సంఘం నేతలు



నవతెలంగాణ-కొడంగల్

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని ఫార్మా రైతులను పరామర్శించేందుకు వెళ్తున్న ప్రజాసంఘాల నాయకులను అడ్డుకోవడం దుర్మార్గమని, బాధితులను కలిసేందుకు వస్తే.. ప్రభుత్వానికి భయమెందుకని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ నాయక్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు ప్రశ్నించారు. మంగళవారం గిరిజన సంఘం, వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి, రోటి బండతండా, పులి కుంటతండా గ్రామాల్లోని ఫార్మా భూ బాధితులను కలిసేందుకు వెళ్తున్న నాయకులను తుంకిమెట్ల చౌరస్తా వద్ద భారీకేడ్లు వేసి అడ్డుకున్నారు. దాంతో పోలీసులు, ప్రజాసంఘాల నాయకుల మధ్య తోపులాట జరిగింది. ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేసి బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫార్మా కంపెనీ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అభివృద్ధి పేరుతో ఫార్మా కంపెనీకి 300 ఎకరాల కోసం.. దళితుల, గిరిజనుల, బలహీన వర్గాల భూములను ప్రభుత్వం తీసుకోవడంతో ఇక్కడి రైతులు నిర్వాసితులుగా మారుతున్నారని ...11లో

కొడంగల్ కోర్టులో లొంగిపోయిన భోగమోని సురేష్

14 రోజుల జ్యూడీషియల్ కస్టడీ

11లో..

ప్రజాసంఘాల నాయకుల అరెస్టును ఖండిస్తున్నాం

గిరిజనులపై నిర్బంధం ఆపాలి : వ్యకాస

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తేయాలి

గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి



కార్మికులపై వేధింపులు ఆపాలి

రిక్రూట్‌మెంట్ నిర్వహించాలి :

ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్.రావు

డిపోలు, హైదరాబాద్ బస్సు భవన్ వద్ద ధర్నా


నవతెలంగాణ - ముషీరాబాద్/విలేకరులు

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్.రావు, సీఐటీయూ హైదరాబాద్ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ అన్నారు. ఆర్టీసీలో కార్మిక సంఘాలపై విధించిన ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలని, కార్మికులపై యాజమాన్యం, ప్రభుత్వం వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆర్టీసీ డిపోల ...11లో

సాగు భూముల్లోనే ఫార్మా !

కొడంగల్ ప్రాంతంలో 1,314 ఎకరాల్లో ఫార్మా విలేజ్..

- పట్టా భూములు 676.25 ఎకరాలు, అసైన్డ్ 637.36 ఎకరాలు
- మూడు రెవెన్యూ గ్రామాలు, రెండు తండాల పరిధిలో ఏర్పాటు...
- భవిష్యత్తులో తండాలు ఉండబోవని స్థానికుల్లో ఆందోళన..
- భూములు ఇవ్వడానికి రైతుల నిరాకరణ..
- కాంగ్రెస్ పార్టీకి బలమున్న ప్రాంతాల్లోనే వ్యతిరేకత
- రైతులను ఒప్పించాకే ముందుకెళతామంటున్న అధికారపార్టీ, ప్రభుత్వ వర్గాలు
- ఫార్మా ఒక్కటే కాదు..అనేక కంపెనీలు, సంస్థలు వస్తాయని లీకులు
- ఎకరానికి రూ. 16 లక్షలు, ఇంట్లో ఎందరున్నా 125 గజాల స్థలం ఇస్తామని ప్రచారం
- అరెస్టులు తగ్గినా ఇంకా ఆ ప్రాంతాల్లో ఆందోళన
- పరిశీలనకు వెళ్తున్న వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నేతలను అడ్డుకుంటున్న పోలీసులు





లగచర్ల నుంచి నవతెలంగాణ రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి సైదులు

రాష్ట్రంలో ఫార్మా విలేజ్‌ల ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. 1000-2000 ఎకరాల చొప్పున మొత్తం 20 వేల ఎకరాల్లో పది ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ దిశగా ప్రభుత్వం ఇప్పటికే తొమ్మిది జిల్లాలను గుర్తించింది. తొలుత వికారాబాద్, మెదక్, నల్లగొండ జిల్లాల్లో మూడు ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు మూడుచోట్ల భూసేకరణ ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాలోని సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ ప్రాంతంలో ఫార్మా ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఇందుకు దుద్యాల మండల పరిధిలో మూడు రెవెన్యూ గ్రామాల పరిధిలో రైతుల నుంచి భూములు సేకరించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ ఏడాది జూలై నెలలో బహిరంగ ప్రకటన చేసింది. అప్పటి నుంచి రైతులు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తూ వస్తున్నారు. కలెక్టర్ కార్యాయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 11వ తేదీన ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఈ సందర్భంలోనే కలెక్టర్‌తోపాటు ఇతర అధికారులపై దాడులు జరిగాయి. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ ఘటన వేడి ఇంకా చల్లారలేదు. అధికారులపై దాడి జరగడంతో పలువురిపై కేసులు నమోదయ్యాయి. పోలీసుల బందోబస్తుతో దాడి జరిగిన ప్రాంతాల్లో ప్రజలు భయంతో ఉన్నారు. పరిశీలనకు ...10లో



వాతావరణ నిధి, ఉక్రెయిన్‌పై కుదరని రాజీ

గాజా, లెబనాన్‌లో

సమగ్ర కాల్పుల విరమణ : జీ -20 పిలుపు

పలు దేశాల నేతలతో మోడీ ద్వైపాక్షిక భేటీలు

వివరాలు 11లో



24న అఖిలపక్ష సమావేశం

25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

వివరాలు 2లో



ఆవిష్కరణల రంగంలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆవిష్కరణల రంగంలో హైదరాబాద్ గ్లోబల్ సిటీగా తన స్థానాన్ని మరింతగా సుస్థిర పర్చుకుంటోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం హైటెక్ సిటీలో గల తత్వ నాలెడ్జ్ పార్కులో ఎవర్‌నార్త్ ఆరోగ్య సేవల సంస్థ ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి గ్లోబల్ సామర్థ్య కేంద్రాన్ని(జీసీసీ) మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవర్ నార్త్ ఏర్పాటు ద్వారా వెయ్యి మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయని తెలిపారు. బెంగళూరులోని సిగ్నా హెల్త్ సొల్యూషన్స్ సంస్థ అంతర్జాతీయ ఆరోగ్య వ్యాపారానికి డేటా, అనలిటిక్స్ లాంటి సాంకేతిక సేవలను అందించే కేంద్రంగా ఎవర్ నార్త్ పనిచేస్తుందని వివరించారు. సిగ్నా సంయుక్త భాగస్వామ్యం ద్వారా ఎవర్ నార్త్ 1.9 కోట్ల భారతీయులకు ఆరోగ్య సేవలను అందిస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిగ్నా గ్రూప్ ప్రధాన సమాచార అధికారి నోయెల్ ఎడర్, రాష్ట్ర ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, రాష్ట్ర లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

- నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి
- మెడికల్ కళాశాల ఘటనపై విచారణ



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ర్యాగింగ్‌కు పాల్పడితే ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామని నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి అన్నారు. ఈనెల 11న సాయంత్రం నల్లగొండ మెడికల్ కాలేజ్ హాస్టల్‌లో సీనియర్లు జూనియర్లను ర్యాగింగ్ చేస్తూ, భౌతిక దాడి చేశారని కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ రామచంద్రు ఫిర్యాదు చేశారన్నారు ఈ మేరకు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బీఎన్ఎస్ సెక్షన్స్‌తోపాటు ర్యాగింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు మంగళవారం డీఎస్పీ వెల్లడించారు. దాడికి పాల్పడిన వారిని విచారించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీ శరత్ చంద్రపవార్ ఆదేశానుసారం మెడికల్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. కాలేజీలు, హాస్టళ్లలో ర్యాగింగ్ లాంటి ఏమైనా జరిగితే వెంటనే పోలీసులకుగానీ, డయల్ 100కిగానీ సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ర్యాగింగ్ భూతాన్ని సమిష్టిగా ప్రతి ఒక్కరూ పారదోలాలన్నారు.

21 నుంచి 24 వరకు ప్రపంచ మత్స్యకార దినోత్సవాలు

- ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలో ఈనెల 21 నుంచి 24 వరకు మత్స్యకారుల దినోత్సవాలను నిర్వహిస్తామని తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం గ్రౌండ్ దగ్గర, ఐమాక్స్ థియేటర్ పక్కన జరగబోయే ఈ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి మత్స్యకారులు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఉత్సవాలను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రారంభించనున్నారని తెలిపారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరుకానున్నట్టు తెలిపారు. ఫిష్‌ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా మత్స్యకారులు వివిధ రకాల ఫిష్ వంటకాలను ప్రదర్శిస్తారు. ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

మోడల్ స్కూల్ టీచర్లకు జీతాలు పడ్డాయ్...



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 194 మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వారి ఖాతాల్లో మంగళవారం జీతాలు జమ అయ్యాయి. 'ప్రభుత్వ ఉద్యోగులే... 1న జీతం రాదు'అనే శీర్షికన నవతెలంగాణలో మంగళవారం ప్రత్యేక కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీతాలు ఎందుకు ఆలస్యమవుతున్నాయని మోడల్ స్కూల్ అదనపు సంచాలకులను సమాచారం అడిగినట్టు తెలిసింది. వెంటనే వారికి జీతాలు చెల్లించాలని కోరినట్టు సమాచారం. దీంతో మంగళవారం సాయంత్రం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సంబంధించిన అక్టోబర్ జీతాలను వారి ఖాతాల్లో జమ చేయడం గమనార్హం. దీంతో మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న మూడు వేల మంది రెగ్యులర్, 1,500 మంది ఔట్‌సోర్సింగ్, అవర్లీ బేస్డ్ ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. జీతాలను విడుదల చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి టీఎస్ఎంఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి కొండయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ మహేష్, టీఎంఎస్టీఏ అధ్యక్షులు భూతం యాకమల్లు, పీఎంటీఏటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీశ్ హర్షం ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి, మోడల్ స్కూల్ అదనపు సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారికి ధన్యవాదాలు తెలిపారు. 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రతినెలా ఒకటో తేదీన జీతాలివ్వాలని కోరారు.

విద్యుత్ ఆర్టిజన్స్‌ను కన్వర్షన్ చేయాలి



- తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ డిమాండ్
- డిసెంబర్ మొదటివారంలో జిల్లాల పర్యటన
- 10వ తేదీ లోపు చలో విద్యుత్ సౌధ చలో అసెంబ్లీ కూడా...
- భవిష్యత్ కార్యాచరణ ప్రకటన

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న 20వేల మంది ఆర్టిజన్లను విద్యార్హతలను బట్టి పర్మినెంట్ ఉద్యోగులుగా కన్వర్షన్ చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ డిమాండ్ చేసింది. ఇలా చేయడం వల్ల విద్యుత్ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి అదనపు ఆర్థికభారం ఉండబోదని జేఏసీ నేతలు తెలిపారు. మంగళవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జేఏసీ నాయకుల సమావేశం ఆర్గనైజింగ్ సెక్రటరీ కే శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగింది. జేఏసీ చైర్మెన్ కే ఈశ్వరరావు (టీజీయూఈఈయూ-సీఐటీయూ), కన్వీనర్ ఎంఏ వజీర్ (టీఎస్‌పీఈయూ-1535), కో చైర్మెన్లు బీ శంకర్ (ఏఐటీయూసీ-హెచ్64), వీ నరేందర్, సీహెచ్ ఎల్లయ్య (బీపీఏయూ-541), కో కన్వీనర్ వడ్ల తిరుపతి (టీఆర్‌వీకేఎస్-హెచ్58) తదితరులు మాట్లాడారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన జేఏసీ నేతలు కూడా సమావేశంలో తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా భవిష్యత్ కార్యాచరణను జేఏసీ రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది.

డిసెంబర్ మొదటివారంలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పర్యటనలు చేయాలని నిర్ణయించారు. అలాగే డిసెంబర్ 10వ తేదీలోపు చలో విద్యుత్ సౌధ పేరుతో భారీ ప్రదర్శన నిర్వహించాలనీ, ఈలోపు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైతే చలో అసెంబ్లీ ఆందోళన నిర్వహించాలని పిలుపునిచ్చారు. గతంలో ఏపీఎస్ఈబీ, ట్రాన్స్‌కో, డిస్కంల్లో పలువురు ఐఏఎస్ అధికారులు సీఎమ్‌డీలుగా ఉన్నప్పుడు విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్, కాంట్రాక్ట్ ఔట్‌స్టాండింగ్ వర్కర్స్‌ను రెగ్యులర్ చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్టిజన్లు అనేక ఆశలు పెట్టుకున్నారని చెప్పారు. ఇప్పటికే పలు రూపాల్లో తమ డిమాండ్‌ను విద్యుత్ సంస్థల యాజమాన్యాలు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఆర్టిజన్స్ విద్యార్హతలను బట్టి జేఎల్ఎం, సబ్ ఇంజినీర్, జూనియర్ అసిస్టెంట్, సబార్డినేట్ పోస్టుల్ని భర్తీ చేయాలని కోరారు. డిమాండ్ సాధన కోసం పోరుమార్గం తప్ప, మరో ప్రత్యామ్నాయం లేదని స్పష్టం చేశారు. భవిష్యత్ కార్యాచరణలో ఆర్టిజన్లు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వానికి తమ డిమాండ్‌ను తెలపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జేఏసీ ఫైనాన్స్ సెక్రటరీ ఎస్ సదానందం, మీడియా ఇంచార్జి జే ప్రసాద్‌రాజు, జాయింట్ సెక్రటరీలు ఎస్ చంద్రారెడ్డి (టీజీయూఈఈయూ-సీఐటీయూ), కే లింగం (టీఎస్‌పీఈయూ-1535), కే కృష్ణ (ఏఐటీయూసీ-హెచ్64), కే రఘునాథ్‌రెడ్డి (జెన్‌కో హైడల్) తదితరులు పాల్గొన్నారు.

ఇది ప్రజా ప్రభుత్వమా, పోలీస్ రాజ్యమా..?

- బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్తుంటే అడ్డుకోవడం దారుణం : పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్య



నవతెలంగాణ-కొండగల్,బొంరాస్‌పేట్

ఇది ప్రజా ప్రభుత్వామా, పోలీస్ రాజ్యామా అని పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్య, రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ. సీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిందని ప్రగతిభవన్ చుట్టూ కంచెలు తొలగించి అరాచకపు పాలనకు చరమగీతం పాడామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు నియంతలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. మంగళవారం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల, హక్కింపేట్, పోలేపల్లి, రోటి బాండ తండా, పులిచర్లకుంటా తండా గ్రామాల్లో బాధిత రైతులను పరామర్శించి నిజానిజాలను తెలుసుకునేందుకు వచ్చిన ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) నాయకులను తుంకిమెట్ల దగ్గర పోలీసులు అడ్డగించి వారిని అరెస్టు చేసేందుకు ప్రయత్నించడంతో వారు రోడ్డుపై బైటాయించారు. దాంతో పోలీసులు వారిని రోడ్డుపై ఈడ్చుకుంటూ వెళ్లగా పీఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ సంధ్య బట్టలు చినగడంతో పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యబద్ధంగా రైతు కుటుంబాలను పరామర్శించేందుకు వస్తే పోలీసులు అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. రైతులు తమ భూములు ఇవ్వమంటే బలవంతంగా భూములు తీసుకోవాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. రాత్రుళ్లు భూ బాధిత రైతుల ఇండ్లకు వెళ్లి తలుపులు కొట్టి మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, దాంతో ఆయా గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని చెప్పారు. గ్రామాలు వదిలి వెళ్ళిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియంత పాలన పోయి ప్రజాస్వామ్య పాలన రావాలన్న ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తే ఇప్పుడు వారూ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా పోలీసు అధికారులను ఇక్కడ గ్రామాల నుంచి పంపించి ప్రజలకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి కేసులను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి గీత, జాతీయ నాయకురాలు ఝాన్సీ, ఇండిపెండెంట్ జర్నలిస్టు సజయ, జర్నలిజం ప్రొఫెసర్ పద్మజ, తెలంగాణ డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్ లేజి జోసెఫ్, నాయకులు మహేందర్. మల్లేష్ పాల్గొన్నారు.

అప్పులతో చేతికొచ్చిన రాష్ట్రంలో సంక్షేమ పాలన



నవతెలంగాణ - మహబూబ్‌నగర్

- అభివృద్ధికి అడ్డుపడుతున్న బీజేపీ, బీఆర్ఎస్ : రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ కొత్వాల్

మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో అప్పుల్లో కూరుకుపోయిందని, కాంగ్రెస్ అధికారం చేపట్టాక సంక్షేమ పాలన అందిస్తోందని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. మంగళవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బీఆర్ఎస్ చిన్నాభిన్నం చేసిందన్నారు. రూ.7 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పజెప్పితే ప్రతి నెలా 7 లక్షల రూపాయలు వడ్డీలే చెల్లిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చేందుకు సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తోందన్నారు. పెద్దఎత్తున ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ, మూలనపడిన ఐటీఐలకు సాంకేతిక టెక్నాలజీని అనుసంధానం చేస్తూ ఉపాధికి బాటలు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇచ్చి యువతకు ఉపాధి కల్పిస్తున్నట్టు చెప్పారు. మహిళలకు రుణాలు ఇచ్చి కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీజేపీ, టీఆర్ఎస్ కుమ్మక్కై అడుగడుగునా అడ్డుపడుతున్నాయని ఆరోపించారు. కొత్త పరిశ్రమలను తీసుకురావాలనే ఉద్దేశంతో లగచర్లలో ఫార్మా కంపెనీల కోసం భూ సేకరణను చట్టం ప్రకారం రైతుల అనుమతితో తీసుకుంటుంటే ఒక కుట్రతో కలెక్టర్‌పై దాడికి ప్రణాళిక రూపొందించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు పార్టీలు కలిసి ఎన్ని కుట్రలు చేసినా సంక్షేమ పాలన ఆగదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్, మీడియా బెనహర్, సత్తూర్ చంద్రశేఖర్ గౌడ్, గంజి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు సమాచారమిస్తే క్రిమినల్ చర్యలు

- వెనకబడిన తరగతుల స్థితిగతులపై బహిరంగ విచారణ
- వర్గీకరణ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని వినతులు : ఖమ్మంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ గోపిశెట్టి నిరంజన్



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

జనాభా దామాషా ప్రకారం బీసీలకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, దీనిలో భాగంగానే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టిందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ గోపిశెట్టి నిరంజన్ తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల స్థితిగతులపై బహిరంగ విచారణ నిర్వహించారు. దీనిలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు ముజమ్మిల్ ఖాన్, జితేశ్ వి. పాటిల్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో చైర్మెన్ నిరంజన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులాల స్థితిగతులను తెలుసుకునేందుకు బహిరంగ విచారణ చేపట్టినట్టు చెప్పారు. బీసీల్లో పెద్ద కులాల వారే అన్ని అవకాశాలు పొందుతున్నారనే అభిప్రాయం కొంతమంది వ్యక్తం చేశారని నిరంజన్ తెలిపారు.

బీసీ ఏ, బీ, సీ, డీ వర్గీకరణ చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని కొంతమంది సూచించారని తెలిపారు. ప్రజా ప్రయోజనం కోసమే సర్వే చేపట్టామని, ఆధార్ కార్డు ద్వారా ఇది వరకే ప్రజల సమాచారం ప్రభుత్వం వద్ద ఉందని, ఎటువంటి ఆందోళన అవసరం లేదన్నారు. ఎవరైనా తప్పుడు సమాచారం ఇస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంచార జాతుల వారు తమను ప్రత్యేకంగా గుర్తించాలని, చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, వారికి కార్మిక చట్టం తీసుకురావాలని కోరినట్టు తెలిపారు. బత్రాజులను బీసీ- ఏ లో చేర్చాలని, వెదురు సంఘం వారికి అవసరమైన రా మెటీరియల్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లోని గౌండ్ల కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారని, గంగపుత్రులు ఆంధ్ర నుంచి వలస వచ్చినట్టు తప్పుడు సర్టిఫికెట్లు అందిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.

ఈ సమావేశంలో బీసీ కమిషన్ ప్రత్యేక అధికారి సతీష్, ఖమ్మం బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, కొత్తగూడెం బీసీ అభివృద్ధి అధికారిణి ఇ. ఇందిర, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ , అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



విశ్వకర్మ వృత్తిదారుల అభివృద్ధికి కృషి చేయాలి

- వచ్చే బడ్జెట్లో రూ. 250 కోట్ల నిధులు కేటాయించాలి : తెలంగాణ విశ్వకర్మ వృత్తిదారుల సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్‌లో విశ్వకర్మ వృత్తిదారుల వృత్తి రక్షణ, ఉపాధి, జీవిత భద్రత కోసం రూ.250 కోట్ల నిధులు కేటాయించి ఖర్చు చేయాలని తెలంగాణ విశ్వకర్మ వృత్తిదారుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఆ సంఘం ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని తెలుగు సంక్షేమ భవన్‌లో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌కు వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ విశ్వకర్మ వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి అధికారులతో సమావేశం జరిపి, ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే బడ్జెట్‌లో న్యాయం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు లెల్లెల బాలకృష్ణ, సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కూరెళ్ళ నరసింహచారి, రాళ్లబండి కుమారస్వామి, ఉపాధ్యక్షులు యాదగిరి చారి, సహాయ కార్యదర్శి గుంటోజు భీష్మ చారి, రాష్ట్ర నాయకులు వెల్మలపల్లి వెంకటాచారి, జగదీశ్వరచారి, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

24న అఖిలపక్ష సమావేశం

- 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముందు నవంబర్ 24 (ఆదివారం)న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం ఎక్స్‌లో తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల దృష్ట్యా నవంబర్ 24న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20న ముగుస్తాయి. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తైన సందర్భంగా సంవిధాన్ సదన్ (రాజ్యాంగ దినోత్సవం)ను సెంట్రల్ హాల్‌లో లేదా పాత పార్లమెంట్ భవనంలో నిర్వహించనున్నారు. ప్రభుత్వం తన ఎజెండాను ప్రతిపక్షాలకు తెలియజేయడానికి అలాగే పార్లమెంటులో ఏయే పార్టీలు చర్చించాలనుకుంటున్న అంశాలపై చర్చించడానికి సమావేశాలకు ముందు అఖిలపక్ష సమావేశం నిర్వహించడం ఆనవాయితీగా ఏర్పాటు చేస్తోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పలు కీలక అంశాలపై లోకసభ, రాజ్యసభ సభ్యులు చర్చించనున్నారు. అలాగే, పలు బిల్లులను సైతం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై జేపీసీ నివేదిక పార్లమెంట్ ముందుకు రానుంది. అనంతరం బిల్లును సభలో ప్రవేశపెడతారు. అలాగే జమిలీ ఎన్నికలకు సంబంధించిన బిల్లునూ తీసుకురావడనికి ప్రభుత్వం యోచిస్తోంది. 18వ లోక్‌సభ తొలి వర్షాకాల సమావేశాలు జులై 22 నుంచి ఆగస్టు 9 వరకు జరిగాయి.

బీసీ-సీ రిజర్వేషన్లను 10 శాతానికి పెంచాలి : ఆర్.ఎస్.జె థామస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీసీ-సీ రిజర్వేషన్లను ఒక శాతం నుంచి 10 శాతానికి పెంచాలని జైస్వరాజ్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.జె.థామస్ ఒక ప్రకటన విడుదల చేశారు. దళిత క్రైస్తవుల జనాభా పెరిగిందనీ, గతంలో ఇచ్చిన ఒక శాతాన్నే కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా 10 శాతానికి పెంచాల్సిన అవసరముందని పేర్కొన్నారు. దళిత క్రైస్తవులకు మైనార్టీల్లో ప్రత్యేక స్థానాలు కల్పించాలని కోరారు. క్రైస్తవులపై దాడులను నిరోధించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. మణిపూర్‌లో దాడుల తర్వాత దేశవ్యాప్తంగా క్రైస్తవులపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.

సామాజిక కార్యకర్తల్ని అడ్డుకోవడం దుర్మార్గం : మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నిజనిర్ధారణ కోసం లగచర్ల వెళ్లిన సామాజిక కార్యకర్తలు, పీవోడబ్ల్యూ నాయకురాలు సంధ్య, ఇతర మహిళా సభ్యులను అడ్డుకోవటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి హరీశ్‌రావు విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కంచెలు, ఆంక్షలు, నిర్బంధాలు లేని పాలన అని చెప్పిన సీఎం రేవంత్.. అవి లేకుండా పాలన చేయలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. లగచర్లలో గిరిజన బిడ్డలకు జరిగిన అన్యాయం వెలుగు చూడకుండా ఎంత మందిని అడ్డుకుంటారు? అని ప్రశ్నించారు. అధికారం ఉందని అహంకారంతో సీఎం సాధారణ ప్రజలనే కాదు, జర్నలిస్టులు, మానవహక్కుల కార్యకర్తలను నిర్బంధాలకు గురిచేస్తున్నాడనీ, నిర్బంధ, నిరంకుశ, రాక్షస పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు.

ప్రజావాణికి 614 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 614 దరఖాస్తులు అందాయి. మైనార్టీ వెల్ఫేర్ శాఖకు 210, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు 112, విద్యుత్ శాఖకు 75, రెవెన్యూ శాఖకు 65, హోం శాఖ కు 38, ప్రవాసి ప్రజావాణికి 02, ఇతర శాఖలకు 112 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఇదేనా పత్రికా స్వేచ్ఛ?

బీజేపీ పాలనలో మహిళా జర్నలిస్ట్‌కు వేధింపులు

- వ్యతిరేక వార్తలు రాస్తోందన్న అక్కసుతో డిజిటల్ దాడులు
- అసభ్యకర పోస్టుల కారణంగా నిద్ర లేని రాత్రులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు



న్యూఢిల్లీ : ఈ నెల 16న దేశంలో జాతీయ పత్రికా దినోత్సవాన్ని జరుపుకున్న విషయం తెలిసిందే. అయితే పత్రికా స్వేచ్ఛ గురించి డంబాలు పలికే పాలకులు ఆచరణలో మాత్రం పాత్రికేయుల గళానికి, కలానికి అడ్డం పడుతున్నారు. రాణా అయ్యూబ్ అనే మహిళా జర్నలిస్టును లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న దాడిని వాషింగ్టన్ పోస్ట్ ప్రెస్ ఫ్రీడమ్ పార్టనర్‌షిప్ బయటపెట్టింది. 'నవంబర్ 16వ తేదీని జాతీయ పత్రికా దినోత్సవంగా పాటించారు. ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛాయుత, స్వతంత్ర మీడియా నిర్వహించే కీలక పాత్రను చాటిచెప్పేందుకు దీనిని ఉద్దేశించారు. అయితే వాషింగ్టన్ పోస్ట్ పత్రికకు చెందిన ఒపీనియన్ కంట్రిబ్యూటర్ రాణా అయ్యూబ్‌ను లక్ష్యంగా చేసుకొని సాగించిన దాడులను చూస్తుంటే భారత్‌లో పత్రికా స్వేచ్ఛ నేతి బీరకాయలో నెయ్యి చందంగా ఉన్నదన్న విషయం అవగతమవుతుంది. అయ్యూబ్‌కు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు పత్రాలు, ఆమె ఫోన్ నెంబర్ లీక్ అయ్యాయి. ఆమెపై నిఘా పెరిగింది. కృత్రిమ మేథ సాయంతో అసభ్యకరమైన లైంగిక పోస్టులు వెలిశాయి. భారత్‌లో పత్రికా స్వేచ్ఛ ఏ విధంగా దిగజారిపోతోందో ఈ పరిణామాలు చాటి చెబుతున్నాయి' అని ఆ పార్టనర్‌షిప్ తెలిపింది. వాషింగ్టన్ పోస్ట్ పత్రికకు చెందిన ఈ విభాగం పాత్రికేయులకు, జర్నలిజంకు మద్దతుగా నిలుస్తోంది. ప్రపంచంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో పడిన తరుణంలో పత్రికా స్వేచ్ఛను పరిరక్షించేందుకు కృషి చేస్తోంది. పాత్రికేయులు భయం, వేధింపులు వంటివి లేకుండా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని పార్టనర్‌షిప్ గుర్తు చేసింది. రాణా సహా పాత్రికేయులందరికీ భద్రత, రక్షణ కల్పించాలని భారత ప్రభుత్వాన్ని కోరింది.

అసభ్యకర కాల్స్‌తో వేధింపులు

విధి నిర్వహణలో వేధింపులు ఎదుర్కోవడం అయ్యూబ్‌కు కొత్తేమీ కాదు. ఆమె 'గుజరాత్ ఫైల్స్' అనే పుస్తకాన్ని రచించి ప్రాచుర్యం పొందారు. 2002లో జరిగిన మత ఘర్షణలను ఆధారంగా చేసుకొని ఆమె ఈ పుస్తకాన్ని తీసుకొచ్చారు. అప్పటి నుండీ ఆమెను లక్ష్యంగా చేసుకొని తరచుగా దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఆమె గొంతుకను అణచివేసేందుకు ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి.

సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వచ్చిన ఓ పోస్ట్ ఈ దాడులకు పరాకాష్టగా నిలిచింది. అందులో ఆమె ఫోన్ నెంబరును ప్రచురించారు. అనుమతి తీసుకోకుండా ఆన్‌లైన్‌లో వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని పెట్టడం నేరం. ఎక్స్‌లో ఫోన్ నెంబర్‌ను ఉంచినప్పటి నుండీ అయ్యూబ్ నిద్రలేని రాత్రులు గడపాల్సి వచ్చింది. అంతకుముందు ఆమెను ఈడీ అధికారులు అర్థం పర్థం లేని ప్రశ్నలతో వేధించారు. స్విగ్గీకి చెల్లించిన వంద రూపాయల బిల్లుపై కూడా ఆరా తీశారు. అదలా ఉంచితే ఎక్స్‌లో తన ఫోన్ నెంబర్ పెట్టిన తర్వాత ఒకే రోజు రాత్రి ఆమెకు 200 కాల్స్ వచ్చాయి. అవన్నీ అసభ్యకరమైనవే.

ఒక్క రాత్రే వందల కాల్స్

'ఐదారు రోజుల క్రితం నేను పలు కోర్టు విచారణలకు హాజరు కావాల్సి వచ్చింది. ఆ రోజు అర్ధరాత్రి దాటిన తర్వాత 1.30 గంటలకు మా బంధువుల అబ్బాయి నిద్ర లేపి ఫోన్ వస్తోందని చెప్పాడు. తీరా చూస్తే అప్పటికే అనేక మిస్డ్ కాల్స్ ఉన్నాయి. వీడియో కాల్స్ కూడా ఉన్నాయి. ఓటీపీలతో మెసేజ్‌లూ వచ్చాయి. ఇవన్నీ 200-300 వరకూ ఉంటాయి. లెక్కపెట్టలేకపోయాను. ఓ కాల్ వస్తే మాట్లాడాను. లైంగికపరమైన, అసభ్యకరమైన భాషతో ఇబ్బంది పెట్టారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పెద్దగా ఒరిగిందేమీ లేదు. ఆ తర్వాత కూడా వేధింపులు ఆగలేదు' అని అయ్యూబ్ వివరించారు.

ఫిర్యాదు చేసినా...

'గతంలో నా మేనల్లుడి ఫొటోను ఒసామా బిన్ లాడెన్‌గా మార్ఫింగ్ చేసి పోస్ట్ చేశారు. అతను పాఠశాలలో చదువుకుంటున్నాడు. దీనిపై నేను ఫిర్యాదు చేసినా ఏమీ జరగలేదు' అని అయ్యూబ్ చెప్పారు. '13 సంవత్సరాల వయసున్న మా బంధువుల అమ్మాయి ఫొటోను నా ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ నుండి డౌన్‌లోడ్ చేశారు. ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశాను. ఏమీ జరగలేదు. ఢిల్లీ పోలీస్ మెజిస్ట్రేట్ ఎదుట స్టేట్‌మెంట్ ఇచ్చాను. రెండు సంవత్సరాల తర్వాత కేసును మూసేశారు' అని తెలిపారు. గత వారంలో కథనాలు రాయడం కంటే పోలీస్ స్టేషన్లలోనే ఎక్కువ సమయం గడిపానని అన్నారు. ఆన్‌లైన్ వేదిక ఎక్స్ కూడా తనకు ఎలాంటి సాయం చేయలేదని వాపోయారు.

తనపై జరుగుతున్న వేధింపులకు సంబంధించి ఇప్పటి వరకూ ఎవరినీ అరెస్ట్ చేయలేదని, సామాజిక మాధ్యమాలలో పెట్టిన అసభ్యకరమైన పోస్టింగులను సైతం తొలగించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

వృత్తి రీత్యా మణిపూర్ వెళ్లినప్పుడు అక్కడ కూడా తనకు వేధింపులు తప్పలేదని అయ్యూబ్ చెప్పారు. ఆందోళనతో మనసు వికలమవుతున్న పరిస్థితులలో ప్రశాంతత కోసం మాత్రలు వేసుకోవాల్సి వస్తోందని ఆమె ఆవేదనతో చెప్పారు.

దుండగుల చేతిలో పాస్‌వర్డ్

సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు మరింత రెచ్చిపోయారు. 'మీరు మమ్మల్ని ఏమీ చేయలేరు. మాకు వ్యతిరేకంగా మీ వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. మేము చేసిన దానికి సంబంధించిన లింక్ కూడా మీ వద్ద లేదు' అంటూ అయ్యూబ్‌ను బెదిరించడం ప్రారంభించారు. ఆమె పాస్‌పోర్ట్‌ను, బిల్లులను, జీ మెయిల్ అకౌంట్ పాస్‌వర్డ్‌ను స్కాన్ చేసి పోస్ట్ చేశారు. ఆ పాస్‌వర్డ్‌నే అయ్యూబ్ గత ఎనిమిది సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. వారికి తన పాస్‌వర్డ్ ఎలా అందిందో తెలియడం లేదని ఆమె వాపోయారు. దీనికి విచారణ సంస్థలే సమాధానం ఇవ్వాలని అన్నారు. అధికార పక్షానికి వ్యతిరేకంగా గళం విప్పుతున్న అయ్యూబ్‌పై చాలా కాలం నుండీ వేధింపులు కొనసాగుతున్నాయి. కెరీర్ ప్రారంభంలో కూడా ఆమె ఇబ్బందులు పడాల్సి వచ్చింది. తన కుటుంబాన్ని కూడా లక్ష్యంగా చేసుకొని వేధించారని ఆమె తెలిపారు.

డబ్బులు పంచుతూ అడ్డంగా దొరికారు

- బీజేపీ నేతను అడ్డుకున్న బీవీఏ కార్యకర్తలు
- మహారాష్ట్రలోని విరార్‌లో ఉద్రిక్తత



ముంబయి : మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు ముందు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే ఓటర్లకు డబ్బు పంచుతూ అడ్డంగా దొరికిపోయారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు తాయిలాలు పంచుతున్న తావ్డేను బహుజన్ వికాస్ అఘాడీ (బీవీఏ) కార్యకర్తలు మంగళవారం అడ్డుకొని ఘెరావ్ చేశారు. కాగా తావ్డేకు చెందిన హోటల్ గదిలో రూ.9.93 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని ఎన్నికల కమిషన్ అధికారి ఒకరు తెలిపారు. మూడు గంటల పాటు గందరగోళం కొనసాగిన తర్వాత హోటల్‌లో పత్రికా సమావేశాన్ని నిర్వహించాలని తావ్డే తదితర బీజేపీ నేతలు నిర్ణయించారు. అయితే దీనిని ఈసీ అధికారులు అడ్డుకొన్నారు. పత్రికా సమావేశాన్ని నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఈ ఘటనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తావ్డే నగదు పంచుతూ అడ్డంగా దొరికిపోయారని బీవీఏ కార్యకర్తలు ఆరోపించారు. తావ్డే వద్ద ఓ డెయిరీ ఉన్నదని, అందులో పదిహేను కోట్ల రూపాయల పంపిణీకి సంబంధించిన ప్రస్తావన ఉన్నదని వారు తెలిపారు. తావ్డే ఐదు కోట్ల రూపాయల నగదుతో వచ్చారని బీవీఏ ఎమ్మెల్యే హితేంద్ర ఠాకూర్ చెప్పారు. ఆ డెయిరీని హితేంద్ర కుమారుడు క్షితిజ్ ఠాకూర్ చేజిక్కించుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఎన్నికల ప్రచారం ముగిసినప్పటికీ తావ్డే విరార్‌కు ఎందుకు వచ్చారని క్షితిజ్ ప్రశ్నించారు. హోటల్‌లో సీసీటీవీలను ఆపేసి నగదు పంచారని బీవీఏ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. హోటల్‌పై కూడా చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాగా నగదు పంపిణీ ఉదంతంపై సేన యూబీటీ అధిపతి ఉద్ధవ్ ఠాక్రే స్పందిస్తూ 'తుల్జా భవానీ అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చాను. నా లగేజీని కూడా పరీక్షించారు. అందులో ఏమీ దొరకలేదు. వినోద్ తావ్డే బ్యాగులలో డబ్బు దొరికిందని తెలిసింది. ఇదంతా ఏమిటి?' అని ప్రశ్నించారు.

కోట్ల రూపాయల ఖర్చుతో నాపై అబద్ధపు ప్రచారం..

బీజేపీపై జార్ఖండ్ సీఎం



రాంచీ : నాపై అసత్య ప్రచారం చేసేందుకు బీజేపీ భారీ మొత్తంలో డబ్బులు ఖర్చు పెడుతోందని జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల్లో విద్వేషాన్ని రగిల్చేందుకు బీజేపీ తీవ్రంగా యత్నిస్తోందని అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో బీజేపీ తనపై చేసిన ఆరోపణలపై సీఎం 'ఎక్స్' (ట్విటర్) వేదికగా స్పందించారు. ప్రజల మధ్య ద్వేషాన్ని రగిల్చి రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకోవడంలో బీజేపీ దిట్ట అని, తన ప్రభుత్వం గురించి బూటకపు ప్రచారం చేసేందుకు రూ.కోట్లు ఖర్చు చేసి 9 వేలకు పైగా వాట్సాప్ గ్రూప్‌లను సృష్టించిందని విమర్శించారు. కానీ, నేను జార్ఖండ్‌కు చెందిన బిడ్డనని, ఈ గడ్డపై అలాంటి సంస్కృతికి తావు లేదని, తాను అలాంటి పనులు ఎప్పటికీ చేయలేనని హేమంత్ సోరెన్ పేర్కొన్నారు. బీహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, బెంగాల్ నుంచి బీజేపీ కొందరిని ప్రచారానికి తీసుకొచ్చిందని, వారితో తనకు వ్యతిరేకంగా మాట్లాడించిందని, ఓటర్లను అయోమయానికి గురిచేసేందుకు ప్రయత్నించిందని ఆయన చెప్పారు. ఇవన్నీ బీజేపీ జిమ్మిక్కులని విమర్శించారు.

ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు నేత మృతి

20 ఏండ్లుగా వేటాడుతున్న పోలీసులు

బెంగళూరు : 20 ఏండ్లుగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటున్న మావోయిస్టు నేత విక్రమ్ గౌడ కర్నాటకలోని ఉడుపి జిల్లా కబ్బినేల్ అడవుల్లో సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. ఆయన వెంట ఉన్న ఇద్దరు ముగ్గురు మావోయిస్టులు తప్పించుకొని పారిపోయారు. వారి కోసం నక్సల్స్ వ్యతిరేక దళం (ఏఎన్ఎఫ్) గాలింపు చేపట్టింది. అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారం అందుకున్న ఏఎన్ఎఫ్ కూంబింగ్ ఆపరేషన్ చేపట్టింది. సరుకులు కొను గోలు చేసేందుకు ఐదుగురు సాయుధ మావోయిస్టులు హెబ్రీ తాలూకా సమీపంలోకి వచ్చారని సమాచారం అందడంతో ఏఎన్ఎఫ్, పోలీసులు అక్కడికి చేరుకున్నారు. గత 13 సంవత్సరాలలో ఉడుపి జిల్లాలో ఎన్‌కౌంటర్ జరగడం ఇదే మొదటిసారి. ఎన్‌కౌంటర్‌లో విక్రమ్ గౌడ చనిపోయిన విషయాన్ని హెబ్రీ ఎస్ఐ మహేష్ ధ్రువీకరించారు. విక్రమ్ కోసం పోలీసులు ఎంతో కాలంగా గాలిస్తున్నారని ఆయన చెప్పారు. విక్రమ్ గౌడ్ నక్సల్స్ ఉద్యమంలో కీలక నేత అని రాష్ట్ర హోం మంత్రి జి.పరమేశ్వర్ తెలిపారు. దశాబ్దాల తరబడి పోలీసులకు దొరకకుండా తిరుగుతున్నాడని అన్నారు. తనకు తారసపడిన పోలీస్ అధికారులపై విక్రమ్ కాల్పులు జరిపాడని, వారు కూడా ఎదురు కాల్పులు ప్రారంభించారని, ఈ ఎన్‌కౌంటర్‌లో విక్రమ్ చనిపోయాడని చెప్పారు.

ఉద్గారాలు కొనసాగితే.... ఉష్ణోగ్రతలు పెరుగుతాయి

తాజా నివేదిక వెల్లడి



న్యూఢిల్లీ : ఉద్గారాలు ప్రస్తుత రేటులోనే కొనసాగితే 2047 నాటికి దేశంలో సగటు వార్షిక గరిష్ట ఉష్ణోగ్రత 1.5 డిగ్రీల సెల్సియస్ మేర పెరుగు తుందని అజీం ప్రేమ్‌జీ యూనివర్సిటీ పరిశోధకులు విడుదల చేసిన తాజా నివేదిక తెలిపింది. 'భారత్‌కు వాతావరణ మార్పు అంచనాలు (2021-2040)' పేరిట విడుదలైన ఈ నివేదిక తూర్పు, ఈశాన్య ప్రాంతాలతో పోలిస్తే పశ్చిమ భారతంలో ఉష్ణోగ్రత గణనీయంగా పెరుగుతుందని వివరించింది. సగటు వార్షిక గరిష్ట ఉష్ణోగ్రత పెరగడానికి పది సంవత్సరాలు పడుతుందని, ప్రతి సంవత్సరం 249 జిల్లాలలో గరిష్ట ఉష్ణోగ్రతలు ఒక డిగ్రీ చొప్పున పెరుగు తాయని, వీటిలో 16 జిల్లాలు హిమాలయ ప్రాంతంలోనే ఉన్నాయని నివేదిక తెలియజేసింది. కాగా వర్షపాతానికి సంబంధించి పశ్చిమ ప్రాంతంలో 20-60 శాతం పెరుగుదల కన్పిస్తుందని, హిమాలయాలలో వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయని చెప్పింది. అస్సాం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో కరువు పరిస్థితులు ఏర్పడతాయని, ఇవి స్థానిక వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించింది. వర్షాలు బాగా కురవడం వల్ల గుజరాత్, రాజస్థాన్, లడఖ్‌లో వరదలు సంభవి స్తాయి. భూమి కోతకు గురికా వడంతో భూసారం, వ్యవసాయోత్పత్తి తగ్గుతాయి. లడఖ్ వంటి ఎత్తయిన ప్రదేశాలలో వర్షపాతం పెరగడం వల్ల కొండచరియలు విరిగిపడతాయి. వరదలు వచ్చి గ్రామీణ ప్రాంతాలలో మట్టితో కట్టిన ఇళ్లను ధ్వంసం చేస్తాయి. ఉత్తర, మధ్య, ఈశాన్య ప్రాంతాలలో కరువు పరిస్థితులు నెలకొనడంతో వ్యవసాయ దిగుబడులు పడిపోతాయి. దీని ప్రభావం గ్రామీణ సమాజాలపై పడుతుందని, ఎందుకంటే అవి ప్రధానంగా వ్యవసాయం పైనే ఆధారపడి ఉన్నాయని నివేదిక వివరించింది.

మణిపూర్‌లో ఆగని హింస

పోలీసులను నిర్బంధించిన ఆందోళనకారులు



ఇంఫాల్ : మణిపూర్‌లో హింస కొనసాగుతూనే ఉంది. భద్రతా దళాలు, ఆందోళనకారుల మధ్య ఘర్షణలు ఆగడం లేదు. సోమవారం జరిగిన వేర్వేరు సంఘటనల్లో ఓ నిరసనకారుడు, మరో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో అలజడి రేగడంతో కర్ఫ్యూ విధించారు. ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. జిరిబమ్‌లో ఆందోళనకారులు కర్ఫ్యూను సైతం ధిక్కరించి యథేచ్ఛగా హింసకు తెగబడ్డారు. నిరసనకారులు, ప్రత్యేక పోలీస్ కమాండోల మధ్య జరిగిన ఘర్షణలో 22 సంవత్సరాల యువకుడు చని పోవడంతో ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. వారంతా పోలీస్ బృందాన్ని 18 గంటల పాటు నిర్బంధించారు. కాల్పులు జరిపిన కమాండింగ్ అధికారిని తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. మైతీల సహాయ శిబిరంలో ఉన్న ఆరుగురిని అపహరించి, హత్య చేసిన ఘటనను నిరసిస్తూ హంతకులపై చర్య తీసుకోవాలని ఆందోళనకారులు పట్టు పట్టారు. సీనియర్ సూపరింటెండెంట్ నెక్టర్ సంజెన్‌బామ్ నేతృత్వంలోని ప్రత్యేక కమాండో దళంతో ఘర్షణకు దిగారు. వారిని చెదరగొట్టేందుకు నెక్టర్ కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఇద్దరు నిరసనకారులకు బులెట్ గాయాలయ్యాయి. వారిలో ఓ డిగ్రీ విద్యార్థి అక్కడికక్కడే చనిపోగా రెండో వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు. కాల్పుల ఘటన జరిగిన వెంటనే ప్రజలు పీడబ్ల్యూడీ అతిథి గృహాన్ని చుట్టుముట్టారు. నెక్టర్ తన బృందంతో లోపలే ఉన్నారు. ఆయనకు తమకు అప్పగించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. కడపటి సమాచారం ప్రకారం వారిని శాంతింపజేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. జిరిబమ్ ఘటన నేపథ్యంలో ఇంఫాల్ నగరంలో ఉద్రిక్తత నెలకొంది. ఆందోళనకారులు నెక్టర్ ఇంటికి చేరుకొని నినాదాలు చేశారు. అయితే హింస జరిగినట్లు సమాచారమేదీ అందలేదు. ఇదిలావుండగా మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ సోమవారం రాత్రి అధికార ఎన్డీఏ ఎమ్మెల్యేలతో సమావేశమై పరిస్థితిని సమీక్షించారు.

ఎర్రజెండా వైపు..ప్రపంచం చూపు

సామ్రాజ్యవాద అమెరికానే హడలెత్తిస్తున్న చైనా కమ్యూనిస్టులు

దేశంలో మారని మోడీ మతోన్మాద విధానాలు

ప్రజాస్వామ్యంగా ఉంటామని.. నిర్బంధాన్ని ప్రయోగిస్తున్న రాష్ట్ర సర్కారు

- రేవంత్ సర్కార్ ఏకపక్ష నిర్ణయాలు మానుకోవాలి
- లేదంటే విశ్వాసంతో ఎన్నుకున్న ప్రజలే తిరగబడక తప్పదు
- రేపు లగచర్లకు సీపీఐ(ఎం) బృందం
- ప్రజాస్వామ్యంపై బీఆర్ఎస్ మాట్లాడటం విడ్డూరం
- రైతులు, పేద భూములకు రక్షణగా అండగా నిలిచింది.. నిలిచేది ఎర్రజెండానే..: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- ఉత్సాహపూరితంగా ప్రారంభమైన పార్టీ రాజన్నసిరిసిల్ల జిల్లా మూడో మహాసభ





గ్యారంటీల్లో ఫ్రీబస్సు ఒక్కటే అమలు

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / సిరిసిల్లటౌన్

'సోవియట్ పతనం తరువాత కమ్యూనిస్టుల పని అయిపోయిందని మాట్లాడారు. ఇప్పుడు ప్రపంచమంతా ఎర్రజెండా వైపే చూస్తోంది. సామ్రాజ్యవాద అమెరికానే హడలెత్తిస్తూ అనతికాలంలోనే ఆర్థిక బలశాలిగా ఎదిగిన చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం కండ్ల ముందే కనిపిస్తోంది. పొద్దున లేస్తే.. కమ్యూనిస్టులను తిట్టిపోసే ప్రధాని మోడీ సైతం చైనా అధ్యక్షునితో దోస్తానా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది' అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు 'చావు తప్పి కన్ను లొట్టపోయినట్టు'గా మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ తన మతోన్మాద విధానాలు మరింత ప్రయోగిస్తోందని, దాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందని అన్నారు. ఇక రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి సర్కారు నిర్బంధాలు, కేసులు, అరెస్టులతో అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందన్నారు. మొన్నటివరకూ అప్రజాస్వామికంగా వ్యవహరించిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. సీపీఐ(ఎం) రాజన్న సిరిసిల్ల జిల్లా మూడో మహాసభ ప్రారంభం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని బీవైనగర్ షాదీఖానా (కేంద్రంలోని కామ్రేడ్ సీతారాంఏచూరి నగర్ వేదిక)గా బహిరంగసభ నిర్వహించారు. అంతకు ముందు ఆర్డీఓ కార్యాలయం నుంచి సభాస్థలి వరకు బతుకమ్మలు, బోనాలతో భారీ ర్యాలీగా వచ్చారు.



సీపీఐ(ఎం) సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మూశం రమేష్ అధ్యక్షత వహించిన సభలో తమ్మినేని ప్రసంగించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని పదేండ్ల కిందట దేశంలో అధికారంలోకొచ్చిన బీజేపీ సర్కారు ఇన్నేండ్లలో 20లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి మూడు రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చిందన్నారు.


ప్రజల తిరుగుబాటుతో వెనక్కి తగ్గలేక తప్పలేదన్నారు. సమ్మె చేసే కనీస హక్కును సైతం కాలరాస్తూ కార్మికుల హక్కుచట్టాలన్నింటినీ తొలగించి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిన దుర్మార్గపు ప్రభుత్వమన్నారు. సీబీఐ, ఈడీ వంటి స్వతంత్ర సంస్థలను తమ కాపలా కుక్కలా చేసుకుని పదేండ్లుగా విపక్షాలపై నిర్బంధం ప్రయోగిస్తోందని వివరించారు. మతపర గొడవలు సృష్టిస్తూ ప్రజల్లో అశాంతి రేపుతూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని, ఆ పార్టీ విధానాలను వ్యతిరేకిస్తూ గత ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పుతో మిత్రపక్షాలతో జతకడితే తప్ప అధికారం చేపట్టలేకపోయిందని తెలిపారు. అయినా దేశంలో హిందూత్వ రాజ్యం తీసుకొస్తామని చెబుతూ అంబానీ, అదానీల రాజ్యాన్ని తయారు చేస్తున్నారని చెప్పారు. మరోవైపు కాంగ్రెస్‌కు నీచ చరిత్రే ఉందని, 65ఏండ్ల పాలనలో అవినీతి, అక్రమాలతో రాజ్యమేలిందని అయినా ఆ పార్టీకంటే మతోన్మాద ప్రమాదకారిగా ఉన్న బీజేపీని ఓడించాలనే లక్ష్యంగా హస్తం పార్టీకి దేశవ్యాప్తంగా 28పార్టీలతో ఐక్యవేదిక కూడగట్టామని వివరించారు.

రాష్ట్రంలో ఏకపక్షంగా ప్రజావ్యతిరేక నిర్ణయాలు

ప్రజాపాలన అంటూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని తమ్మినేని అన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్ల కూల్చివేత మొదలుకుని గ్రూప్స్‌లో 29జీవోను తీసుకొచ్చిన నిరుద్యోగులపైనా, ఫార్మాసిటీ కోసం భూముల సేకరణ పేరుతో రైతులపైనా లాఠీచార్జి, కేసులు, అరెస్టులు చేస్తోందన్నారు. అఖిలపక్షాన్ని సంప్రదించకుండానే సాహసోపేత ఏకపక్ష నిర్ణయాలను తీసుకుంటోందని వివరించారు. గత సర్కారు అప్రజాస్వామిక వైఖరిపై విసుగుచెందిన ప్రజలు.. ప్రజాస్వామిక పాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్‌ను విశ్వాసంతో గెలిపించారని గుర్తు చేశారు. కానీ, ఇలాగే వ్యవహరిస్తే అదే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మూసీ విషయంలో వేల కుటుంబాలకు ఇండ్లు ఇచ్చాకే వారి ఇండ్ల జోలికి పోవాలని అన్నారు. ఫార్మాసిటీ కోసం గత సర్కారు ఇబ్రహీంపట్నం ఏరియాలో 13వేల ఎకరాల భూములను అక్కడి రైతుల నుంచి బలవంతంగా లాక్కుందని తెలిపారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి సర్కారు అదే ఫార్మాసిటీ పేరుతో వికారాబాద్ జిల్లా లగచర్లలో 1375 ఎకరాల భూమిని లాక్కుంటోందని చెప్పారు. దీనిపై బీఆర్ఎస్ నేత కేటీఆర్, సీఎం రేవంత్‌రెడ్డి ఒకరిపైనొకరు బూతులు తిట్టుకుంటూ ప్రజలకు 'టిక్కెట్ లేని సినిమా చూపిస్తున్నారు' అని విమర్శించారు. రైతులపై ప్రేమ ఒలకబోస్తున్న బీఆర్ఎస్ కూడా తాను అధికారంలో ఉన్నప్పుడు మల్లన్నసాగర్ నిర్వాసితులను నిర్బంధానికి గురి చేసి, జైళ్లలో పెట్టి, లాఠీచార్జి చేసిన చరిత్రనే ఉందని గుర్తు చేశారు ఒక్క సీపీఐ(ఎం) మాత్రమే పేదల భూముల విషయంలో ప్రభుత్వాలతో కొట్లాడిందని చెప్పారు. ఈనెల 21న లగచర్లకు తమ పార్టీ బృందమంతా వెళ్తుందని, అక్కడి రైతులకు బాసటగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వం అక్కడి రైతుల భూములను సేకరించాలనుకుంటే అక్కడి ధరకు నాలుగురెట్లు ఇచ్చి 2013 భూసేకరణ చట్టాన్ని అమలు పరచాలని, లేనిపక్షంలో ఎర్రజెండా పోరాటమేంటో చూపిస్తామని హెచ్చరించారు.

రాష్ట్రంలో ప్రజలకు ఆరు గ్యారంటీల హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అందులో ఆడబిడ్డలకు ఫ్రీబస్సు ఒక్కటే అమలు చేస్తోందని తెలిపారు. అదీగాక ఏడో గ్యారంటీ కింద ప్రజాసామ్యపాలన అందిస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు అరెస్టులు, నిర్బంధాలతో అప్రజాసామ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. మహిళలకు రూ.2500 మొదలుకుని సుమారు 400 హామీలను ఇచ్చిన కాంగ్రెస్ సర్కారు అందులో రూ.2లక్షల రైతు రుణమాఫీని ఇంకా పూర్తి చేయలేదన్నారు. రూ.31వేల కోట్లు మాఫీకి అవసరం అవుతాయని చెప్పిన ప్రభుత్వం ఇంకా రూ.13వేల కోట్లు మాఫీ చేయాల్సి ఉందని, దీనిపై మంత్రులు తలోమాట చెబుతుండటం చూస్తుంటే ఆ మాఫీ మాట అటకెక్కించే పరిస్థితియే కనిపిస్తోందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఎకరాకు రూ.10వేలు రైతుబంధు ఇస్తే.. తాము రూ.15వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ స్కీముకే ఎసరు పెట్టారని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఇచ్చిన హామీలను నీటి మూటలు చేస్తున్నారని, వీటన్నింటిపైనా రాబోయే రోజుల్లో సీపీఐ(ఎం)గా ఉద్యమాలు ఉధృతం చేస్తామని, హామీలు అమలు చేసే వరకూ రాష్ట్ర ప్రభుత్వాన్ని వదిలేది లేదని స్పష్టం చేశారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్‌బాబు, రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సహా పవర్‌లూమ్, జీపీ, మున్సిపల్, ఆస్పత్రి సహా పలు రంగాల వర్కర్స్ పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఢిల్లీపై కాలుష్యపు కోరలు



ప్రపంచంలోనే అధికంగా ఢిల్లీ ఆవరణం విషం చిమ్ముతోంది. ప్రజల ప్రాణాలపై ముప్పును కమ్ముతోంది. అడుగు బయట పెడదామన్నా హడలిపోవాల్సి వస్తోంది. చలిపులి దీన్ని మరింత ప్రమాదంలోకి నెట్టివేసింది. వారం రోజుల్లోనే పరిస్థితి పీక్‌స్టేజ్‌కు వెళ్లింది. వాయువే ప్రజల ఆయువు తగ్గిస్తోంది. తీవ్రమైన కేటగిరి నుంచి కాలుష్య స్థాయి ప్రమాదకర స్థాయికి నెట్టిబడింది. ఊపిరి పీల్చేందుకే జనాలు అల్లాడుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. గాలి నాణ్యత సూచి ఏకంగా 500 చేరుకుంది. దీంతో ప్రజలు ఎయిర్ ప్యూరిఫైయర్లు, మాస్కులను ఆశ్రయిస్తున్న పరిస్థితి నెలకొంది. ఇంతలా ఢిల్లీ నగరం కాలుష్యపు కోరల్లో చిక్కుకుంది.

'గాలిలో దుమ్ము, ధూళి పెరుగుతుంటే, కాలుష్యం ఇంతటి ప్రమాదకర స్థాయికి చేరుకుంటుంటే ఏం చేస్తున్నారు. గాలి నాణ్యత సూచి 300 ఉన్నప్పుడే చర్యలెందుకు తీసుకోలేదు, తక్షణమే కాలుష్యాన్ని తగ్గించడానికి గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్(గ్రాప్)-4 కింద ఆంక్షలు విధించండి' అని జాతీయ రాజధాని సరిహద్దులోని అన్ని రాష్ట్రాలను సుప్రీం కోర్టు ఆదేశించింది. దీంతో ఢిల్లీ ప్రభుత్వం కండ్లు తెరిచింది. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భౌతిక తరగతులు నిలిపేసి ఆన్‌లైన్‌లో నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సీఎన్‌జీ, ఎలక్ట్రికల్ వాహనాలు మినహా మిగిలిన వాటిపై ఆంక్షలు విధించింది.

ఢిల్లీ అంటే దేశ పాలనా కేంద్రం. కోట్లాది ప్రజల ఉపాధికి గమ్యస్థానం. అలాంటి ప్రదేశం ఇప్పుడు అత్యంత కాలుష్య నగరంగా మారిపోయింది. సందట్లో సడేమియా అన్నట్టు 'ఇలాంటి నగరాన్ని దేశ రాజధానిగా కొనసాగించాలా' అంటూ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ చేసిన వ్యాఖ్యలు అనాలోచితం. ఢిల్లీలోని గాలిని పీల్చడమంటే ప్రతిరోజు 30 నుంచి 40 సిగరెట్లు తాగడంతో సమానం అని అనేక నివేదికలు చెబుతున్నాయి. ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్ ప్రకారం కాలుష్యం కారణంగా గత కొన్నేండ్లుగా ఢిల్లీ ప్రజల జీవిత కాలం పదేండ్లు తగ్గుతోంది. కాలుష్య ధాటికి ప్రజలు కండ్ల మంటలతో అల్లాడిపోతున్నారు. శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారు. చర్మ వ్యాధులు చిరాకు తెప్పిస్తున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ప్రతి ఏడాది చలికాలంలో ఢిల్లీలో ఇలాంటి స్థితి ఎదురవుతూనే ఉంది. ఏడాదికేడాది నగరంలో వాయు కాలుష్యం పెరుగుతూనే ఉంది. కానీ ఈ ఏడాది పరిస్థితి మరింత తీవ్రమయ్యింది. దట్టంగా కమ్మేసిన పొగ మంచు. సమీప వాహనాలు కూడా కనబడని దుస్థితి. దీని ప్రభావం రైళ్లు, విమానాల రాకపోకలపైనా పడింది.

దీపావళి తర్వాత బాణాసంచా ప్రభావం కూడా ఢిల్లీ పొల్యూషన్‌ను మరింత పెరిగేలా చేసింది. బాణాసంచాపై ఆంక్షలున్నా వాటిని అధికారులు పటిష్టంగా అమలు చేయలేకపోయారు. దీన్ని కూడా సుప్రీం తీవ్రంగా పరిగణించింది. గత రెండేండ్ల కంటే ఈ ఏడాది దీపావళి నాటికి నగరంలో వేడి, కాలుష్యం అధికంగా ఉన్నాయన్న సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదికను అత్యున్నత న్యాయస్థానం ఈ సందర్భంగా ప్రస్తావించింది. కాలుష్యాన్ని అరికట్టేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారో వెంటనే చెప్పాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని నిలదీసింది.

ప్రపంచ పర్యావరణ సంస్థ గ్రీన్ పీస్ ప్రపంచ నగరాల్లో కాలుష్యంపై 2018లో ఓ అధ్యయనం నిర్వహించింది. దీని ప్రకారం ప్రపంచంలోని 30 నగరాలను అత్యంత కాలుష్య ప్రాంతాలుగా గుర్తించగా అందులో 22 నగరాలు ఒక్క భారతదేశంలోనే ఉన్నట్టు తేలింది. ఆ నగరాలన్నీ ఢిల్లీకి 80 కిలోమీటర్ల సమీపంలో ఉన్నాయి. ఇక స్విస్ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం వాతావరణ కాలుష్యంలో ఢిల్లీ ప్రపంచంలోనే తొలి స్థానంలో ఉందని తేల్చి చెప్పింది. ఇది తీవ్ర ఆందోళనకు గురిచేసే అంశం. అయితే కాలుష్యానికి ప్రధాన కారణం రైతులు పంట వ్యర్థాలను తగల బెట్టడం అంటూ ప్రభుత్వాలు చెబుతు న్నాయి. అయితే పంట వ్యర్థాల కంటే ఢిల్లీ చుట్టుపక్కల ప్రాంతాల్లోని పరిశ్రమలు వదిలే పొగ, వ్యర్థాలు ప్రధాన కారణంగా ఉన్నాయనేది వాస్తవం. అలాగే అక్కడ కాలుష్యానికి మరో కారణం వాహనాల పొగ. నగరంలో రోజుకు సుమారు 30 లక్షల వాహనాలు రోడ్డెక్కుతున్నాయని ఢిల్లీ ప్రభుత్వం చెబుతోంది.

కేంద్ర పాలిత ప్రాంతం, దేశ రాజధాని అయిన ఢిల్లీ రక్షణ బాధ్యత కేంద్రంపైనే ఉంటుందని మోడీ ప్రభుత్వం గుర్తించాలి. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడంపై పెట్టే ఆసక్తిలో కొంతైనా వారి ఆరోగ్యంపై పెట్టాలి. కాలుష్య కోరల నుండి ఢిల్లీ నగరాన్ని కాపాడాలి. వాహనాల రద్దీని నియంత్రించాలి. చలికాలం రాకముందే ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఓ పక్కా ప్రణాళిక రూపొందించాలి. వ్యక్తిగత వాహనాలు తగ్గించి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ పెంచే విధంగా చర్యలు చేపట్టాలి. అలాగే పరిశ్రమలు వెదజల్లే వ్యర్థాలను నియంత్రించే దిశగా ఆలోచించాలి. కేంద్రం వెంటనే వీటిపై దృష్టిపెట్టకపోతే అతి త్వరలోనే లక్షలాది మంది ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది.

> ప్రపంచ పర్యావరణ సంస్థ గ్రీన్ పీస్ ప్రపంచ నగరాల్లో కాలుష్యంపై 2018లో ఓ అధ్యయనం నిర్వహించింది. దీని ప్రకారం ప్రపంచంలోని 30 నగరాలను అత్యంత కాలుష్య ప్రాంతాలుగా గుర్తించగా అందులో 22 నగరాలు ఒక్క భారతదేశంలోనే ఉన్నట్టు తేలింది. ఆ నగరాలన్నీ ఢిల్లీకి 80 కిలోమీటర్ల సమీపంలో ఉన్నాయి. ఇక స్విస్ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం వాతావరణ కాలుష్యంలో ఢిల్లీ ప్రపంచంలోనే తొలి స్థానంలో ఉందని తేల్చి చెప్పింది. ఇది తీవ్ర ఆందోళనకు గురిచేసే అంశం.


సంపాదకీయం

శాంతి వర్షం

భువనగిరి గుట్టమీద
ఏనాటిదో ఓ ఫిరంగి వుంది.
దాని బిలం దగ్గర
నిలబడి ఆలోచిస్తున్నాను.

గతంలో దానిలోంచి ఎన్ని మరణాలు
బయటికి వెళ్లాయో తెలియదు.
ఓ సీతాకోకచిలుక
దాని మూతికి మీసంలా కదులుతుంది.

ఇవాళ యుద్ధం మనకో వార్త
అనుభవానికొస్తే గాని
అర్థం గాని వినికిడి..
పశ్చిమాసియాలో ప్రతి రోజూ
రక్తసిక్త మృత్యు సంగీతం.



యుద్ధం మనకో వార్త
నాలుగోపేజీ తెరవాలంటేనే భయం
శవాలకు అంతిమయాత్రలు
కూడా వుండవు
గాయపడ్డ సైనికుడిని అడగండి
యుద్ధమెందుకు జరుగుతుందో!
అతనికీ తెలియదు
సమాధులే యుద్ధ చరిత్ర.

ఇవాళ ప్రపంచంలో వ్యాపారం
యుద్ధభాషలో మాట్లాడుతుంది
గద్దించే వారు లేరు
ఎవరి స్వార్థం వారిది.

ఫిరంగి చుట్టూ
సీతాకోకచిలుక తిరుగుతూనే వుంది
దానిపైన శాంతి పుష్పాలు
కురిస్తే బాగుందును.

- డా॥ ఎన్.గోపి

శ్రీలంక ఎన్నికల్లో రికార్డులు తిరగరాసిన వామపక్షం!



ఎం కోటేశ్వరరావు
8331013288

సెప్టెంబరు 21న జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో తొలిసారిగా వామపక్ష నేత అనుర కుమార దిశనాయకే విజయం ఒక పెద్ద మలుపు.నవంబరు 14న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో గత అనేక రికార్డులను బద్దలు కొట్టి నేషనల్ పీపుల్స్ పవర్(ఎన్‌పిపి) మూడింట రెండొంతుల మెజారిటీతో 225కు గాను 159 సాధించి లంక చరిత్రలో సరికొత్త రికార్డు నమోదు చేసింది. ఈ పార్టీకి గరిష్టంగా 130 స్థానాలు వస్తాయని ఎన్నికల పండితులు అంచనాలు వేశారు. జనతా విముక్తి పెరుమన(సంఘటన), దానితో పాటు మరో 27 వామపక్ష పార్టీలు, సంస్థలు, ప్రజా సంఘాలు కలసి నేషనల్ పీపుల్స్ పవర్(ఎన్‌పిపి) పేరుతో ఒక కూటమిగా పోటీ చేశాయి. అన్నింటికంటే ముఖ్య అంశం తమిళ, ముస్లిం మైనారిటీలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆ పార్టీ చొచ్చుకుపోవటం ఎవరూ ఊహించని పరిణామం. సోమవారం నాడు కొత్త మంత్రివర్గం కొలువు తీరింది. లంక ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాన్ని నూతన ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందో అన్న అనుమానాలను పరిశీలకులు వ్యక్తం చేస్తుండగా వామపక్ష ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆశలు, విశ్వాసం ప్రజల్లో వ్యక్తమైంది. గత ప్రభుత్వం ఐఎంఎఫ్‌తో కుదుర్చుకున్న ఒప్పందాల అమలు ప్రజల్లో వ్యతిరేకతను పెంచటం కూడా ఎన్‌పిపి విజయానికి దోహదం చేసిందని చెప్పవచ్చు.

అధ్యక్ష ఎన్నికల్లో అనుర కుమారకు 42.3శాతం ఓట్లు రాగా పార్లమెంటు ఎన్నికల్లో 61.68శాతం వచ్చాయి. 2010 ఎన్నికల్లో మహింద్ర రాజపక్సే పార్టీకి 60.33శాతమే ఇప్పటి వరకు రికార్డు. అదే విధంగా పార్లమెంటులో 2020ఎన్నికల్లో అదే పార్టీకి 145 సీట్ల రికార్డును 159తో ఎన్‌పిపి బద్దలు కొట్టింది.ఇరవై రెండు జిల్లాలకు గాను 2010రాజపక్సే 19చోట్ల ఎక్కువ సీట్లు సంపాదించగా ఈసారి ఎన్‌పిపి 21 జిల్లాల్లో మెజారిటీ సాధించింది. తమిళులు మెజారిటీగా ఉన్న బట్టికలోవాలో మాత్రమే రెండోస్థానంలో ఉంది. వీటన్నింటిని చూసినపుడు కేవలం మెజారిటీ సింహళీయుల, మైనార్టీ వ్యతిరేకుల పార్టీ అన్న ముద్రను ఎన్‌పిపి పోగొట్టుకుంది. ఇది ఎలా జరిగింది, కారణాలేమిటి? అన్న విశ్లేషణలు జరుగుతున్నాయి. జాతుల పరంగా మెజారిటీ, మైనార్టీ సామాజిక తరగతుల ఛాంపియన్లుగా తరతరాలుగా ముద్ర పడిన పార్టీల మీద జనం విశ్వాసం కోల్పోవటమే దీనికి ప్రధాన కారణం. కరోనాకు ముందు దీర్ఘకాలం ఉన్న ఉగ్రవాద సమస్య, తరువాత తలెత్తిన ఆర్థిక సంక్షోభాలతో అందరూ దెబ్బతిన్నారు. దుర్భరపరిస్థితుల నుంచి సాంప్రదాయ పార్టీలేవీ గట్టెంకించలేవన్న భావన ఓటర్లలో బలంగా తలెత్తింది. అధ్యక్ష ఎన్నికల తరువాత ఎస్‌జెపి అనురకుమారను వ్యతిరేకించే శక్తులు చేతులు కలిపితే పార్లమెంటులో మెజారిటీ సాధిస్తారని వేసిన అంచనాలన్నీ తప్పాయి. లంక రాజ్యాంగం ప్రకారం 225 స్థానాలలో 196 మందిని నియోజకవర్గాల ప్రాతిపదికన ఎన్నుకుంటారు.మరో 29 స్థానాలను పార్టీలకు వచ్చిన ఓట్ల దామాషా ప్రకారం వాటికి సీట్లు కేటాయిస్తారు. ఎన్‌పిపి 141నియోజవర్గాల్లో గెలవగా దామాషా ఓట్లతో 18 స్వంతం చేసుకుంది. 2020 ఎన్నికలలో ఎన్‌పిపికి కేవలం మూడు స్థానాలు మాత్రమే వచ్చాయి.

ఐదేండ్ల క్రితం కేవలం 3.16శాతం ఓట్లు తెచ్చుకున్న వామపక్ష నేత 42.3శాతం ఓట్లతో ప్రథమ స్థానంలో నిలవటం, రెండవ ప్రాధాన్యతా ఓట్లలెక్కింపులో 55.89శాతం ఓట్లతో విజయం సాధించటం తెలిసిందే.ఆ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ ఎస్‌జెపి అభ్యర్థి సాజిత్ ప్రేమదాస 32.76శాతం, అధ్యక్షుడు రానిల్ విక్రమ సింఘే(ఎన్‌డిఎఫ్) స్వతంత్ర అభ్యర్థిగా 17.27శాతం ఓట్లతో మూడో స్థానంలో ఉన్నారు. మిగిలిన ఓట్లను 35 మంది ఇతర అభ్యర్థులు తెచ్చుకున్నారు.

అక్కడి విధానం ప్రకారం అధ్యక్ష పదవికి ఎందరైనా పోటీ పడవచ్చు. ప్రతి ఓటరూ ముగ్గురికి ప్రాధాన్యతా క్రమంలో ఓటు వేయవచ్చు.నిబంధన ప్రకారం 50శాతం పైగా ఓట్లు తెచ్చుకున్నవారినే విజేతగా ప్రకటిస్తారు. అలా రాని పక్షంలో మొదటి ఇద్దరిని మినహాయించి మిగిలిన వారిని పోటీ నుంచి తొలగిస్తారు. వారికి వచ్చిన ఓట్లలో రెండో ప్రాధాన్యతా ఓట్లు ఎవరికి ఉంటాయో వారికి కలిపి 50శాతంపైగా తెచ్చుకున్నవారిని విజేతగా నిర్ధారిస్తారు.



ఆ ప్రకారం వామపక్ష నేతకు 55.89 శాతం వచ్చాయి. శ్రీలంక నూతన రాజ్యాంగం ప్రకారం 1982 తరువాత జరిగిన ఎన్నికలన్నింటిలో గెలిచిన వారందరూ మొదటి రౌండులోనే 50శాతం పైగా సంపాదించుకొని గెలిచారు. తొలిసారిగా రెండో ప్రాధాన్యత ఓటును పరిగణన లోకి తీసుకొని విజేతను నిర్ణయించారు. ముందే చెప్పు కున్నట్లు పార్లమెంటు ఎన్నికల్లో కూడా కొత్త రికార్డులు నమోద య్యాయి. వామపక్ష ఎన్‌పిపికి వ్యతిరేకంగా సాజిత్ ప్రేమదాస, రానిల్ విక్రమసింఘే తమ విభేధాలను పక్కన పెట్టి ఒకే అభ్యర్థిని నిలిపారు. అయినప్పటికీ ఫలితం లేకపోయింది.

అధ్యక్ష ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు కలిపి 50శాతంపైగా ఓట్లు వచ్చాయి. అదే పార్లమెంటు ఎన్నికలలో ఎస్‌జెపికి 17.66. ఎన్‌డిఎఫ్‌కు 4.49శాతం చొప్పున ఓట్లు వచ్చాయి. ఎస్‌జెపికి అంతకు ముందు 54 సీట్లు ఉండగా ఈసారి 40కి తగ్గాయి. ఎన్‌డిఎఫ్‌కు కొత్తగా ఐదు సీట్లు వచ్చాయి. తిరుగులేని సోదరులుగా పేరుతెచ్చుకొని, అత్యంత హీన చరిత్రను మూటగట్టుకున్న శ్రీలంక పొడుజన పెరుమన(ఎస్ఎల్‌పిపి)కి గత ఎన్నికల్లో 59శాతం ఓట్లు తెచ్చుకోగా తాజా ఎన్నికల్లో 2.57శాతం మాత్రమే తెచ్చుకొని పోటీ నుంచి వైదొలగాల్సి వచ్చింది. అదే పార్లమెంటు ఎన్నికల్లో 3.14శాతం ఓట్లతో 145లో 142 పోగొట్టుకొని కేవలం మూడు సీట్లు మాత్రమే తెచ్చుకుంది. శ్రీలంక 74 సంవత్సరాల స్వాతంత్ర్య చరిత్రలో 38 ఏండ్ల పాటు అధికారంలో ఉండి చరిత్ర సృష్టించిన యుఎన్‌పి 0.59శాతం ఓట్లు తెచ్చుకొని ఒక్క సీటుకు పరిమితమైంది. అనూహ్యమైన అనుర కుమార విజయం తరువాత ఎన్‌పిపిలో ప్రధాన భాగస్వామిగా ఉన్న జనతా విముక్తి పెరుమన (జెవిపి) వైఖరిలో వచ్చిన మార్పు లేదా ఎత్తుగడల్లో భాగంగా అన్ని సామాజిక తరగుతులకు అది దగ్గరైంది. వారి విశ్వాసాన్ని చూరగొంది. అధ్యక్ష-పార్లమెంటు ఎన్నికల మధ్య ఉన్న రెండునెలల వ్యవధిని అది ఉపయోగించుకుంది. తమిళులు, ముస్లింలు గణనీయంగా ఉన్న ఉత్తర, తూర్పు ప్రాంతాలలో ఆ సామాజిక తరగతులకు చెందిన వారినే అభ్యర్థులుగా నిలిపారు. ఆ స్థానాల్లో అంతకు ముందు పాతుకుపోయిన నేతలందరినీ చిత్తు చిత్తుగా ఓడించారు. తమిళులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఇలంకాయ్ తమిళ అరసు కచ్చి(ఐటిఎకె) పార్టీ 1949 నుంచి పని చేస్తున్నది. తమిళులు ఎక్కువగా ఉన్న జాఫ్నా జిల్లాలోని నాలుగు సీట్లలో దీనికి ఒక సీటు రాగా ఎన్‌పిపి మూడు తెచ్చుకుంది. ఇలాంటిదే మరో జిల్లా బట్టికలోవాలో ఎన్‌పిపికి ఒకటి, ఐటిఏకి మూడు వచ్చాయి. ఇక్కడ మాత్రమే ఎన్‌పిపి వెనుకబడింది. పార్లమెంటు ఎన్నికల్లో 2.31శాతం ఓట్లు, ఎనిమిది సీట్లతో మూడోస్థానంలో ఉంది. అధ్యక్ష ఎన్నికల్లో తమిళులు ఉండే ప్రాంతాలలో కేవలం పదిశాతం అంతకంటే తక్కువ ఓట్లు తెచ్చుకున్న ఎన్‌పిపి పార్లమెంటు ఎన్నికలకు వచ్చేసరికి 25 నుంచి 42శాతం వరకు పెంచుకుంది.

ఎన్‌పిపికి తిరుగులేని మెజారిటీ వచ్చిన కారణంగా అనేక పార్టీల మాదిరి అది కూడా నిరంకుశంగా వ్యవహరిస్తుందా అన్న చర్చను కూడా కొందరు లేవనెత్తుతున్నారు. లంక అధ్యక్షుడికి కార్యనిర్వాహక అధికారాలు ఉన్న కారణంగా గత పాలకులు అడ్డగోలుగా వ్యవహరించారు. దానికి పార్లమెంటులో మెజారిటీ కూడా తోడైంది. ఈ కారణంగానే అధ్యక్షుడు గొటబయ రాజపక్సే ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకోవటంతో తలెత్తిన నిరసన కారణంగా అధ్యక్ష భవనంపై దాడితో మిలిటరీ రక్షణతో దేశం వదలి పారిపోవాల్సి వచ్చింది. నూతన రాజ్యాంగాన్ని తీసుకువచ్చి అధ్యక్షుడికి ఉన్న అపరిమిత అధికారాలను తొలగిస్తామని గతంలో వాగ్దానం చేసిన పార్టీలేవీ నిలబెట్టుకోలేదు. ఇప్పుడు ఎన్‌పిపి కూడా అదే వాగ్దానం చేసింది.ఇది కూడా కొత్త రాజ్యాంగాన్ని తెస్తుందా , ఇతర పార్టీల బాటలోనే ఉన్నదాన్నే కొనసాగిస్తుందా అన్న అనుమానాలు ఉన్నాయి.లాటిన్ అమెరికాలో వామపక్షాలు అధ్యక్ష, ప్రధాని పదవులు పొందుతున్నప్పటికీ పార్లమెంట్లలో మెజారిటీ తెచ్చుకోలేని కారణంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇప్పుడు లంకలో అలాంటి పరిస్థితి ఏర్పడకుండా స్పష్టమైన తీర్పు వచ్చింది. అందువలన ఎన్‌పిపి తన అజెండాను అమలు జరిపేందుకు ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవు. లాటిన్ అమెరికా వామపక్షాల మాదిరే ఉన్న వ్యవస్థపునాదుల మీదనే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందా లేక వ్యవస్థను మార్చేందుకు ప్రయత్నిస్తుందా అన్నది చూడాల్సి ఉంది.2022లో అధికారానికి వచ్చిన ప్రభుత్వం ఐఎంఎఫ్, ఇతర అంతర్జాతీయ సంస్థల షరతులన్నింటికీ తలవూపి రుణాలు తీసుకుంది. దాని వలన పౌర సంక్షేమానికి నిధుల కోత ఒకటైతే, భారాలు మరొకటి. ఐఎంఎఫ్ ఒప్పందాల నుంచి తక్షణమే వైదొలిగితే మరోసారి లంక చెల్లింపులతో పాటు ఇతర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటుంది. దాని షరతుల నుంచి ఉపశమనం కలిగించకపోతే జనంలో అసంతృప్తి తలెత్తటం అనివార్యం.

ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్ షరతులను ఒకవైపు అమలు జరుపుతూ, మరోవైపు సంక్షేమ చర్యలను కొనసాగించిన దేశాలు దాదాపు లేవు. ఐఎంఎఫ్ షరతుల నుంచి పేదలను రక్షిస్తానని అధ్యక్షుడు దిశనాయకే ప్రకటించినప్పటికీ నిలబెట్టుకుంటారా అన్నది ప్రశ్న. గత ప్రభుత్వం అంగీకరించిన మేరకు నాలుగు వందల ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించటం లేదా పునర్ వ్యవస్థీకరించాలి. ఏది జరిగినా లక్షల ఉద్యోగాలు పోతాయి.పౌరుల మీద పన్నులు పెంచాలి, ఉచిత విద్య, వైద్యం వంటి సేవల నుంచి ప్రభుత్వం వైదొలగాలి లేదా గణనీయంగా వాటి ఖర్చుకోత పెట్టాలి. మరోవైపు విదేశాంగ విధానం ఒక సవాలుగా మారనుంది. ఇప్పటి వరకు చైనా అనుకూల దేశంగా లంకకు ముద్రపడింది. దాన్నుంచి తన ప్రభావంలోకి తెచ్చుకొనేందుకు భారత్ ప్రయత్నిస్తోందన్నది ఒక అభిప్రాయం.

గత ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ పలుకుబడితో అదానీ కంపెనీకి ఇచ్చిన విద్యుత్ ప్రాజెక్టును రద్దు చేస్తామని కూడా దిశనాయకే ఎన్నికల ప్రచారంలో చెప్పాడు. అదే జరిగితే మనదేశ పెట్టుబడిదారులు అక్కడ పెట్టుబడులకు ముందుకు వెళ్లరు. మరోవైపు హిందూమహా సముద్రం మీద పట్టుకోసం అమెరికా అన్ని ప్రయత్నాలూ చేస్తున్నది.

> అక్కడి విధానం ప్రకారం అధ్యక్ష పదవికి ఎందరైనా పోటీ పడవచ్చు. ప్రతి ఓటరూ ముగ్గురికి ప్రాధాన్యతా క్రమంలో ఓటు వేయవచ్చు.నిబంధన ప్రకారం 50శాతం పైగా ఓట్లు తెచ్చుకున్నవారినే విజేతగా ప్రకటిస్తారు. అలా రాని పక్షంలో మొదటి ఇద్దరిని మినహాయించి మిగిలిన వారిని పోటీ నుంచి తొలగిస్తారు. వారికి వచ్చిన ఓట్లలో రెండో ప్రాధాన్యతా ఓట్లు ఎవరికి ఉంటాయో వారికి కలిపి 50శాతంపైగా తెచ్చుకున్నవారిని విజేతగా నిర్ధారిస్తారు. ఆ ప్రకారం వామపక్ష నేతకు 55.89 శాతం వచ్చాయి. శ్రీలంక నూతన రాజ్యాంగం ప్రకారం 1982 తరువాత జరిగిన ఎన్నికలన్నింటిలో గెలిచిన వారందరూ మొదటి రౌండులోనే 50శాతంపైగా సంపాదించుకొని గెలిచారు. తొలిసారిగా రెండో ప్రాధాన్యత ఓటును పరిగణనలోకి తీసుకొని విజేతను నిర్ణయించారు.

బాలల హక్కులు - ప్రభుత్వాల బాధ్యత



షేక్ కరిముల్లా
9705650705

నవంబర్ 14 బాలల దినోత్సవం ప్రతియేటా మొక్కుబడిగానే జరుపుకుంటున్నాం. కనీసం 20వ తేదీ ప్రపంచ బాలల హక్కుల పరిరక్షణ దినం ఒకటి ఉందన్న స్పృహ కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లో లేదు. వారి హక్కులు, వారి చదువు, వారి భవిష్యత్తు పట్ల తల్లిదండ్రులతో పాటు సమాజానికి ఒక మంచి ప్రేరణనివ్వాల్సిన దినోత్సవాన్ని గుర్తించడం లోనే మన పాలకులు విఫలమ య్యారు. ఇది నిజంగా చిన్నారుల భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తున్నది. ఎందుకంటే పిల్లలు పుష్పాల్లా వికసించాలే గాని వారిని మొగ్గల్లోనే చిదిమేస్తే ఈ దేశ భవిష్యత్తు ఏం కావాలి? ఇప్పటికే చాలా నష్టం జరిగింది, జరిగిపోతూ వుంది. స్వాతంత్ర్యం వచ్చాక పదేండ్ల లోనే సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని నిర్దేశించుకున్నాం. ఐదు దశాబ్దాలు దాటినా లక్ష్య సాధనకు దూరంగానే ఉన్నాం. ఇప్పటికీ సుమారు ఎనిమిది కోట్ల మంది పిల్లలు బడికి దూరంగా ఉన్నారంటే మనమెక్కడు న్నాం అనేది విశ్లేషించుకోవాలి? కానీ, అది జరుగుతుందా? ఆధునిక ప్రజాస్వామిక సమాజాలు స్వేచ్ఛను, హక్కులను గుర్తిస్తూ రాజ్యాంగ పరమైన రక్షణలు కల్పించాయి. వ్యక్తి పరిపూర్ణ అభివృద్ధికి, స్వేచ్ఛ, స్వాతంత్ర్యా లకు ప్రాథ మిక హక్కులు పెట్టని కోట. భారత ప్రజాస్వామ్యానికి ఇవి పునాది రాళ్లు. జీవి పుట్టుకతో వచ్చిన హక్కులు అత్య ంత సహజ సిద్ధమైనవి. బాలల హక్కులు కూడా మానవ హక్కులేననే స్పృహ పెరుగుతూ వచ్చిన క్రమంలో 19 59లో ఐక్య రాజ్య సమితి బాలల హక్కుల ప్రకటన చేసింది. ఈ ప్రకటన బాలల హక్కులకు 'మాగ్నాకార్టా'గా చెప్పవచ్చు. దీని సారాంశం 'బాలలు, జాతి, లింగ, రంగు, భాష, మతం, జాతి, తేడా లేకుండా అన్ని హక్కు లకు అర్హులు. స్వేచ్ఛగా, గౌరవంగా, ఆరోగ్యంగా, శారీరకంగా, మానసికంగా, నైతికంగా ఎదగాలి. అందుకు సంపూర్ణ అవకాశాలు కల్పించబడాలి. సరైన పోషక ఆహారం, గృహవసతి, వైద్య సేవలు పొందేహక్కు వుంది. పిన్న వయస్సులో ఎంతో అవసరమైతే తప్ప తల్లినుండి వేరు చేయరాదు. పేద పిల్లలకు ప్రభుత్వం చేయూత నివ్వాలి, వారు ఉచిత, నిర్బంధ, విద్య పొందటానికి అర్హులు. జ్ఞానం, సమాజానికి ఉపయోగపడే పౌరులు అవ టానికి ఆస్కారమిచ్చే విద్యను ప్రభుత్వమందించాలి. ఆటలు, వినోదం పొందటానికి పూర్తి అవకాశాలు పిల్లలు పొందాలి. ఈ హక్కును పొందటానికి సమాజం, ప్రభుత్వం చొరవ చూపాలి. అన్ని రకాల నిర్లక్ష్యం క్రూరత్వం, దోపిడీలనుండి బాలలకు రక్షణ లభించాలి. ఏ రకమైన అక్రమ రవాణాకు వారు గురికాకూడదు.' అని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది.

అయినా అనేక దేశాల్లో ఈ ప్రకటనలోని అనేక అంశాలు అమలుకు నోచుకోలేదు. 20వ శతా బ్దంలో మానవ హక్కుల చట్ట బద్ధత ప్రస్తావనలో బాలల హక్కులకు ప్రత్యేక స్థానం కల్పించుటకు 'ఎగ్ లెంటిన్ జెబ్' అనే ఉపాధ్యాయురాలి చొరవతో ఐక్యరాజ్యసమితిలో ప్రత్యేక చర్చ జరిగింది. 1989 నవంబర్ 20న ఐక్య రాజ్యసమితి బాలల హక్కుల ఒడంబడికలో 180 దేశాలు సంతకాలు చేశాయి. ఈ అనేక ప్రయత్నాల మూలంగా ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ బాలల హక్కుల ఒప్పందాన్ని 20 నవంబర్ 1989న ఆమోదిం చినది. ఆనాటి నుండి నవంబర్ 20వ తేదీని 'బాలల హక్కుల పరిరక్షణ దినం'గా గుర్తించారు. భారత ప్రభు త్వం 1992 డిసెంబర్ 11న సంతకం చేసి బాలల హక్కుల ప్రకటన జారీ చేసింది. భారత రాజ్యాంగం బాలల హక్కులకు హామీ ఇచ్చింది. కానీ ఆచరణలో అవి అమలుకు నోచుకోలేదు. 1992లో మోహిని జైన్ ఉన్నికృష్ణన్ కేసులో విద్యను ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు గుర్తించింది. అప్పుడు కేంద్రం విద్యను ప్రాథమిక హక్కుగా చేస్తూ 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 'విద్యాహక్కు బిల్లు 2005'ను ఆమోదించింది. అయితే 6-14 సం॥ల వయస్సు గల పిల్లలకు మాత్రమే విద్యాహక్కు పరిమితం చేస్తే సరిపోదు. రాజ్యాంగంలో 4వ భాగంలో 45వ అధికరణ ప్రకారం పూర్వ ప్రాథమిక విద్యను కూడా, హక్కుగా చేయాలి. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలోని 'ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా మార్చింది. అందుకోసం రాజ్యాం గంలోని 21వ అధికరణ అయిన జీవించేహక్కును 21-ఏను చేర్చి 'జ్ఞానంతో జీవించాలి' అనే అర్థాన్ని ఇచ్చింది.

ఈ చట్టం 2010 ఏప్రిల్ 1న అమల్లోకి వచ్చింది. ఇందులో పాఠశాల విద్యకు దూరంగా ఉన్న ఏడు కోట్ల మంది పిల్లలను బడిబాట పట్టించాలని, వారికి మంచి ప్రమాణాలతో కూడిన ఉచిత నిర్బంధ విద్యను అందించాలని పేర్కొంది. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ప్రయివేటు విద్యాసంస్థలలో 25శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించాలని సూచించింది. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి 55:45 నిష్పత్తిలో వచ్చే ఐదేండ్లలో ఈ లక్ష్య సాధనకు రూ.1,71,000 కోట్లు వెచ్చించాల్సి వుందని లెక్క చెప్పింది. కానీ, వసతులు లేని పాఠశాలలు, అందుబాటులో లేని పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయులు లేని తరగతి గదులు ఎప్పటిలాగే షరామామూలే. పాఠశాలల్లో కనీస వసతులైన మంచినీరు, మరుగుదొడ్లు కానరావు. క్రీడాస్థలాలు లేనేలేవు. అసలు పాఠాలు చెప్పటానికి తగినంతగా ఉపాధ్యాయులే లేరు. పైగా ఉపాధ్యాయులపై, పాఠశాల నిధులపై అజమాయి షీని పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీలకు అప్పజెప్పింది.

25శాతం సీట్లు పేద వర్గాల పిల్లల కేటాయింపును వ్యతిరేకిస్తూ ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు సుప్రీంకోర్టును ఆశ్రయించగా ఈ కేటాయింపును సమర్థిస్తూ ధర్మాసనం 2012 ఏప్రిల్‌లో తీర్పు చెప్పింది. అసలు 25శాతం సీట్ల కేటాయింపు ప్రతిపాదన అనవసరమైనది. ఇది కేవలం ప్రయివేటు స్కూళ్ల యాజమాన్యాలను ధనవంతులను చేయటానికే. ఆ పిల్లల ఫీజులను ప్రభుత్వం ఎందుకు ప్రయివేటు పాఠశాల యాజమాన్యాలకు చెల్లించాలి? ఈ రకమైన లోపాలతో ఈ చట్టం అమల్లోకి వచ్చి ఏండ్లు గడుస్తున్నా పాఠశాల విద్యాహక్కులో పొందుపరచిన వివిధ అంశాలు ఆచరణకు నోచుకోలేదు. పైగా ప్రయివేటు రంగంలోని విద్యాసంస్థలు, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను దోచుకుంటున్నాయి. ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పెద్ద మొత్తంలో ఫీజులతో పాటు, స్కూల్ వద్దే యూనిఫాంలను, పుస్తకాలు, డైరీ, బెల్ట్ కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకువచ్చి తల్లిదండ్రుల వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులను గుంజు తున్నాయి. విద్యార్థులను ఉదయం నుంచి సాయంత్రం వరకు పది గంటలకు పైగా తరగతి గదులలో బంధించి 'ఎద్దు మొద్దు' అనే బట్టి విధానాలతో బలవంతంగా బోధించటం వలన పిల్లల సృజనాత్మక, జ్ఞానం, చైతన్యం, సమాజం పట్ల బాధ్యత పూర్తిగా లోపించి యాంత్రికంగా తయారవుతున్నారు. కొన్ని సందర్భాలలో, పిల్లలను భౌతికంగా కొట్టడం, హింసించటం, అమానవీయ పద్ధతుల్లో వారిని అవమానించడం వంటి ఘటనలు నిత్యం ఎక్కడో అక్కడ జరుగుతూనే ఉన్నాయి.

శాస్త్రీయ విద్యావిధానం కాకుండా బట్టీవిధానాన్ని ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రోత్సహిస్తు న్నాయి. ఈ అసంబద్ధ విధానాలు బాలల హక్కులను పూర్తిగా కాలరాస్తూ భావిభారత పౌరులను నిర్వీర్యం చేస్తున్నాయి. ఫలితంగా శారీరక వికాసం లేక చిన్న వయస్సులోనే అధిక బరువు, గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం, బి.పి.లాంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధలు పడుతూ తక్కువ వయస్సులోనే, జీవితాన్ని చాలించే దశకు చేరుకుంటున్నారు. ఈ పరిణామాలన్ని బాలల హక్కుల ఉల్లంఘన కిందే పరిగణించాల్సి ఉంటుంది. ఈ ఒత్తిడి నుండి, ఈ హక్కుల ఉల్లంఘన నుంచి బాలలను కాపాడే బాధ్యత మేధావి వర్గం, పౌర సమాజానిదే. మొత్తం విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలి. బాలల హక్కులు పరిరక్షించాలన్న, వారు స్వయం సంపూర్ణంగా ఎదగాలన్న ప్రక్షాళన తప్పదు. సృజనాత్మకత, నైపుణ్యం, విజ్ఞానం, పరిజ్ఞానం, పరిశోధన ప్రజా అవసరాలకు అనుగుణంగా ఉండే విద్య విధానం ఉండాలి. భారమైన విద్యాబోధన కాకుండా విద్యార్థి స్వేచ్ఛగా జ్ఞానం సముపార్జించుకునే శాస్త్రీయ విద్యావిధానం ప్రవేశపెట్టాలి. అది కూడా వారి వారి మాతృభాషలలో జరగాలి. అందుకు మొత్తం సమస్త, జ్ఞాన సంపదను దేశీయ, ప్రాంతీయ భాషలలో తర్జుమా చేయాలి. ప్రజలందరికి పేద, ధనిక తేడా లేకుండా ఒకే రకమైన విద్యావ్యవస్థను, సూచించిన డా॥డి.ఎస్ కొఠారి (కొఠారి కమిషన్ 1964 -66 సిఫార్సులు) కామన్ స్కూల్ 'విధానాన్ని ప్రవేశ పెట్టాలి. ఈ విధానంలోని పాఠశాలల్లో దేశప్రధాని మొదలు ముఖ్యమంత్రి, టీచర్లు, రిక్షాపుల్లర్ల వరకు తమ పిల్లలందరిని ఆవాస ప్రాంతాల్లోని పాఠశాలల్లో చదివించాలి. అప్పుడే నిజమైన దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో నిర్మించబడుతుంది.



> శాస్త్రీయ విద్యావిధానం కాకుండా బట్టీవిధానాన్ని ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రోత్సహిస్తు న్నాయి. ఈ అసంబద్ధ విధానాలు బాలల హక్కులను పూర్తిగా కాలరాస్తూ భావిభారత పౌరులను నిర్వీర్యం చేస్తున్నాయి. ఫలితంగా శారీరక వికాసం లేక చిన్న వయస్సులోనే అధిక బరువు, గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం, బి.పి.లాంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధలు పడుతూ తక్కువ వయస్సులోనే, జీవితాన్ని చాలించే దశకు చేరుకుంటు న్నారు. ఈ పరిణామాలన్ని బాలల హక్కుల ఉల్లంఘన కిందే పరిగణించాల్సి ఉంటుంది. ఈ ఒత్తిడి నుండి, ఈ హక్కుల ఉల్లంఘన నుంచి బాలలను కాపాడే బాధ్యత మేధావి వర్గం, పౌర సమాజానిదే.

5
నవతెలంగాణ
రంగారెడ్డి
బుధవారం | నవంబర్ 20 2024 | www.navatelangana.com

కొనసాగుతున్న సర్వే

నవతెలంగాణ-గండిపేట్



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సమగ్ర కుటుంబ సర్వే వార్డుల్లో జోరుగా కొనసాగుతుంది. మంగళవారం బండ్ల గూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో హైదర్ షాకోట్ 16వ డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీ, కస్తూర్బా గాంధీ నేషనల్ ట్రస్టులో కమిషనర్ శరత్‌చంద్ర సర్వే వివరాలను తెలుసుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్వే వివరాలను త్వరగా పూర్తి చేయాలని కోరారు. అన్ని వార్డుల్లో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను పూర్తి చేసేందుకు ప్రజల సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఇన్‌చార్జి పద్మావతి, మేనేజర్ శ్రీనివాసరావు, బిల్ కలెక్టర్లు నరేందర్‌రెడ్డి, చందు, ఆర్ఐ శివకుమార్, ఎన్యూమరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగపల్లిలో ఇందిరాగాంధీ జయంతి

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరా గాంధీజి జయంతిని మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని శిల్పారామం వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి ఎంటీసీ చైర్మెన్ జేరిపాటి జైపాల్‌తో కలిసి శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ మహిళా సాధికారితకోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఆమె పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

రైతుకు భరోసా ఎప్పుడో..?





- ఖరీఫ్ సీజన్ ముగిసి..యాసంగి వచ్చింది అయినా ప్రభుత్వం భరోసాపై స్పష్టత రావడం లేదు
- ఈ సంవత్సరమైనా రైతుకు భరోసా వస్తుందా...లేదా..?
- ఎదురుచూస్తున్న రైతులు

నవతెలంగాణ-శంకర్‌పల్లి

వానాకాలం సీజన్ ముగిసింది యాసంగి వచ్చింది అయినా ప్రభుత్వం రైతు భరోసాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. కనీసం పెట్టుబడి సాయం అందుతుందా లేదా అని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. మండలంలో సుమారు 36వేల ఎకరాలు వ్యవసాయ భూములు ఉండగా ప్రతి సంవత్సరం 15వేల నుంచి 16 వేల పైచిలుకు ఎకరాల్లో పంటను రైతులు సాగు చేస్తున్నారు. కాగా గత ప్రభుత్వం 2018 వానకాలం నుంచి 2023 యాసంగి వరకు వరుసగా 12సార్లు పెట్టుబడి సాయం అందించింది. సీజన్ ఆరంభానికి ముందు రైతుబంధు ఇవ్వడంతో సకాలంలో రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకుని పంటలు సాగు చేసేవారు. 2018 వాన కాలంలో పథకాన్ని ప్రారంభించి 2018 వరకు ఎకరాకు రూ.4000 చొప్పున ఏడాదికి ఎనిమిది వేలు పెట్టుబడి సాయం అందించారు. అయితే 2019 వానకాలం సీజన్ నుంచి ఎకరాకు 5000 చొప్పున ఏడాదికి ఎకరాకు రూ. 10 వేలు అందించారు. 2023 యాసంగి వరకు గత ప్రభుత్వం మండలానికి కోటి రూపాయలకు పైగా రైతుబంధు రూపంలో రైతులకు అందజేసింది. చివరగా 2023 యాసంగిలోనూ మండలానికి 14 వేల మంది రైతులకు 16,400 పైగా ఎకరాలకు కోటిపైగా పెట్టుబడి సాయం అందజేసింది.

ఇప్పటివరకు రైతు భరోసపై స్పష్టత కరువు

గత ఏడాది డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది .ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి రాగానే రైతు భరోసా ఎకరాకు రూ.7500 చొప్పున ఎకరానికి రెండు విడతలుగా రూ. 15 వేలు ఇస్తామని చెప్పారు. కాగా అధికారంలోకి వచ్చి సుమారు 11 నెలలు గడుస్తున్న పెట్టుబడి సాయంపై ప్రభుత్వం స్పందించడం లేదు. ఇప్పటికి వానాకాలం సీజన్ అయిపోయింది. యాసంగి సీజన్ రానే వచ్చింది. వ్యవసాయ శాఖ అధికారులు సాగు అంచనా సైతం ఖరారు చేశారు. కానీ పెట్టుబడి సాయానికి సంబంధించి ఇప్పటివరకూ విధి విధానాలు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. వానాకాలం సీజన్‌లో ఎలాగూ ఇవ్వలేదు కనీసం యాసంగిలోనైనా పెట్టుబడి సాయం అందుతుందా అంటూ రైతులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

గందరగోళంలో రుణమాఫీ

మండలంలో రుణమాఫీ గందరగోళంగా మారింది. ఏ ప్రాతిపదికన రుణమాఫీ అమలు చేశారో ఇప్పటికి అర్థంకానీ పరిస్థితి రైతుల్లో నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీ చేసినట్టు చెబుతన్నా లేని పోని సాకులు చూపుతూ అనేక మందికి రైతులకు రుణమాఫీ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులకు సైతం రుణమాఫీ అయినా, ఆసలైన రైతులకు మాత్రం రుణమాఫీ కాలేదని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు రైతు భరోసా అమలు చేయాలి



ప్రభుత్వం రైతులను ఆర్థికంగ ఆర్థికంగా సమస్యలను దృష్టిలో పెట్టుకుని రైతులకు రైతు భరోసా వెంటనే అందజేయాలి. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. గత ప్రభుత్వం ఏడాదికి రెండుసార్లు అమలు చేసింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు గడుస్తున్న అమలు చేయడం లేదు. యాసంగి సీజన్‌లో అయినా అమలు చేయాలి.

మల్లేష్ రైతు మాలింగాపురం

ఎన్నికల్లో చెప్పిన ప్రకారం అమలు చేయాలి



ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చి హామీలను అమలు చేయాలి. రైతులు రైతుబంధు, రైతుభీమా కోసం ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతుభరోసా ఇవ్వలేదు. కనీసం యాసంగిలో అయినా ఇవ్వాలి. ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు రైతులు,ప్రజలను పట్టించుకోవడం లేదు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

గండి చెర్ల గోవర్ధన్‌రెడ్డి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు

చింతపట్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య
- ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-యాచారం



చింతపట్ల గ్రామానికి ఆర్టీసీ అధికారులు వెంటనే బస్సు సౌకర్యాన్ని కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని చింతపట్ల సీపీఐ(ఎం) నాయకులు ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్‌కి బస్సులు పెంచాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ గ్రామానికి సరైన సమయంలో బస్సులు రాక గ్రామస్తులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నాగార్జునసాగర్ హైవేకు కూత వేటు దూరంలో ఉన్న చింతపట్ల గ్రామానికి ఆర్టీసీ అధికారులు బస్సులు నడపకపోవడం పట్ల మండిపడ్డారు. చింతపట్ల గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి డిపో మేనేజర్ వెంటనే బస్సులను నడపాలని కోరారు. ఒకవేళ ఆర్టీసీ అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున సాగర్ హైవే పైన ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ స్పందించి గ్రామానికి వచ్చి పోయే బస్సులను పెంచాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి సిహెచ్ సత్యం, నాయకులు చల్ల నరసింహ, యాదగిరి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా నర్కూడ స్వగృహ వెంచర్‌లో రసాయన కంపెనీ



- కాలుష్యం కోరల్లో స్వగృహ పరిసర ప్రాంతాలు
- తీవ్ర దుర్వాసనతో పశువులు మృత్యువాత
- వ్యర్థాలను కాలుస్తున్న కంపెనీ యాజమాన్యం
- దర్జాగా వెంచర్ రోడ్డు అక్రమణ
- కంపెనీ తొలగించాలి : స్థానిక రైతులు నాగేశ్వరరావు, కృష్ణ

నవతెలంగాణ-శంషాబాద్



కంపెనీ నుంచి వెలువడుతున్న రసాయనాల వల్ల పరిసర ప్రాంతాల్లో కలుషితం కావడమే కాకుండా పశువులు మృత్యువాత పడుతున్నాయి. స్థానిక రైతులు ప్రజలు అక్కడ తిరగ లేని పరిస్థితులు ఏర్పడ్డాయి. భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. చుట్టుపక్కల తీవ్రమైన దుర్వాసన వస్తున్నది. వెంచర్‌లో రసాయనిక కంపెనీకి అనుమతులు ఇవ్వడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విష రసాయనాల ఫైబర్ కంపెనీ

శంషాబాద్ మండలం నర్కూడ గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారు 20 ఏండ్ల క్రితం సగృహ వెంచర్ ఏర్పాటు చేశారు. ఈ వెంచర్ ఫామ్ హౌస్ సమీపంలో తంబాలకుంట చెరువు ఉన్నది. ఆ చెరువు కింది భాగంలో అనుమతులు లేని ఫైబర్ కంపెనీ అనుమతులు లేని ఫైబర్ కంపెనీ నెలకొల్పారు. ఈ వెంచర్ చుట్టుపక్కల వ్యవసాయం పశుపోషణతో రైతులు బతుకుతున్నారు. అయితే ఈ ఫైబర్ కంపెనీ ఏర్పాటు చేయడంతో చుట్టుపక్కల వాతావరణం పూర్తిగా కలుషితమైంది భూగర్భ జలాలతో పాటు వాయు కాలుష్యం విపరీతంగా పెరిగి దుర్వాసన వెదజల్లుతున్నది. మంగళవారం సాయంత్రం కంపెనీకి సంబంధించిన వ్యర్థాలను దర్జాగా కాల్చేయడం జరిగింది. దీంతో అక్కడ దట్టమైన పొగతో పాటు దుర్వాసన వ్యాప్తి చెందింది. దీన్ని తట్టుకోలేని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పచ్చని పంట పొలాల మధ్య కంపెనీ ఏర్పాటు చేయడం వల్ల తమ పశువులు మృత్యువాత పడుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉదయం సాయంత్రం జాగింగ్ కు ప్రజలు ఈ కంపెనీ కారణంగా అక్కడికి వెళ్లడం మానేశారు. బయట నుంచి కెమికల్ పౌడర్ తీసుకువచ్చి ఇక్కడ ఫైబర్‌తో అలమారాలను తయారు చేస్తున్నారు.

కంపెనీని వెంటనే తొలగించాలి

స్థానిక రైతులు దిరిశాల నాగేశ్వరరావు, పర్వతం కృష్ణ మాట్లాడుతూ స్వగృహ వెంచర్ స్వచ్ఛతకు పెట్టింది పేరు. ఇక్కడ రైతులు వ్యవసాయం పశు పోషణతో జీవనోపాధి పొందుతున్నారు. అయితే గత సంవత్సర కాలం నుంచి ఇక్కడ అనుమతులు లేకుండా ఫైబర్ కంపెనీ నడుస్తున్నది. గత రెండు నెలల నుంచి ఫైబర్ కంపెనీ విపరీతంగా విష రసాయనాలను వెదజల్లుతున్నది. ప్రతిరోజు ఇక్కడ రసాయన వ్యర్థాలను కాల్చేస్తున్నారు. చుట్టు పక్కల దుర్వాసన వెదజల్లుతున్నవి. పశువులు మృత్యువాత పడుతున్నాయి. దీంతో స్థానిక ప్రజలు అక్కడ తిరగలేకపోతున్నారు. చెరువు, భూగర్భ జలాలు కలుషితమై ఆ కెమికల్ నీళ్లు హిమాయత్ సాగర్‌లోకి వెళ్తున్నాయి. ఈ కారణంగా ఇప్పటికే రెండు ఆవులు మృత్యువాతపడ్డాయి. కంపెనీ ఎదుట స్వగృహ వెంచర్ ప్రధాన రహదారి 60 ఫీట్ల రోడ్డు కబ్జా చేసి అలమారాలను నిల్వ చేశారు. ఏదేమైనా ఈ కంపెనీ ఇక్కడ ఉండడానికి వీల్లేదు. వెంటనే దీన్ని తొలగించాలి కంపెనీ ఏర్పాటు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి.

తమ దృష్టికి రాలేదు

స్వగృహ వెంచర్‌లో కంపెనీ ఉన్నట్టు మా దృష్టికి రాలేదు. ఇటీవలనే నేను పంచాయతీ కార్యదర్శిగా వచ్చాను. పరిశీలించి కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. సమస్య ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

వజ్ర లింగం పంచాయతీ కార్యదర్శి నర్కూడ

విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ఆడాలి

- డీన్‌ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జెల్లా సత్యనారాయణ
- అగ్రికల్చర్ యూనివర్సిటీలో అంతర్ కళాశాల క్రీడా పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-రాజేంద్రనగర్



ఏ పోటీలోనైనా గెలుపు ఓటములు సహజం, విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని డీన్‌ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జెల్లా సత్యనారాయణ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల అంతర్ కళాశాలల క్రీడలు, ఆటల పోటీలు రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీన్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జెల్లా సత్యనారాయణ పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పోటీలోనైనా గెలుపోటములు సహజం అన్న పోటీస్ఫూర్తితో పాల్గొనాలని సూచించారు. చక్కని ప్రతిభను కనబరిచిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ శివాజీ మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మ స్థైర్యం పెంపొందుతాయని అభిప్రాయపడ్డారు. క్రీడల్లో గెలుపోటములు ముఖ్యం కాదు అని క్రీడల్లో పాల్గొనడం ముఖ్యమని ప్రతిభను, నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇది చక్కని వేదిక అని డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డాక్టర్ విజయలక్ష్మి అభిప్రాయపడ్డారు. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్, పీజేటీఏయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ సి. నరేంద్రరెడ్డి స్వాగత ఉపన్యాసం చేశారు. విశ్వవిద్యాలయ పరిధిలోని 11 కళాశాలల నుంచి దాదాపు 450 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. బాలురకు10 ఈవెంట్లు, బాలికలకు 9 ఈవెంట్లు జరుగనున్నాయి. ఆఫీసర్ ఇన్‌చార్జి ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ పి. ప్రశాంత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

విలీనమైన మిర్జాగూడ సమస్యలపై సమీక్ష

- ఎలక్ట్రిసిటీ, మంచినీటిపై ఆరా
- నార్సింగి చైర్‌పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్

నవతెలంగాణ-గండిపేట్



నార్సింగి మున్సిపాలిటీలో విలీనమైన శంకర్‌పల్లి మండలం మిర్జాగూడ గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలపై నార్సింగి చైర్‌పర్సన్ మంగళవారం మున్సిపాలిటీ అధికారులు, శానిటేషన్, విద్యుత్, తాగునీటి సమస్యలపైన సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోకి కొత్తగా విలీనమైన మిర్జాగూడ గ్రామాన్ని అన్ని వార్డులతో సమానంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రధాన సమస్యలైనా తాగునీ, విద్యుత్ సమస్య, శానిటేషన్ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, ఆర్ఐ అఖిల్, అకౌంటెంట్ అకౌంటెంట్ కృష్ణయ్య , మిర్జాగూడ గ్రామపంచాయతీ, వాటర్ మెన్స్, విద్యుత్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సూచనలు అమలు చేయాలి

- మున్సిపాలిటీ అధికారులకు ఆదేశం
- నార్సింగి చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్

నవతెలంగాణ-గండిపేట్



కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన కుల గణన, కుటుంబ సమగ్ర సర్వే వివరాలను సర్కారు చెప్పిన ప్రతిపాదనలను తప్పనిసరిగా అమలు చేయాలని నార్సింగి చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీలోని గండిపేట్, నార్సింగి వార్డుల్లో ఇంటింటి సర్వేలో భాగంగా పర్యటించి వివరాలపైన అరా తీశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన వివరాలను ప్రజలు తప్పనిసరిగా చెప్పాలని కోరారు. ఈ వివరాలతోనే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందే అవకాశం ఉందన్నారు. కావున సర్వేకు వచ్చిన అధికారులకు, ఎన్యూమినేటర్స్‌కు తప్పనిసరిగా సహకరించాలని కోరారు. నార్సింగ్ లోని 17 వ వార్డులో కౌన్సిలర్ ఉషారాణి కుటుంబ వివరాలను, గండిపేట్‌లోని కౌన్సిలర్ విజేత ప్రశాంతి యాదవ్, కౌన్సిలర్ గోపాల సునీత గణేష్ కుటుంబ వివరాలను అధికారులు సర్వే చేశారు. కార్యక్రమంలో మేనేజర్ యోగేష్ కుమార్, ఏఈ శ్రీనివాస్, బిల్ కలెక్టర్లు వెంకట్రెడ్డి, శానిటేషన్ సూపర్‌వైజర్లు హైమత్, కౌన్సిలర్స్, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా శక్తి సంబురాలు విజయవంతం చేయాలి

- ఏపీఎం అహల్య

నవతెలంగాణ-శంషాబాద్



ఈ నెల 19 నుంచి డిసెంబర్ 9 వరకూ జరిగే మహిళా శక్తి సంబురాలను విజయవంతం చేయాలని శంషాబాద్ మండలం మహిళా సమాఖ్య ఏపీఎం అహల్య అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న మహిళా శక్తి సంబురాలను మంగళవారం శంషాబాద్ మండలం మహిళా సమాఖ్యలో ప్రారంభించారు. గ్రామాల్లో వీవో లు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. మహిళలకు ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలపై అవగాహన కొత్త వారిని మహిళా గ్రూపు సభ్యులుగా చేర్పించడం , స్వయం శక్తితో ఎదగడానికి కావలసిన ప్రోత్సాహాలు అందించడం గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. హనుమకొండలో ముఖ్యమంత్రి సమావేశానికి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన ప్రత్యేక బస్సు శంషాబాద్ నుంచి బయలుదేరిందని అన్నారు . అక్కడ రంగారెడ్డి జిల్లా యూనిట్ సభ్యులు తయారు చేసిన వస్తు ప్రదర్శన ఉంటుందని అన్నారు.



ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్

నవతెలంగాణ-రాజేంద్రనగర్

ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్టీసీ కార్మికులతో కలిసి రాజేంద్రనగర్ బస్ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆర్టీసీ కార్మికులకు అనేక వరాలు ఇచ్చిందని కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క సమస్యను పరిష్కరించలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని, గుర్తింపు సంఘాలు వర్తింపజేసి ఎన్నికలు నిర్వహించుకుని వారి హక్కులు వారి పొందే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పి, అధికారంలోకి వచ్చి 11 నెలలు గడిచినా ఆర్టీసీ సమస్యపై స్పందించడం లేదని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులకు రావాల్సినటువంటి పీఆర్సీ, పెండింగ్ బకాయిలు ఇవ్వకుండా పని భారాన్ని పెంచి ఎనిమిది గంటల పని కంటే ఎక్కువ సమయాన్ని పని చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదనమైన పనికి ఓటీ కట్టించకుండా కార్మికులపై శ్రమ దోపిడీ చేస్తున్నది అన్నారు. ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై వేధింపులు ఆపాలన్నారు. ఈ ధర్నాలో సీఐటీయూ ముజీబ్, తోఫిక్, ఎండి కుమార్, ఎస్ నరేష్, మహేష్, రాజ్, సుధాకర్, రవి, స్వామి. మరియు ఆర్టీసీ ఎస్ డబల్ ఎఫ్ నాయకులు కృష్ణ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన అందిస్తాం

- బోరు బావి పనులకు శ్రీకారం
- కౌన్సిలర్ కోటి గారి ఉషమ్మ

నవతెలంగాణ-గండిపేట్



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం ప్రజా పాలన అందిస్తుందని కౌన్సిలర్ కోటి గారి విషమ్మ అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ 17వ వార్డులో నూతన కమ్యూనిటీ హాల్ ఏర్పాటు కోసం బోరు బవి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజా అవసరాల నిమిత్తం ఈ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తమ వార్డులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నూతన కమిటీ హాల్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు అందిస్తామని తెలిపారు. పదవి లేకున్నా ప్రజాసేవ చేయడానికి తాము ఎప్పుడు ముందుంటామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేస్తున్నట్టు తెలిపారు. కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తే తమ వార్డులో 100శాతం పనులు పూర్తి చేసినట్టు అవుతుందని అన్నారు. సహకరించిన అధికారులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పనులను వేగవంతం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ వైఖరిని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ధర్నా

నవతెలంగాణ-మియాపూర్



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ వైఖరి నిరసిస్తూ మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులపై కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తుందన్నారు. విద్యార్థులు నిద్రిస్తున్న సమయంలో చీఫ్ వార్డెన్ తన సిబ్బందితో కలిసి హాస్టల్లో తనిఖీ పేరుతో విద్యార్థులను ఇబ్బందుల గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. మోరల్ పోలీసింగ్ చేస్తూ విద్యార్థుల హక్కులను కలరాస్తున్నారని తెలిపారు. భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వెహికల్ చట్టాన్ని ఉపయోగించి కాలుష్యాన్ని తగ్గించాలని ప్రచారం చేస్తుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎలక్ట్రిక్ వాహనాలకు ఇప్పటివరకూ ఒక్క ఛార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేయలేదని తెలిపారు. ద్విచక్రవాహనాలకు చార్జింగ్ పెట్టుకున్నందుకు విద్యార్థులపై రూ. 10 వేల నుంచి 30 వేలకు జరిమానా విధించారని తెలిపారు. వేడి నీరు పెట్టుకున్న విద్యార్థిపై సైతం ఫైన్ వేశారని తెలిపారు. ఇప్పటికైనా హైదరాబాద్ సెంట్రల్ యాజమాన్యం ఈ ఫైన్లను వెనుకకు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాల్లో చేపడతామని తెలిపారు.

మత్స్యకారులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అండ

- గ్రామ అధ్యక్షులు అరుణ్ కుమార్

నవతెలంగాణ-గండిపేట్



ఉపాధి రంగాల్లో రాణించేందుకు మత్స్యకారులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని మత్స్యకారుల గ్రామ అధ్యక్షులు అరుణ్ కుమార్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ పట్టినాగులపల్లి గ్రామంలోని గౌని చెరువు, ఎర్రకుంట చెరువుల్లో దాదాపు 50 వేల ఉచిత చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుల ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను అందించడం మత్స్యకారులకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మత్స్యకారులు ధర్మపురి, బాలరాజు ,రాజు ,మల్లేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తప్పనిసరిగా మరుగుదొడ్డిని నిర్మించుకోవాలి

- ఎంపీడీఓ నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-యాచారం



విధిగా ప్రతి ఒక్కరూ ఇంటింటికి వ్యక్తిగత మరుగు దొడ్డిని నిర్మించు కోవాలని ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం యాచారం మండలంలో 'అమర శౌచాలయ హమారా సమ్మాన్' కార్యక్రమంలో భాగంగా వరల్డ్ టాయిలెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టాయిలెట్లను వాడుతున్న మహిళను సన్మానించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటించి ఎంపీడీఓ విద్యార్థులతో ముచ్చటించారు. ఇంటిదగ్గర మరుగుదొడ్లను నిర్మించుకునే వారికి ప్రభుత్వం ఆర్థికంగా సహాయం అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో లింగయ్య, టెక్నికల్ ఇంజనీర్ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



నవతెలంగాణ-చౌదాపూర్

మండల కేంద్రంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆమె చేసిన సేవలు ఎనలేవని కొనియాడారు. కార్యక్రమంలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ కమిటీలో వికారాబాద్ జిల్లా వాసులకు చోటు

-జిల్లా శాఖహర్షం

నవతెలంగాణ-వికారాబాద్

ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించిన తెలంగాణ ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ మహా సభలలో భాగంగా జరిగిన రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో వికారాబాద్ జిల్లాకు చెందిన పలువురికి చోటు దక్కడం పట్ల వికారాబాద్ టీయూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎం. గోపాల్, రాష్ట్రఉపాధ్యక్షులుగా ఎం.దేవయ్య, సంయుక్త కార్యదర్శిగా ఎస్.జాంప్లా కార్యదర్శిగా సీహెచ్.శివప్ప, సాంస్కృతిక కమిటీ కోకన్వీనర్ గా వెంకటేష్ ప్రసాద్, ప్రచార కమిటీ కార్యదర్శులుగా రూప్సింగ్, రెడ్యా రాథోడ్ ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రశాఖకు వా రు ధన్యవాదాలు తెలిపారు.

ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటాం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ



నవతెలంగాణ-యాచారం

ప్రతి పార్టీ కార్యకర్తకూ ఎర్రజెండా అండగా ఉంటుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గున్ గల్ గ్రామ సీపీఐ(ఎం)శాఖ మాజీ కార్యదర్శి కామ్రేడ్ రాము రోడ్డు ప్రమాదంలో గాయపడి గ్లోబల్ ఆస్పత్రిలో చికిత్సపొంది ఇంటికొచ్చిన ఆయనను సీపీఐ(ఎం) మండలశాఖ పరామర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాముకు సీపీఐ(ఎం)అన్ని విధాలా అండగా ఉంటుందని ఏ ఆపద వచ్చినా తామున్నామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, ఆలంపల్లి జంగయ్య, చందు నాయక్, మండల కమిటీ సభ్యుడు ఎంజె వినోద్ కుమార్ తదితరులున్నారు.

పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

ఎంపీడీఓ రాజమల్లయ్య



నవతెలంగాణ-మర్పల్లి

సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో రాజ మల్లయ్య మండల విద్యాధికారి అంజియ్యలు సిబ్బందికి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ఎన్యూమనేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను వారు పరిశీలించారు. ఎలాంటి సందేహాలున్నా సంబంధిత అధికారులతో చర్చించి కుటుంబ సభ్యుల ద్వారా సేకరించిన సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్వే అధికారులు సూపరింటెండెంట్ కృష్ణారావు, మర్పల్లి పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి'



నవతెలంగాణ-మంచాల

గ్రామస్తులంతా సుఖ సంతోషాలతో ఉండాలని బండ లేమూర్ మాజీ సర్పంచ్ పాతు లోతు మంగ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బండ లేమూర్ అనుబంధ గ్రామం అజీనా తండాలో తుల్జాభవని అమ్మవారీ పండుగ సందర్భంగా అమ్మ వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ముత్యాల ఐలయ్య, మాజీ సర్పంచ్ జపాల ఈశ్వర్, మాజీ ఉపసర్పంచ్ సపా వట్ కిషన్‌నాయక్, మాజీ వార్డుసభ్యులు జనార్దన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోంగారి మల్లేష్, యూత్ కాంగ్రెస్ మంచాల మండలాధ్యక్షులు విక్రమ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'అన్ని గ్రామాల్లో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తాం'



నవతెలంగాణ-మోమిన్‌పేట

మెగా కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని అమెరికా లేజర్ కంటి ఆస్పత్రి డా ఓబులేష్ అన్నారు. మంగళవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని రామ్నాథ్‌పల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో కంటి పరీక్షల నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. కంటి వైద్యకు సంబంధించి ఆపరేషన్‌కు రూ.45 వేలు అవుతాయని అదే మా ఆస్పత్రిలో రూ.15 వేలతో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైతే ఆపరేషన్ చేయిస్తామన్నారు. ఈ శిబిరంలో 125 మంది కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారని కొందరికి ఐ డ్రాప్స్ ఇచ్చారని తెలిపారు. మల్లారెడ్డిగూడ, రామ్నాథ్‌గూడు పల్లిలలో 2 గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించారని తెలిపారు. మా ఆస్పత్రి ద్వారా మండల పరిధిలోని అన్ని గ్రామాలకూ మెగా వైద్య శిబిరాలను ఏర్పాటుచేసి వైద్యం అందిస్తామన్నారు. ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అమెరికన్ ఐస్ ఆస్పత్రి డాక్టర్ వెంకట్, నవీన్ కుమార్, సందీప్ కుమార్, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, బసవరాజ్, ఆగమయ్య విక్రమ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మండల పరిధిలోని రాంపూర్ తాండా, గురుదోట్ల, నాగారం, మోమిన్ కలన్, తరిగోపుల, గ్రామాలలో పీఏసీఎస్ ధారూర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు, రైతులు, మండల నాయకులతో కలిసి మంగళవారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మాన్ సింగ్ మాజీ జెడ్పిటిసి రాములు, ఏఎంసి వైస్ చైర్మన్ అశోక్,మాజీ సర్పంచులు రాజేందర్ పాండు నాయక్, డైరెక్టర్లు జైపాల్, అంజయ్య, నరసింహారెడ్డి, వాణిశ్రీ, రవీందర్, నాయకులు బాబాకాన్, మల్లా రెడ్డి డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ధారూర్

ప్రభుత్వాస్పత్రిలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- ప్రభుత్వ వసతి గృహాల సందర్శన
- విద్యార్థులకు ప్రత్యేక ఆరోగ్యం క్యాంపులో నిర్వహించాలి





నవతెలంగాణ-నవాబ్‌పేట్

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్, వైద్యాధికారులను ఆదేశించారు. మండల పర్యటనలో భాగంగా మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న పనులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థుల సమస్యలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. గర్భిణుల ప్రసూతి నిమిత్తం వేరే ఆస్పత్రులకు పంపించకుండా స్థానిక ఆస్పత్రిలోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న మరమ్మతులను డిసెంబర్ 25లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులు చేపట్టే క్రమంలో నాణ్యతా లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని 10 రోజుల తర్వాత మళ్లీ ఆస్పత్రిని సందర్శిస్తానని తెలిపారు. జిల్లాలో 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనులు చేపడుతున్నారని మండల ఆస్పత్రిని ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. ప్రభుత్వ వసతి గృహాలను సందర్శిస్తూ విద్యార్థులకు ప్రత్యేక క్యాంపులో నిర్వహించి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజల్లో ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రాథమిక పరీక్షలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి వచ్చిన వృద్ధ మహిళ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాడ్, ఫుడ్ పాయిజన్ వంటి కేసులపై కూడా వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్, ఏఎంసీ తదితర రిజిస్టర్‌లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కస్తూర్బి గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెంటరీ, పాఠశాల గదులను సందర్శించిన క్రమంలో విద్యార్థునుల చదువు, ఆరోగ్యం, కంటి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. పడక గదులు సరిపడ సరిపోవడం లేవని విద్యార్థునులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఏర్పాట్లను చేస్తామని హామీ కలెక్టర్ ఇచ్చారు. డీఎంహెచ్‌ఓ వెంకటరవణ, తహసీల్దార్ జయరాం, ఎంపీడీవో అనురాధ, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రోహిత్‌లు ఉన్నారు.

మర్పల్లి మార్కెట్‌లో భోజన వసతి

- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- మార్కెట్ కమిటీ చైర్మెన్ వై మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-మర్పల్లి

దూరప్రాంతాల నుంచి ధాన్యం కొనుగోలు అమ్మకాలు చేసేందుకు మర్పల్లి మార్కెట్‌కు వచ్చే రైతులు మార్కెట్ కమిటీ తరపున ఏర్పాటు చేసిన భోజన సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ వై.మహేందర్ రెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో రైతుల కోసం భోజన సదుపాయానాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ యాదవ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మార్కెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని సదుపాయాలనూ ఏర్పాటు చేశారన్నారు. మార్కెట్‌కు వచ్చే రైతులందరికీ ప్రతి మంగళవారం భోజన వసతి ఏర్పాటు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి వెంకటరెడ్డి, లక్ష్మయ్య, సహకారసంఘం వైస్ చైర్మెన్ ఫస్సియోద్దీన్, నాయకులు రాచన్న, గోపాల్‌నాయక్, మహేష్, సాయి, మార్కెట్ కమిటీ పాలకవర్గం, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్రూంలు మంజూరు చేయాలి



- సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

నవతెలంగాణ-మహేశ్వరం

అర్హులకు ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్రూంలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం సీపీఐ ఆధ్వర్యంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్రూం ఇవ్వాలని కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మారెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. మహేశ్వరం, కందుకూరు, బాలాపూర్, సరూర్‌నగర్, మండలాల్లో అర్హులైన పేదలను గుర్తించి పాదదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ బి. దత్తు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నరసింహ, మహేశ్వరం మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య, బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రచండ, సరూర్‌నగర్ సహాయ కార్యదర్శి సుధాకర్, మహేశ్వరం మండల సహాయ కార్యదర్శి పి.దేవేంద్ర గౌడ్, నియోజకవర్గ నాయకులు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి

- పీఏసీ ఎస్ చైర్మెన్ దేవరశెట్టి చంద్రశేఖర్



నవతెలంగాణ-కందుకూరు

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయానికి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఎచ్‌డీసీసీ బ్యాంకు డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మెన్ దేవరశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం సన్నరకం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్‌తో పాటు ఏ గ్రేడ్ రకానికి రూ.2,320 అందిస్తున్నారని తెలిపారు. సాధారణ రకానికి రూ.2.300 ఇస్తుందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచి, ఎండబెట్టి, మట్టిపెడ్డలు, చెత్తాచెదారం పంటి పదార్థాలు చేరకుండా జాగ్రత్తలు తీసుకొని, కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. రైతులు తమ ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు, నెంబర్‌తో అనుసంధానం చేసుకున్న తర్వాతే ధాన్యాన్ని కొనుగో లు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ధాన్యం తేమ శాతం 17 శాతం తప్ప కుండా ఉండాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జడ్పీహెచ్ఎస్ సిద్ధులూరులో నమూనా ఎన్నికలు







- పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వినోద్ కుమార్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ మండలం సిద్దులురు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో పాఠశాలలో నమూనా ఎన్నికలు సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు కే. అంజనేయులు, ఎం.మీనాకుమారి ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వినోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో 5 మంది విద్యార్థులు పోటీచేశారు. ఇందులో అంజన్ కుమార్ అనే 10వ తరగతి విద్యార్థి 40 ఓట్లతో విజయం సాధించి పాఠశాల ప్రతినిధిగా అయ్యారు. రవళి అనే 10వ తరగతి విద్యార్థి 30 ఓట్లతో 2వ స్థానంలో నిలిచింది. ఈ ఎన్నికలు పాఠశాలలో నిజమైన ఎన్నికలు తలపించేలా నిర్వహించారని తెలిపారు. వీటిలో ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్, బ్యాలెట్ బాక్సులు వీటన్నింటినీ ఉపయోగించి ఎన్నికలు నిర్వహించారన్నారు. పోలింగ్, కౌంటింగ్ విజయవంతంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం సహకారంతో విద్యార్థులు ఉత్సాహంగా ఈ ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన అంజన్ కుమార్‌కు పాఠశాల ప్రధానోపాధ్యా యులు వినోద్ కుమార్ చేతుల మీదుగా ఎన్నిక ధృవీకరణ పత్రం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రతాప్, బాబురావు, వెంకటేశం, శ్రీదేవి, సంగీత, నాగలత, స్వర్ణలత, రాజు, నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ సేవలు మరువలేనివి

- డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి



నవతెలంగాణ-కుల్కచర్ల

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు మరువలేనివని డీసీసీ ఉపాధ్యక్షులు బోలుసని భీంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, బ్లాక్ బీ అధ్యక్షులు కర్రే భరత్ కుమార్, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఆమె సేవలు కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజిలయ్యగౌడ్, జోగువెంకటయ్యగౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



- డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్

నవతెలంగాణ-పరిగి

బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి ఇందిరా గాంధీ ఎంతో కృషి చేసిందని డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ అన్నారు. మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలోశ్రీమతి ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకలు పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంద్ర గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,బ్లాక్ వన్ అధ్యక్షులు పార్థసారథి పంతులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా ఎన్నికై ఉక్కు మహిళగా పేరుగాంచారని కొనియాడారు. ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువలేను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి పట్టణ అధ్యక్షులు పరశురాం రెడ్డి,కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, ఘనముని శ్రీనివాస్, శివకుమార్, ఎర్రగడ్డ పల్లి జగన్, షాయద్, షోయబ్, ఇజాజ్, రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నార్ మార్క్స్ డైరెక్టర్ నరసింహారెడ్డి, బుర్కాని బాలు, అనంతరెడ్డి, భాస్కర్ రెడ్డి, ఎర్రగడ్డ పల్లి ఆనంద్, తౌర్య నాయక్, అందె విజయకుమార్, పార్వతి రెడ్డి, అయూబ్, నసీముద్దీన్, మహేష్, సుల్తాన్, అజ్మీర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలి

- మండల విద్యాదికారి రాందాస్
- మహాత్మ జ్యోతి రావు పులే హాస్టల్‌ను సందర్శించిన ఎంఈఓ



నవతెలంగాణ-మంచాల

పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని మండల విద్యాధికారి రాందాస్ అన్నారు.మంగళ వారం మండల పరిధిలోని నోముల గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతి రావు పులే హాస్టల్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, చలి, వర్ష కాలాల్లో పొడి దుస్తులు ధరించే విధంగా చూడాలన్నారు, ఎఎన్‌ఎం విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థులకు వేడితో కూడిన పదార్థాలు ఇవ్వాలని, తాగడానికి వేడి నీరు ఇవ్వాలని, హ్యాండ్ వాష్‌కు సోప్ ఏర్పాటు చేయాలన్నారు. వంట పాత్రలు శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, సీఆర్‌పీ కాంటెకార్ జగదీష్ తదితరులు ఉన్నారు.

సమగ్ర సర్వే పరిశీలన

- ఇంటి యజమానులు సర్వేకు సహకరించాలి
- ఎంపీడీఓ మహేష్‌బాబు



నవతెలంగాణ-దోమ

దోమ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న 9వ బ్లాక్‌లలో సర్వే కార్యక్రమాన్ని పరిశీలించడం, రెండు రోజులలో మీకు కేటాయించిన ఇండ్లను సర్వే చేసి ఆ ఫారాలను మండల పరిషత్ కార్యాలయంలో డాటా ఎంట్రీ నిమిత్తం సంబంధిత సూపర్‌వైజర్లకు అందజేయాలని ప్రతీ ఒక్క ఎన్యూమనేటర్లకు ఆదేశించారని ఎంపీడీఓ మహేష్ బాబు తెలిపారు. మండల పరిధిలోని ప్రతీ గ్రామంలోని ప్రజలు, ఇంటి యజమానులకు ఈ రెండు రోజులలో ఇంటి దగ్గర ఉండి సర్వే కార్యక్రమానికి సహకరించాలని కోరారు. సర్వే కార్యక్రమంలో ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా పూర్తి చేసి సూపర్‌వైజర్ల ద్వారా మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ సోమలింగం, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, కారోబార్ తిరుపతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



నవతెలంగాణ-మర్పల్లి

భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మండల పరిధిలోని కోట్‌మర్పల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు ఆమె ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గరీబి హటావో నినాదంతో పేదరిక నిర్మూలన కోసం దేశాభివృద్ధికి బాటలు వేసింది ఇందిరా గాంధీ అన్నారు. కార్య క్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ డి. కృష్ణారెడ్డి, శివరెడ్డి, నరసింహారెడ్డి, గున్నాల మల్లారెడ్డి, ఎస్. కృష్ణారెడ్డి, లక్ష్మికాంత్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగిప్రభు, అనీఫ్, మోరంగపల్లి మైను, ఆజం, బీసీ నాయకులు చిట్టెంపల్లి విట్టల్, అశోక్, కృష్ణయ్యగౌడ్, నాగేష్, ఆనంతి, బాబు, చంటి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులున్నారు.



మండల పరిధిలోని బుద్లాపూర్ గ్రామం నుండి హుస్సేన్ నాయక్ తాండ వరకు రూ.94.50లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి డీసీసీ అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ

పుట్టిన రోజున.. వినూత్నంగా



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల గ్రామానికి చెందిన యువకుడు అవుసుల ప్రవీణ్ చారి తన పుట్టినరోజు సందర్భంగా సొంత డబ్బులతో చేవెళ్ల నుంచి మిర్జాగూడ గేటు వరకు బీజాపూర్ రహదారిపై ప్రమాదకరంగా మారిన గుంతలను రీబీటీ, కాంక్రీటుతో పూడ్చివేయించారు. ఈ గుంతల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో 'తన మనసును కలచి వేసిందనీ, అందుకే బాధ్యతగా ఈ చిరు కార్యక్రమాన్ని చేపట్టినట్టు అవుసుల ప్రవీణ్‌చారి తెలిపారు. మంగళవారం రోడ్డు మరమ్మతుల పనులు చేపట్టిన ప్రవీణ్ చారిని చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశంతో పాటు పోలీసులు, ప్రయాణికులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

హైతాబాద్‌లో ఘనంగా బీరప్ప బోనాలు



నవతెలంగాణ-షాబాద్

హైతాబాద్‌లో బీరప్ప బోనాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతు రాజుల నృత్యాలు, శివసత్తుల విన్యాసం నడుమ మహిళలు బోనాలతో ఊరేగింపుగా మల్లన్న ఆలయానికి వెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సూద యాదయ్య, చంద్రశేఖర్, శేఖర్, రాజుగౌడ్, ఆంజనేయులు, నర్సింలు, అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శించడానికి వెళ్లిన నాయకులను అరెస్ట్ చేయడం విడ్డూరం

- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీను నాయక్



నవతెలంగాణ-షాద్‌నగర్

లగచర్ల బాధితులను పరామర్శించడానికి వెళ్లిన నాయకులను అరెస్ట్ చేయడం విడ్డూరమని, అరెస్టు చేసిన ప్రజా సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనునాయక్ అన్నారు. మంగళవారం లగచర్ల బాధిత కుటుంబాలను, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్‌రాములు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ ధర్మనాయక్ ఆర్. శ్రీరామ్ నాయక్‌ల రాష్ట్ర బృందం పరమర్శించడానికి వెళ్లుతుండగా, వారిని టెక్కిమెట్లలో పోలీసులు అరెస్టు చేయడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వం భూ సేకరణ విధానం మార్పు చేయాలని డిమాండ్ చేశారు. 2013 భూ సేకరణ చట్టంలో వ్యవసాయ కార్మికులు, ప్రజలు నిర్వాసితులే అని పార్లమెంటు చేసిన చట్టం స్పష్టం చేసిందని అన్నారు. ఫార్మా కంపెనీలు భూ సేకరణలో ఆ ప్రాంత ప్రజల అభిప్రాయమే అతి ముఖ్యమైన విషయమని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన దగ్గర నుంచి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారం బలవంతం భూ సేకరణ చేస్తూ, గ్రామ సభలు, ప్రజా అభిప్రాయం సభలు పేరుకు మాత్రమే నిర్వహించి ప్రజల అభ్యంతరాలు పక్కన పెడుతున్నారని వివరించారు. లగచర్ల ఘటన ఆధారంగా రైతులపై తప్పుడు కేసులు నమోదు చేసి, ఉద్యమం నీరుగార్చే ప్రయత్నాలు మానుకోవాలని కోరారు. రైతులు, రైతు సంఘాలు, రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి సమగ్ర భూ సేకరణ విధానం రూపొందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఇన్‌చార్జి ఆకాష్ నాయక్



నవతెలంగాణ-షాద్‌నగర్

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఇన్‌చార్జి ఆకాష్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దసరా తర్వాత డిగ్రీ కళాశాలలు నాలుగు రోజులు బంద్ చేస్తే, వారం రోజులలో ఫీజు బకాయిలు విడుదల చేస్తామని హామీలిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి విడుదల చేయకపోవడం బాధాకర మన్నారు. దీంతో రేపటి నుంచి మళ్ళీ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు బంద్ నిర్వహించి, పరీక్షలు బహిష్కరిస్తామని ప్రకటించడంతో దీని ప్రభావం విద్యార్థుల విద్యాసంవత్సర భవిష్యత్‌పై పడుతోందన్నారు. యూనివర్సిటీల్లో సెమిస్టర్ పరీక్షల నిర్వహణ ఒకటి రెండు రోజుల్లో జరుగను న్నాయనీ, కొన్ని యూనివర్సిటీలో పరీక్షా ఫీజుల తేదీలు రావడంతో, ఇప్పుడు బంద్ చేస్తే విద్యార్థులు చాలా నష్టపోతారని వివరించారు. ప్రభుత్వం ఫీజు బకాయిల పట్ల మొండి నిర్లక్ష్యాన్ని వీడి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి వ్యక్తి మృతి



మొండియాగు అశోక్ (ఫైల్ ఫొటో)

నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మొండియాగు మంజుల అశోక్ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందాడు. 13వ తేదీన మొయినాబాద్ మండలంలోని నక్కలపల్లి గ్రామానికి బంధువుల వద్దకు వెళ్లి, తిరిగి యాక్టివా హెూండాపై భార్యాభర్తలు వస్తుండగా చేవెళ్ల మండల కేంద్రంలోని పరా కాలేజీ వద్ద టూరిస్ట్ వ్యాన్ వెనుక నుంచి ఢీకొట్టడంతో భార్య అక్కడికక్కడే మృతి చెందిగా, భర్త అశోక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. కాగా భర్తకు తీవ్ర గాయాలు కావడంతో నగరంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందాడు. మృతునికి కొడుకు, కోడలు ఉన్నారు.

మాలమహానాడు కొందుర్గు మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కొందుర్గు

మాల మహానాడు నూతన కొందుర్గు మండల కమిటీని మంగళవారం షాద్‌నగర్ మాల మహానాడు స్టీరింగ్ కమిటీ అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఈ కమిటీ అధ్యక్షులుగా తంగెళ్లపల్లి గ్రామానికి చెందిన బ్యాగారి ప్రవీణ్ కుమార్‌ను, ఉపాధ్యక్షులుగా బ్యాగారి రాజు, టేకులపల్లి రాజు, శివకుమార్, నర్సింలు లను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పంబళ్ల రవీందర్, ఉపకార్యదర్శిగా ఎడ్ల రవి, మక్తల చెన్నయ్య మాన్యా కుమార్‌లను ఎన్నుకున్నారు. అదేవిధంగా కోశాధికారిగా బ్యాగారి రాజు, ఎం చెన్నాయ్య, కమిటీ కార్యవర్గ సభ్యులుగా బుట్ట బలరాజ్, కబీర్ కృష్ణ, బ్యాగారి వీరేశ్, కబీర్ రాజు, బ్యాగారి భాస్కర్, బి.చెన్నయ్య వి. అంజయ్య, బ్యాగారి రమేశ్, బుట్ట నగేశ్, తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు షాద్ నగర్ కన్వీనర్ డాక్టర్ బుచ్చన్న, కో-కన్వీనర్ ఎదిర రామకృష్ణ, సలహాదారులు రామ్మూర్తి, మాలమహానాడు తాలుక నాయకులు మాహేందర్, మహేశ్, పాల్గొన్నారు.

సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

- సేవాదళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కానుగుల దశరథం



నవతెలంగాణ-ఆమనగల్లు

నేడు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించే కాంగ్రెస్ సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సేవాదళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కానుగుల దశరథం అన్నారు. మంగళవారం ఆమనగల్లు పట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన గాంధీభవన్‌లో నిర్వహించే సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలలో సేవాదళ్ సభ్యులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని , విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

25న బీసీల సమరభేరిని విజయవంతం చేయాలి

- జాతీయ స్థాయిలో కులగణన చేపట్టాలి
- బీసీల రాజ్యాధికారం కోసం ఉద్యమిద్దాం
- బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి
- బీసీల సమరభేరి వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తాండూరు

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏండ్లు గడుస్తున్నా బీసీలకు రాజ్యాధికారంలో పూర్తిస్థాయి వాటా దక్కలేదని బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు తాండూరు నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి అన్నారు. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న హైదరాబాద్ రవీంద్ర భారతిలో బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో 'బీసీల సమరభేరి కార్యక్రమం' నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. మంగళవారం తాండూరు పట్టణంలో హెూటల్ హిమాలయ ఇన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో బీసీల సమరభేరి వాల్‌పోస్టర్‌ను వివిధ కులసంఘాల, నాయకులు, బీసీ సంఘం నాయకులు, బీసీ మహిళా సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 ఏండ్లుగా ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో బీసీలు అనేక ఉద్యమాలు చేపట్టి, ఎన్నో విజయాలు సాధించారని తెలిపారు. ఇప్పుడు మిగిలింది ఒక్క బీసీల రాజ్యాధికారమేనని బీసీలంతా పార్టీలకు అతీతంగా ఏకమై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 25న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించే బీసీల సమరభరికి వికారాబాద్ జిల్లా నుంచి బీసీలందరూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సయ్యద్ శుకూర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జి బస్వరాజ్ తాండూర్ మండల అధ్యక్షులు బసంత్‌కుమార్, యాలాల మండల అధ్యక్షులు లక్ష్మణ్‌చారి, బషీరాబాద్ మండల అధ్యక్షులు నరేందర్, పెద్దేముల మండల అధ్యక్షులు శ్రవణ్ కుమార్, టైలర్ రమేష్, రాము, ముదిరాజ్ మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు కొండాపూర్ అనిత, అంతారం అనిత, తస్లీన్ బేగం, తాండ్ర నరేష్, పరమేష్, జంటపల్లి వెంకట్, శివకుమార్, నర్సింలు, రమేష్, ఆరేకటిక సమాజం నాయకులు సురేష్, టీఆర్ఎస్వీ నాయకులు దత్తు, రాజక సంఘం అధ్యక్షుడు గోపాల్, పాల్గొన్నారు.





భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ

- ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-షాద్‌నగర్

భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ 15వ జయంతి వేడుకలు షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కుంకొల్ల చెన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళ్లులర్పించారు. అదేవిధంగా పట్టణంలోని కేశంపేట చౌరస్తా వద్ద ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1966లో మొదటిసారి ప్రధాన మంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించి దేశ మొదటి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ అగ్గనూర్ విశ్వం, బాబర్ ఖాన్, పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, జంగ నర్సింహులు, కృష్ణారెడ్డి, బాలరాజుగౌడ్, ఇబ్రహీం, దంగు శ్రీను యాదవ్, సర్వర్ పాషా, మురళి మోహన్‌అప్పి, జాంగారి రవి, ఎలికట్ట శ్రీశైలం, కమ్మదనం నవీన్, లింగారెడ్డిగూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



నవతెలంగాణ-చేవెళ్ల

డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని అన్ని ప్రయివేట్ స్కూల్ బస్సు డ్రైవర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ప్రమాదబీమా రూ.25 లక్షలు ఇవ్వాలన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని పాఠశాలలో కార్మిక చట్టాలకు విరుద్ధంగా డ్రైవర్లకు వేతనాలు చెల్లిస్తున్నారనీ, కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. అనంతరం నూతన చేవెళ్ల మండల బస్సు డ్రైవర్స్ యూనియన్ ఎన్నుకున్నారు. చేవెళ్ల మండల స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షు లుగా కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి అజీమ్, కోశాధికారిగా శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా సురేష్, వెంకటయ్య, కుమార్, సహాయ కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, బాలస్వామి, ఆశప్ప, సలహాదారులు ఆసిఫ్, డ్రైవర్లు, ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల డ్రైవర్ యూనియన్ నాయకులు శివ, శ్రీశైలం, రంజిత్ కుమార్, రామచంద్రయ్య, దశావత్ రెడ్డి పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం

- సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి



నవతెలంగాణ-కేశంపేట

ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సరైన న్యాయం జరిగిందని కేశంపేట మండలం సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ 107వ జయంతి సందర్భంగా బీస కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలోనే బడుగు, బలహీన వర్గాల సొంతింటి కల నెరవేరిందన్నారు. దేశంలో ఉన్న అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, ఓబీసీ సెల్ అధ్యక్షులు రావుల పెంటయ్య, నాయకులు విజయ రెడ్డి, ఎన్నం శ్రీకాంత్ రెడ్డి, తుమ్మల గోపాల్ ముదిరాజ్, తైద పర్వతాలు, కొట్టం నరేందర్ రెడ్డి, తుక్కుగూడెం ఆనంద్ రెడ్డి, ఎదిరే నాగేశ్వర్, తలసాని పవన్ కుమార్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, రమేష్, మంచె వెంకటయ్య, ఆంజనేయులు, తార్యా నాయక్, ప్రకాష్ చారి, శ్రీను యాదవ్, యాదగిరి, అశోక్, శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీశైలంగౌడ్, ఖాజా పాషా, జంగయ్య, అంజనాద్రి ముదిరాజ్ పాల్గొన్నారు.

ప్రజా సేవకే.. జీవితాన్ని అంకితం చేసిన మాతృమూర్తి

- టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్
- కడ్తాల్‌లో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-ఆమనగల్లు

భారత తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మాతమూర్తి టీపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి, దివంగత ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సమీపంలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ హాజరై, మాట్లాడారు. నిస్వార్థ రాజకీయ నాయకులలో ఇందిరా గాంధీ అగ్రగణ్యురాలని గుర్తు కొనియాడారు. బ్యాంకులను జాతీయం చేయడంతో పాటు, గరీబీ హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారని ఆయన చెప్పుకొచ్చారు. హరిత విప్లవం, 20 సూత్రాల పథకంతో ఆర్థిక లోటు నిర్మూలన, అణు ప్రయోగం తదితర విప్లవాత్మక నిర్ణయాలతో భారత దేశాన్ని శక్తివంతమైన దేశంగా రూపొందించి శత్రు దేశాలకు సవాళ్లు విసిరారని ఆయన గుర్తు చేశారు. ఖానా, కపడా ఔర్ మకాన్ అనే నినాదంతో దేశ ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఆమె ఎన్నో కార్యక్రమాలను రూపొందించి, వాటిని అమలు చేశారని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, రాష్ట్ర గిరిజన సేవా సంఘం అధ్యక్షులు వాంక్డావత్ హన్మానాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, జాంగిర్ బాబా, రామునాయక్, సత్యం, లక్ష్మణ్ నాయక్, కిషన్ నాయక్, రామకృష్ణ, జహంగీర్ అలీ, మల్లేష్, భిక్షపతి, ఎఖ్బాల్ పాషా, యూసుఫ్, యాదయ్య, తులసిరాం, మల్లయ్య, శ్రీనివాస్, బుచ్చయ్య, రాజేందర్, భాను కిరణ్, షాబుద్దీన్, అజ్గర్ అలీ, చెన్నయ్య, శ్రీకాంత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి



నవతెలంగాణ-చేవెళ్ల

సేంద్రియ ఎరువుల వాడకంతో అధిక దిగుబడి పొందవచ్చని డీఏవో నరసింహారావు అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో వరి కొయ్యలు కాల్చడం వల్ల కలిగే నష్టాలను, కుళ్లింప చేయడం వలన ఉపయోగాలను వరి కొయ్యలు అనే అంశాలపై అవగాహనా కార్యక్రమం, చేవెళ్ల రైతు వేదికలో దృశ్య మాధ్యమం ద్వారా వీక్షించడానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి హజరయ్యారు. వేస్ట్ డీకంపోజర్ మిశ్రమాన్ని తయారు చేసి దీనిని వరి కోసిన తర్వాత గడ్డిమీద స్ప్రే చేసినట్లయితే కుళ్లి పోతుందన్నారు. గడ్డి కాల్చడం ద్వారా సల్ఫర్ డైఆక్సైడ్ విడుదలై, వాతావరణ కాలుష్యం ఏర్పడి, భూమి సారాన్ని కోల్పోతుందన్నారు. ఇప్పటికైనా రైతు సోదరులు భూమి సాంద్రతను కాపాండే సెంద్రియ పద్ధతులను అనుసరించాలని తెలిపారు. పత్తి రైతు సోదరులు చలికాలంలో పత్తి తేమ ఎక్కువగా ఉంటుందనీ, దానిని అరబెట్టుకుని, 8-12 శాతం తేమ ఉండేలా చూసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సురేష్ బాబు, చేవెళ్ల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి కౌన్సిలర్ పార్శీ రాధబాలకృష్ణ దంపతులకు మాజీ మంత్రి పరామర్శ





నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్ పార్సి రాధ బాలకృష్ణ ఇంట్లో ఆదివారం రాత్రి చోరీ జరిగిన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి , మహేశ్వరం నియోజక వర్గం ఎమ్మెల్యే సబితాఇందిరారెడ్డి సరాసరి ఢిల్లీ నుంచి నేరుగా రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంభ సభ్యులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆదివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఇంట్లో కూతురి పెండ్లి సందర్భంగా మెహందీ ఫంక్షన్ అనంతరం బంగారం పెట్టడానికి వెళ్లగా అందులో ఉన్న సుమారు రెండు కిలోల బంగారం, 80 తులాలు వెండి ఆభరణాలు, రెండున్నర లక్షల రూపాయల నగదు చోరీకి గురైందని రాధబాలకృష్ణలు సబితా ఇంద్రారెడ్డికి వివరించారు. హడావుడిలో 133 తులాలు, మొత్తం రెండు కిలోల బంగారం అపహరణకు గురైందని తెలిపారు. వారి నుంచి వివరాలు పూర్తిగా తెలుసుకుని డీసీపీ శ్రీనివాస్‌తో సబితా ఇంద్రారెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. ఈ చోరీని ప్రత్యేక కేసుగా పరిగణించి, బాధితులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. బాలకృష్ణ కుటుంబం ఈ ఘటనతో పూర్తి దుఃఖంలో మునిగిందనీ, పెండ్లి సమయంలో జరిగిన చోరీతో సర్వత్రా ఆందోళన నెలకొందన్నారు. ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి కేసును ఛేదించాలని సూచించారు. పార్శీ రాధబాలకృష్ణ కుటుంబీకులకు ధైర్యం చెప్పి, పెండ్లి కూతురుతో సహ బాలక్రిష్ణ తల్లిదండ్రులు పార్శీ సుదర్శన్ దంపతులను సబితమ్మ ఓదార్చారు. పెండ్లి వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని సబితమ్మ సూచించారు. పరమార్శించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గండిచర్ల గోవర్ధన్‌రెడ్డి, శంకర్‌పల్లి పీఏ సీఎస్ చైర్మెన్ శశిధర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మెన్ బి.వెంకట్ రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీలు కె. నారాయణ, మానిక్‌రెడ్డి, విట్టలయ్య, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ కుమార్, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

- నగర అధ్యక్షులు యాదయ్య, శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్య ప్రకాష్



నవతెలంగాణ-షాబాద్

ఝాన్సీ లక్ష్మీబాయి అందరూ ఆదర్శంగా తీసుకోవాలని నగర అధ్యక్షులు యాదయ్య, శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్య ప్రకాష్ అన్నారు. మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ షాబాద్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ శక్తి దివాస్ ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని గద్వాల నగర కార్యదర్శి సోదరి పద్మశ్రీ తో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్య సమరంలో ఝాన్సీ లక్ష్మీబాయి చేసిన పోరాటాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, నగర కార్యదర్శి మధు, కిరణ్, భవదీష్, ప్రేమ్ కుమార్, సాయి కిరణ్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

కల్లులో నిషేధిత మత్తు పదార్థాలు కలుపొద్దు

నవతెలంగాణ- చేవెళ్ల

కల్లులో నిషేధిత మత్తు పదార్థాలు కలప కూడదని, అలా కలిపిన వారిపై చర్యలు తీసుకుంటామని చేవెళ్ల ఎక్సైజ్ సీఐ శ్రీలత అన్నారు. మంగళవారం డిప్యూటీ కమిషనర్ రంగారెడ్డి జిల్లా డీపీఈవో శంషాబాద్ అధికారుల ఆదేశానుసారం మంగళవారం చేవెళ్ల ఎక్సైజ్ శాఖ పరిధిలోని ఖానాపూర్, అంతారం, కౌకుంట్ల, దామర గిద్ద, గొల్లపల్లి, ఇబ్రహీంపల్లి తదితర గ్రామాలలో కల్లు దుకాణాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా శాంపుల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపించినట్టు తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలను కల్లులో కలపకుండా నిఘా ఉంచమన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన కల్లు దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తప్పవని దుకాణా దారులను హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ ఖాజా మోహినుద్దీన్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్టీసీ కార్మికుల సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి



నవతెలంగాణ-ఆమనగల్లు

ఆర్టీసీ కార్మికుల సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని సీఐటీయూ ఆమనగల్లు ఏరియా కన్వీనర్ జే.పెంటయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఆమనగల్లు బస్టాండ్ లో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో కలిసి ఆర్టీసీ కార్మికుల సంఘాలపై అంక్షలు ఎత్తివేయాలని రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంఘాల భాగస్వామ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్ట్ ను ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ నిర్వాహణలో కార్మిక సంఘాలకు అవకాశం కల్పించాలని, ఆర్టీసీ కార్మికులపై వేధింపులు అరికట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి దాతలు విరాళం



నవతెలంగాణ-కొందుర్గు

కొందుర్గు మండల కేంద్రంలో ఉమా మహేశ్వర ఆలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న అభయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ శంకర్ తనవంతుగా రూ.20 వేలు దేవాలయ నిర్మాణ కర్త కందుకముల లక్ష్మయ్య గౌడ్‌కు మంగళవారం అందజేశారు. ఆలయ నిర్మాణానికి తన వంతుగా విరాళాలు అందించిన బోయశంకర్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమములో యాదగిరి,బి. వీరేందర్, లొద్దిల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి..

● చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



నవతెలంగాణ-చేవెళ్ల

భారత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో ఆయన నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, పీఏ సీఎస్ చైర్మెన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శైలజ ఆగిరెడ్డి, మధు సుదన్‌గుప్తా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాములు, డైరెక్టర్ నరేందర్, సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మల్కాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



నవతెలంగాణ-ఆమనగల్లు

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లమల్ల జగన్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బస్టాండ్ సమీపంలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ దేశ అభివద్ధికి ఇందిరా గాంధీ సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. దేశ ప్రజలకు విద్య వైద్యం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేశారని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిత విజయ్, నాయకులు ఖలీల్, కష్నా నాయక్, అబ్దుల్ ఖాదర్, అప్పం శ్రీను, వస్పుల శ్రీశైలం, కానుగుల దశరథం, షర్ఫుద్దీన్, ఖాదర్, అప్పం శ్రీను, సురేష్, ఫరీద్, మహేష్, శేఖర్ గౌడ్, వస్పుల శ్రీకాంత్, కుమార్ గౌడ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలలో చిలుకూరు గురుకులాల విద్యార్థుల ప్రతిభ

● చిలుకూరు పేరెంట్స్ కమిటీ చైర్మెన్ బేగరి రాజు



నవతెలంగాణ-మొయినాబాద్

మొయినాబాద్ మండల పరిధిలో చిలుకూరు గ్రామం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల శివారెడ్డి పేట్, వికారాబాద్ జిల్లా టెన్త్ జోనల్ స్థాయి స్పోర్ట్స్ నిర్వహించనున్నట్టు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శౌరిరాజు, చిలుకూరు పేరెంట్స్ కమిటీ చైర్మెన్ బేగరి రాజు అన్నారు. మంగళవారం మొయినాబాద్ మండల పరిధిలో చిలుకూరు గ్రామం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల శివారెడ్డి పేట్ వికారాబాద్ జిల్లా టెన్త్ జోనల్ స్థాయి స్పోర్ట్స్ నిర్వహించారు. ఈ క్రీడల్లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల చిలుకూరు విద్యార్థులు అండర్ 14 విభాగంలో క్యారమ్స్ మొదటి స్థానం, అండర్ 17 విభాగంలో ద్వితీయ స్థానం, చెస్ ప్రథమ స్థానం, టెన్నికాయిట్ ప్రథమ స్థానం అండర్ 19 విభాగంలో టెన్నికాయిట్ ప్రథమ స్థానం, ఫుట్ బాల్ ద్వితీయ స్థానం, వంద మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం, హై జంప్‌లో ద్వితీయ స్థానం, 200 మీటర్లలో ద్వితీయ స్థానం సాధించి 1500 మీటర్లలో ద్వితీయ స్థానం, 4ఞ100 మీటర్స్ రిలే లో ద్వితీయ స్థానంలో డిస్కస్‌తో ద్వితీయ స్థానం సాధించి, చిలుకూరు గురుకుల పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను అభినందించారు. గెలుపొందిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే విజ్ఞానవంతులుగా ఎదుగుతారని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక దృఢ త్వానికి దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దామోదర్ గౌడ్, పీడీ ఆదిబాబు, పీఈటీ గురవయ్య, క్రికెట్ కోచ్ విష్ణు కాంత్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పండారి, సునీత లక్ష్మణరావు, రమేష్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయనీలు, విద్యార్థులు తదితరులున్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



నవతెలంగాణ-శంకర్‌పల్లి

గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన ఘటన మంగళవారం జన్వాడ గ్రామ పరిధిలో జరిగింది. మోకిలా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోకీలా పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి ఈనెల 11న మోకీలా పోలీస్ స్టేషన్ సిబ్బంది జన్వాడ గ్రామ పరిధిలో పాట్రోలింగ్ పోలీసులు విధులు నిర్వహిస్తుండగా ఇంద్రారెడ్డి నగర్‌కు వెళ్లే రోడ్డు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి స్పృహ తప్పి పడి ఉండటాన్ని గమనించారు. చుట్టూ పక్కల వారిని విచారించినా, సమాధానం ఇవ్వక పోవడంతో చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికిలో చేర్పించారు. అతను చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి, మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ సమాచారం తెలుసుకున్న మోకీలా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈ గుర్తు తెలియని వ్యక్తి (30-35) ఉండవచ్చునని తెలిపారు. ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తిస్తే, వెంటనే మోకీల పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

● రైతుల దగ్గరకు వెళ్తుంటే అరెస్టులు చేయడం దారుణం

● తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్, ప్రధాన కార్యదర్శి రామ్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్ రాములు



నవతెలంగాణ-కొడంగల్

రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్, ప్రధాన కార్యదర్శి రామ్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్ రాములు అన్నారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండల పరిధిలోని లగచర్ల, హక్కింపేట్, పోలేపల్లి, రోటి బండతాండ, పులి కుంటతండా గ్రామాలలో ఫార్మా రైతులను పరామర్శించేందుకు వెళ్తున్న నాయకులను పోలీసులు తుంకిమెట్ల చౌరస్తా వద్ద భారీకేడ్లు వేసి అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, ప్రజాసంఘాల నాయకుల మధ్య తోపులాట జరిగింది. ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేసి బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గర ఉన్న సీలింగ్ భూములతో ఫార్మా కంపెనీ కైనా ఇతర అభివద్ధి పనులకైనా వాడుకోవాలనుకుంటే నగరం నడిబొడ్డున భూమి చూయిస్తామన్నారు. అభివద్ధి పేరుతో ఫార్మా కంపెనీకి 300 ఎకరాలు దళితుల, గిరిజనుల, బలహీనవర్గాల భూములు ప్రభుత్వం తీసు కోవడంతో ఇక్కడి రైతులు నిర్వాసితులుగా మారుతు న్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు కూడా మనుగడ సాగించలేదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అఖిలపక్ష నాయకులు, ప్రజా సంఘాల నాయ కులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. లగచర్ల అధికారులపై దాడి ఘటన పూర్తి బాధ్యత పోలీసులదే అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియంత పాలన పోయిందని ప్రజా పాలన వచ్చిందని చెబుతున్న రేవంత్‌రెడ్డి లగచర్ల బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న వారిని అరెస్టు చేయడాన్ని ఏమంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి రాజకీయ విభేదాలు ఉంటే లగచర్ల రైతుల సమస్యను ముందు పెట్టుకుని రాజకీయ కక్ష సాధింపులు చేయడం తగదన్నారు. రైతులను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. శోభన్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహిపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బుగ్గప్ప, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు జటావత్ శ్రీనివాస్ నాయక్, సీఐటీయూ ఉపాధ్యక్షుడు చంద్రయ్య, శ్రీనివాస్, సత్తయ్య, రఘురాం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మారెడ్డి గూడల వైద్య శిబిరం

నవతెలంగాణ-షాబాద్



వెల్నస్ ఫౌండేషన్, ఏబీవీ ఆస్పత్రుల ఆధ్వర్యంలో మంగళవారం తిమ్మారెడ్డిగూడలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 120మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెల్నస్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, శిరీష, రమేష్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేద్దాం



● ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు పల్లాటి సురేందర్

నవతెలంగాణ-కేశంపేట

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కలిసి కట్టుగా కృషి చేద్దామని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు పల్లాటి సురేందర్ అన్నారు. మంగళవారం పల్లాటి సురేందర్, షాద్‌నగర్ తాలూకా అధ్యక్షులు పంది వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో కేశంపేట మండల కేంద్రం లోని బీఎస్ వై ఫంక్షన్ హాల్ ఆవరణలో తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా లాలమోని చంద్రయ్య ముదిరాజ్, అధ్యక్షుడుగా పోచారం జగన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా యాదగిరి, ఎండీ నసీరుద్దీన్ లు, ప్రధాన కార్యదర్శిగా నక్క చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శులుగా పిప్పళ్ళ శేఖర్, మంద జంగయ్య, కోశాధికారిగా కందాడ లక్ష్మయ్య, సోషల్ మీడియా కన్వీనర్‌గా వి.మనోహర్, కార్యదర్శులుగా బోడ జంగయ్య, పోలెపోగు మురళీమోహన్, భాస్కర్ జైపాల్ రెడ్డి, కంచుకోట దశరథంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సురేందర్, వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి.ఇండ్ల స్థలాలను కేటాయించి వారికి ఇండ్లను నిర్మించాలని తెలిపారు. వారికి గౌరవేతనం అందించి, కార్పొరేట్ ఆస్పత్రులలో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, దిలీప్, ఆర్ల యాదయ్య, సురేష్ రెడ్డి, దశరథం, శేఖర్, జంగయ్య, చంద్రశేఖర్, లక్ష్మయ్య, కుర్వగూడెం నరసింహ, బిక్షపతి, భాస్కర్, చంద్రశేఖర్, యాదగిరి పాల్గొన్నారు.



ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీఓ కుసుమ మాధురి ఆధ్వర్యంలో పురుషుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం అధికారుల బృందంతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు కేక్ కట్ చేశారు. కార్య క్రమంలో మండల పరిషత్ కార్యా లయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఆమన్‌గల్లు

' రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన'

నవతెలంగాణ-చేవెళ్ల



చేవెళ్లలో నూతనంగా నిర్మిస్తున్న విలేజ్ సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఎమ్మెల్యే కాలె యాదయ్య పరిశీలించారు. హైదరాబాద్ - బీజాపూర్ నేషనల్ హైవే బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ముఖ్యంగా దీర్ఘకాల సమస్యగా ఉన్న చేవెళ్ల బస్ స్టాప్ నుంచి రచ్చబండ వరకూ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శైలజ ఆగిరెడ్డి, మధుసూదన్‌గుప్తా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాములు, డైరెక్టర్ నరేందర్, సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ గంగి యాదయ్య, పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మల్కాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చాన్ పాషా లక్ష్మి నారాయణ నాయకులు, పాల్గొన్నారు.

లగచర్ల ఫార్మా భూ బాధితులకు అండగా ఉంటాం

● రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్



నవతెలంగాణ-కొడంగల్

లగచర్ల ఫార్మా భూబాధితులకు అండగా ఉంటామని రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం కోడంగల్ నియోజక వర్గంలోని దుద్యాల్ మండలంలోని లగచర్ల, రోటి బండతండా, పులిచర్ల తండా తదితర గ్రామాల్లో ఫార్మా కంపెనీ భూమి కోల్పోతున్న రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పశం పద్మ, అధ్యక్షులు భాగం హనుమంతరావు, వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ , అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం వెంకటేష్, లగచర్ల తదితర గ్రామాల భూమి కోల్పోతున్న రైతులకు బాసటగా అండగా తమ సంఘం అండగా నిలబడు తుం దని స్పష్టం చేశారు. అనంతరం సురేష్ కుమార్ మాట్లాడుతూ ఎనిమిది నెలలుగా కోడంగల్ నియోజక వర్గంలోని పలు మండలాలలో బడుగు, బలహీన నిరుపేద, మధ్యతరగతి వర్గాల రైతుల భూములను మాత్రమే టార్గెట్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 రోజుల క్రితం లగచర్ల దుద్యాల గ్రామంలో దుద్యాల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్‌పై రైతులు దాడి చేశారని అదే సమయంలో పోలీసులు లాఠీచార్జి చేయడం జరిగిందనీ, ఇదంతా పోలీసులకు ప్రభుత్వానికి తెలిసి కూడా కలెక్టర్, తదితర అధికారులు వచ్చినప్పుడు పోలీసులు బందోబస్తు ఎందుకు నిర్వహించలేదన్నారు.ఇప్పటికైనా రైతులపై పెట్టిన కేసులు కొట్టివేయాలని భేషరత్తుగా రైతులకు క్షమాపణలు చెప్పి జైలు నుంచి విడిపించి, గ్రామాలలో పోలీస్ పికెటింగ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

'డ్రగ్స్, మాదకద్రవ్యాల పట్ల అవగాహన తప్పనిసరి'

నవతెలంగాణ-చేవెళ్ల



డ్రగ్స్ మాదక ద్రవ్యాల పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయుడు అన్నారు. మంగళవారం చేవెళ్ల ప్రభుత్వ కళాశాలలో డ్రగ్స్ వినియోగం, మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహనా సదస్సు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ పై అవగాహన మాత్రమే కాకుండా, వాటి వల్లలో చిక్కుకోకుండా ఎలా కాపాడుకోవాలో విద్యా ర్థులకు సీఐ వివరించారు. ఎస్ఐ మాట్లాడుతూ.. డ్రగ్స్ సమాచారం ఏమాత్రం తెలిసిన వెంటనే తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో కాల్ సెంటర్ 8712671111కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ... కేవలం తమను తాను కాపాడు కోవడమే కాకుండా తమ కుటుంబాన్ని వ్యక్తులను స్నేహితులను సమాజాన్ని డ్రగ్స్ బారి నుంచి కాపాడుకోవాలని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE IIADDL.DISTRICT JUDGE AT SANGAREDDY
IA NO. 301 OF 2022
IN
O.S.No. 186 OF 2017

Between:-
Smt. HanisanpallyNirmal.
...Petitioner / Plaintiff.
AND
Sri. Chinnagari Ravinder Reddy & others.
...Respondents / Defendants.

1. Smt. Kolan Laxmi W/o. Kanthi Reddy, Aged: 48 years, Occ: House Hold, R/o. H.No.2-48, Kondakal Village, Shankerpally Mandal, K.V.Rangareddy Dist-501203. R-67.

WHERE AS the Petitioner / Plaintiff has filed above Petition in IA No.301 of 2022 to implead you (mentioned the above) as the defendant in the above suit in OS No.186 of 2017, which is pending before the Hon'ble II Addl. District Judge, at Sangareddy, Telangana. The said Petition is posted on dated:29-11-2024 for your appearance. You are hereby required to appear in the Court on that day at 10.30 A.M. either in person or Pleader, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT//
M. ANTHAIAH,
Advocate,
Sangareddy Town & District.
Cell: 9032815639 / 9490184879.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT: AT: RAJENDRANAGAR O.S.NO. 622 OF 2024

BETWEEN:
GUDA SRINIVASA CHARY & OTHERS ...PLAINTIFFS
AND
1. The Tahasildar, Gandipet Mandal, R.R.District, Telangana State.
2. ALL CONCERNED ...DEFENDANTS

To,
ALL CONCERNED

NOTICE

Please take notice that the Plaintiffs filed the above suit for Declaration to declare them as the legal heirs of Late. Guda Narsimha Chary entitled to succeed and derived the all rights in respect of movable and immovable therein. Please take notice that the said case stand posted on dt: **06.12.2024** at 10.30 AM for your appearance, if any in person or through counsel duly instated otherwise the matter will be decided as expertee.

//BY ORDER OF THE COURT//
K. PANDU RANGA REDDY,
H.RAM SINGH,
J. LAKHAN SINGH-
Advocates
Flat No. B1, 'B' Block,
Lakshminivas Durga Enclave,
R.K. Nagar, Attapur,
Rajendranagar, Hyderabad-48
Mo:9848078254

IN THE COURT OF THE HON'BLE XI ADDL.DISTRICT & SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT,
AT : L.B.NAGAR.
O.S. No. 586 of 2024

BETWEEN:
1. Smt. Sama Uma, W/o. Late Sama Venkatram Reddy,Aged about 54 years, occ:House wife,
2. Sri. Sama Ankush Reddy S/o Late Sama Venkatram Reddy Aged about 28 years, Occ:Business,
3. Sri. Sama Revanth Reddy, S/o. Late Sama Venkatram Reddy Aged about 24 years, OCC: Student,All the Plaintiffs are R/o.H.No.11-14-151, Road No.6, Near St.Jousup Grammaer School,Hari Puri Colony, Saroornagar, R.R.District-35. ...Plaintiff/s
AND
1. The Mandal Revenue office, Saroor Nagar,Rangan Reddy Dist.
2. All Concerned .....Defendant/s

My clients have filed the above said case for declaring them as legal heirs of Late Sama Venkatram Reddy, S/o.Late S.Chandra Reddy, in respect of suit schedule properties. Anyone has any objection over the subject matter they can approach the abovementioned court with all documentary evidence on 29-11-2024 at 10.30 a.m., failing which the Hon'ble Court will proceed with the case and no further claims/ objections will be entertained thereafter.

A- SUIT SCHEDULE PROPERTY
All that premises bearing house No.11-14-151, on plot No.70, admeasuring 277 Sq. Yds. Or 231.60. Sq. Mts. In survey No.11, situated at Haripuri Colony, Saroornagar Village, Saroornagar Mandal, Rangareddy District, within the limits of LB Nagar Circle, Greater Hyderabad Municipal Corporation, Registration sub district Saroornagar, bounded by: North : Plot No.71, South :30.' Wide Road, East: 30.' Wide Road, West: Plot No.68 and Plot No.69.

B-SUIT SCHEDULE PROPERTY
All the shop No.11 and 14, under the part of M.C.H. No. 16-11-511/D/97/11,12, 13, 14, on the ground floor, in complex known as Shalivahana Complex with undivided share of land admeasuring 22.22 Sq. yards or equivalent to 18.57 Sq. Meters with the plinth area of 200 Sq. feet, situated at Moosarambagh, Hyderabad, Telangana, bounded by; (Boundaries for the Shop No.11)North : 60 Wide road, South :Shaliahana Complex, East: Shop No.12,West: Shalivahana Complex. (Boundaries for the Shop No.14) North : 60 Wide Road, South :Shalivahana Complex, East:Neighbour's Property, West: Shop No.13.

C-SUIT SCHEDULE PROPERTY
All that piece and parcel of shop bearing No.1 in ground floor, having plinth area of 205 Sq. feet together with undivided share of land admeasuring 10 Sq. yards out 220 Sq. yards in Sy.no.9, premises bearing House No.11-13-111, situated at Alkapuri colony, Saroornagar village and Revenue Mandal Rangareddy District. Under LB Nagar Municipalty, bounded by: (Boundaries for entire land)North : Road,South :Plot No.59/3; East: Plot No.59/1;West: Road.(Boundaries for shop No.1) North : Shop No.2,South :Plot No.59/3; East: Shop No.5;West: Road.

D-SUIT SCHEDULE PROPERTY
All that the piece and parcel of plot No.393, in Sy. Nos.44,45 & 46, admeasuring 416.67 Sq. Yds.,or 350 Sq. mtrs., situated at Medipally Village and gram panchayat, Ghatkesar Mandal, Ranga Reddy District, under SRO. Uppal, vide Sale deed Doc.No.1564/2006 dt.04.02.2006, bounded by;North : Plot No.395, South :30' wide Road; East: Plot No.394;West: Plot No.392;

E-SUIT SCHEDULE PROPERTY
All that the piece and parcel of plot No.663, in Sy. Nos.1214 part & 1215 part & 1216 part of Celebrity homes, admeasuring 500 Sq. Yds., or 418 Sq. mtrs., situated at Village and gram Panchayat Shamirpet, Mandal Shamirpet, bounded by; North : Plot No.662,South :Plot No.664; East: Internal Road;West: Plot No.656 & 655;

F-SUIT SCHEDULE PROPERTY
All that the agriculture land in Sy. Nos.262 **ఆ/1, 263 ఆ/1, 267/2 ఆ, 267/1 ఆ/1** and **265 ఆ,** admeasuring an area of Ac.04.07 1/2 gts, 1-69 hectors, situated at perikasingaram Village, KuUmanchi Mandal, Khammam District SRO. KuUmanchi Mandal, bounded by; North : Lands of N.Bushaiah & Co,South :Sri Venugopala Swamy Vari land; East: Land of Laxmi narsimha Reddy;West Land of Vasamshetty Saidaiah;

G-SUIT SCHEDULE PROPERTY
All that part and parcel of the agriculture land in Sy. Nos.1007, admeasuring an area of Ac.02. 2700gts, and Sy.No.1009 ఆ, admeasuring an extent of Ac.00-2700 gts, Sy.No.1006,admeasuring an extent of Ac.00-2000, Sy.No.1016, admeasuring an extent of Ac.01-0000 totaling Ac.4-34 gts situated at Aipur Village, Athmakur Mandal, Suryapeta District, Passbook No.T2902006 1114, Katha No.1710, dt. 21.01.2020 and boundd by : North : Agri Land for Sudi Krishnareddy; South : Agri Land for Almikonda Venkat Reddy; East: Agri Land for Sama Vekat Reddy;West: Agri Land for Sama Jan Reddy.

H-SUIT SCHEDULE PROPERTY
All that piece and parcel of the agriculture dry land bearing in sy.no.27/A, admeasuring Ac.1-16 gtsor 0.56 Hectors, Situated at Dandumylaram Village, Ibrahimpa tnam Revenue Mandal, Ranga Reddy District., Under Dandumyla ram Grampanchayat, Registration Sub-District Ibrahimpatnam,Plaintiffs No.1 Husband held a one-two (1/2) (Ac.1.16/2 =0. 28 gts) share holder of the this property (Self acquired property), Vide Sale deed Doc.no.6602/2017 and bounded by : North :Land of J.Rachakonda; South : Land of P.Vijaya bai; East: Road to Dandumylaram; West: Way;

I-SUIT SCHEDULE PROPERTY
All that piece and parcel of the agriculture dry land bearing in Sy.No.27/A, admeasuring Ac.0-04 gts or 484 Sq. yards, situated at Dandumylaram Village, Ibrahimpatnam Revenue Mandal, Ranga Reddy District., Under Dandumylaram Grampanchayat, Registration Sub-District Ibrahimpatnam, Plaintiffs No.1 Husband held a one-two (1/2) (484/2=242 Sq.yards) share holder of the this property (Self acquired property), Vide Sale deed Doc.no.8997/2019 and bounded by : North : Land of J.Rachakonda; South : Land of P.Vijaya bai; East: Road to Dandumylaram; West: Way;

J-SUIT SCHEDULE PROPERTY
All that part and parcel of agriculture land in Sy.No.70/ఆ,, Ac.01.-20 gts, Sy.No.70/ఇ admeasuring Ac.01.00 gts, Sy.No.70/ఈ admeasuring Ac.0.30 gts, total admsuring Ac.03-10 gts, equivalent to 01-30 Hectors situated at Macharam village of jadherla Mandal mahabubnagar district sub Registrar office at Jadcherla, Plaintiffs No.1 Husband held a one-five (1/5) (Ac.0.26 gts) share holder of the this property (Self acquired property), bounded by; North : Sy.No.74;South :Sy.No.65 & 66; East: Remaining land of Sy.No.70 & 15'-0" Road; West: Remaining land of Sy.No.70;

K-SUIT SCHEDULE PROPERTY
All that part and parcel of agriculture land in Sy.No.70/ఆ, admeasuring Ac.01.30 gts, equivalent to 0-70 hectors, situated at within revenue limits of Macharam village & grapanchayth, jadherla Mandal, Mahabubnagar District Sub-Registrr office at Jadcherla, Plaintiffs No.1 Husband held a one-five (1/5) (Ac.0.14 gts) share holder of the this property (Self acquired property), vide sale deed Doc.no. 918/2007 dt.29.01.2007 and bounded by : North : Land of Sri.Ramchandra Reddy;South :Cheruvukatta and others land; East: Land of Sri. Narayana Reddy;West: 20'-0" Road;

L-SUIT SCHEDULE PROPERTY
All that the agriculture land in Sy. Nos.44 X, admeasuring Ac.25.00 gts, or 10 hectors, situated at Village and Nagaram gramam, Korpal Panchayath, Ligampet Mandal, SRO Yellareddy, Nizamabad, Plaintiffs No.1 Husband held a one-fourth (1/4) (Ac.06.055 gts) share holder of the this property (Self acquired property), vide Sale deed Doc.No.2738/2006 dt.11.11.2006.North : Sy.No.44 L.Maruthi Rao and K.Lakshman lands;South : Land of forest; East: land of Pedda vagu and K.Hanmndlu;West: Land of Miraj Ahamed bek land;

M-SUIT SCHEDULE PROPERTY
All that the agriculture land in Sy. Nos.44, X admeasuring Ac.24.22 gts, or 9.82 hectors, situated at Village and Nagaram gramam, Korpal Panchayath, Ligampet Mandal, SRO Yellareddy, Nizamabad, vide Sale deed Doc.No.2737/2006 dt.11.11.2006. Plaintiffs No.1 Husband held a one-fourth (1/4) (Ac.06.10 gts) share holder of the this property (Self acquired property) as bounded by; North : Sy.No.44 L.Tarya and lands of others;South : Land of forest and M.Sayanna & Basheeruddin land; East: land of Rziya Begum; West: Road;

N-SUIT SCHEDULE PROPERTY
All that the part and parcel of the agriculture land in Sy. Nos.687 part, admeasuring an area of Ac.0.03 1/2 gts, and Sy.No.688, admeasuring an extent of Ac.4-20 1/2 gts, totalling Ac.4-20 1/2 gts, equivalent to 1-84 hectors, situated at Koheda Village, Hayathnagar Rev. Mandal under Koheda Grampanchayath, Ranga Reddy District SRO. Pedda Amberpet, vide Sale deed Doc.No.638/2012 dt.24.02.2012. Plaintiff No.1 Husband held a Ac.0.125 gts and Ac.2.1475 gts) share holder of the this property (Self acquired property)North : Land belongs to the purchasers;South : Road;East : 25' Road; West : Land belongs to Sangi;

O-SUIT SCHEDULE PROPERTY
The Car make is TATA HEXXA XM 4X2 VARICOR, Colour Moon light-Silver, Chassis No.MAT614714JRE05459, REG.NO.TS07GJ0246, RC.NO.RC0395520/22 date of Registration 27/09/2018.

P-SUIT SCHEDULE PROPERTY
P). The Car make is RENAULT KIGER RXT PETROLEASY, Colour sky-grey Chassis No.MEEHBC009N3048522, REG.NO.TS07JF2469, RC.NO.RC0863508/22, date of Registration 25/05/2022.

Q-SUIT SCHEDULE PROPERTY
Q). The Two-wheeler make is RV 400-Battery, Colour Black Chassis No. MZMBU1012N0001354,REG.NO.TS07JA9571, RC.NO.RC0012 986/23, date of Registration 21/02/2022.

NOTICE ISSUED AS PER THE ORDERS OF HON BLE COURT,
Sd/-
M.VENKAT DIVAKAR,
COUNSEL FOR PLAINTIFFS
H.No.1-9-312/3, Flat No.106,Achyutha Reddy Complex,
Vidyanagar, Hyderabad-44
Cell : 9849203661

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి - వికారాబాద్
బుధవారం | నవంబర్ 20 2024 | www.navatelangana.com

పూజా కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్





నవతెలంగాణ-మర్పల్లి
మండలం పరిధిలోని సిరిపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన అచెల గురుబోధ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'సేవా గుణాన్ని అలవర్చుకోవాలి'



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్
ప్రతిఒక్కరూ సేవాగుణాన్ని అలవరుచుకోవాలని బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని యజ్ఞ ఫౌండేషన్‌లో అనాథ పిల్లలకు స్టాంప్ వెండర్ అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం దుప్పట్ల పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యాలను పెట్టుకొని కష్టపడి చదువుకోవాలన్నారు. ఇక్కడ ఉపాధ్యాయుల్లోనే తల్లిదండ్రులను చూసుకోవాలని యజ్ఞ ఫౌండేషన్‌కు తమ సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తూనే ఉంటామ న్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన అశోక్‌ను అభినందించారు. డాక్టర్ ఉజ్వల్ కుమార్, పాఠ శాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరుట్లలో ఇందిరాగాంధీ జయంతి

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి



నవతెలంగాణ-మంచాల
మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ గ్రామ, అధ్యక్ష, కార్య దర్శులు రావుల బాషయ్య, దాసరమోని రమేష్‌ల ఆధర్యంలో భారత రత్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత దేశపు మొదటి మహిళా శక్తి వంతమైన ప్రధాని అని, గరీబీ హటావో, బ్యాంకుల జాతీయకరణ, 20 సూత్రాల వంటి గొప్ప పథకాలను అమలు చేసిన గొప్ప నాయకురాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య, కిసాన్‌సెల్ అధ్యక్షులు కావలి బుగ్గరాములు, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, లక్ష్మన్‌నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాఘవ కురుమ, అశోక్ ముదిరాజ్, లింగస్వామి పాల్గొన్నారు.

దోమలో వడ్ల నిల్వ ఏలా..?

- అద్దె చెల్లించక పోవడంతో తాత్కాలికంగా కొనుగోలు కేంద్రం నిలుపుదల
- అద్దె కొనుగోలు కేంద్రం బయటనే ట్రాక్టర్‌లలో వడ్లను లారీలు వస్తేనే కొనుగోలు చేస్తున్న డీసీఎంఎస్ సిబ్బంది
- సన్నవడ్లకు బోనస్ అందేనా..?



నవతెలంగాణ-దోమ
మండల కేంద్రంలోని డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 15రోజుల కిందట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం ప్రయివేట్ వ్యక్తి స్థలంలో ప్రతి యేటా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసే వారు. కానీ ఇప్పుడు ప్రయివేట్ వ్యక్తి కిరాయి పెంచడంతో తాత్కాలికంగా కొనుగోలు కేంద్రాన్ని నిలుపుదల చేశారు. అద్దె గోదాం ఆవరణలో గోదాంకు లారీ వస్తేనే ట్రాక్టర్‌లల్లో వడ్ల సంచులు కొనుగోలు చేసే పరిస్థితి నెలకొందనీ రైతులు వాపోతున్నారు. పండించిన సన్నవడ్లకు రైతు మండల కేంద్రంలో సన్నవడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నవడ్లకు బోనస్‌ను మంగళం పాడేవిధంగా ఆస్కారం కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నేటికీ సంవత్సరం గడుస్తున్నా రైతు భరోసా ఊసే లేదని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతుందన్నారు. సమస్యపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతుల సమస్యలకు పరిష్కరించాలని దోమ గ్రామ రైతు జకారం నారాయణ కోరారు.

పీడీ, పీఈటీల సమస్యల పరిష్కారానికి కృషి

- సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ సాబేర్ ఎన్నిక



నవతెలంగాణ-యాచారం
పీడీ, పీఈటీల సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం కృషి చేస్తానని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సాబేర్ అన్నారు. మంగళవారం హైదరాబాదులోని ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర పీడీ, పీఈటీల సంఘం సమావేశం జరిగింది. అనంతరం మండల పరిధిలోని చింతపట్ల గ్రామానికి చెందిన మహమ్మద్ సాబేర్ ఆ సంఘం నూతనంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను క్రీడాల్లో విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. పాఠశాలల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. వ్యాయామ ఉపాధ్యాయులకు ఎక్కడ అన్యాయం జరిగిన ప్రశ్నించడానికి తాను ముందుంటానని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిజాయితీగా, నిక్కచ్చిగా ప్రభుత్వంతో పోరాడుతానని పేర్కొన్నారు. పిడి, పీఈటీల రాష్ట్ర సంఘానికి సాబేర్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సంఘం అధ్యక్షునిగా దుమార్ల నిరంజన్, వర్కింగ్ ప్రెసిడెంట్గా బాబయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నిరం జన్ యాదవ్, కోశాధికారిగా భాస్కర్, ఉపాధ్యక్షులుగా నాంచారి శ్రీనివా స్, శంకర్ నాయక్, గిరిబాబు, కాజా, సంయుక్త కార్యదర్శిగా రవి, రమణ, తదితరులు ఎన్నికయ్యారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పిడి, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

పరిగి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-పరిగి
పరిగి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు.మంగళవారం
పరిగి పట్టణంలోని 13వ వార్డులో మున్సిపల్ నిధులు 20 లక్షలతో సీసీ రోడ్,అండర్ డ్రైనేజ్,7వ వార్డులో మున్సిపల్ నిధులు 20 లక్షలతో సీసీ రోడ్,అండర్ డ్రైనేజ్ పనులను పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుందా అశోక్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిగి మున్సిపల్ ని అంచలంచలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ ఎ అధ్యక్షులు పార్థ సారథి పంతులు, మున్సిపల్ కమిషనర్, పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ ఎర్రగడ్డ పల్లి కృష్ణ,డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహనా సదస్సు



- పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్
వికారాబాద్‌లోని ఐడీఓసీ మీటింగ్ హాల్లో ఉద్యానశాఖ, ఇకోపామ్ ఆయిల్ అండ్ ఫట్స్ ప్రైవేట్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో మంగళవారం ఆయిల్ పామ్ పంట సాగు మీద అవగాహన కల్పించారు ఔత్సాహికులైన రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వికారాబాద్ జిల్లా పాలనాధికారి ప్రతీక్ జైన్, ఐఏఎస్ మాట్లాడుతూ ఇన్ని పథకాలు సబ్సిడీలు ప్రభుత్వం ఇస్తున్నప్పుడు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందు ముందు ఫ్యాక్టరీ నిర్మాణం, కలెక్షన్ సెంటర్ల ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. సత్తార్ , జిల్లా ఉద్యాన అధికారి, ఆయిల్ పామ్ సాగు గురించి తెలిపారు. ఆయిల్ పామ్ పంటకు నేల, నీరు, పోషకాలు ఆవశ్యకత గురించి వివరించారు. ఆయిల్ పామ్ పంట ఆవశ్యకత, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు గురించి తెలిపారు. మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి, వికారాబాద్ జిల్లా, మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా నేల రకాలు, గురించి మాట్లాడారు. డాక్టర్. శ్రీవిజయన్, సీడ్ కంపెనీ, మాట్లాడుతూ..ఇండోనేషియాలో వర్షపాతం భారత దేశ వర్షపాతం కంటే రెండున్నర ఇంతలు ఎక్కువున్నప్పటికీ భారత దేశంలో ఆయిల్ పామ్ మంచి పెరుగుదల చూపిస్తుందన్నారు. 3-5 ఏండ్లలో మంచి ఆదాయాన్ని ఇస్తుందన్నారు. డాక్టర్ వైయస్. రంగనాయకులు, కన్సల్టెంట్, ఎకోపామ్ ఆయిల్, ఫ్యాట్ ప్రైవేట్ లిమిటెడ్ మాట్లాడుతూ ఈ పంటకు దొంగల బెడద, కోతుల బెడద, దళారీల బెడద ఉండదని చెప్పారు. ఆయిల్ పామ్ చట్టం ప్రకారం కంపెనీ గెలలను కొనుగోలు చేయాలని చెప్పారు. సాంకేతిక సహాయం అందించే సిబ్బంది కంపెనీ తరపున ఉంటారన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లింగ్య నాయక్, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది, ఎకోపాం ఆయిల్ పామ్ ఆయిల్, ఫ్యాట్ ప్రయివేట్ లిమిటెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి



- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగా-మహేశ్వరం
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన, ప్రభుత్వ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి ఆస్పత్రి పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి రిజిస్టర్ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడివైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డయాలసిస్ సెంటర్‌ను తనిఖీ చేశారు. డయాలసిస్ అధికారులతో మాట్లాడుతూ.. రోజూ ఎంత మందికి డయాలసిస్ చేస్తున్నారని అడిగి, డయాలసిస్ పేషంట్లతో పాటు రోగులను తిట్టుకోకుండా మానవత్వంతో వైద్యం అందించాలని ఆయన సూచించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని చెప్పారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్నటువంటి మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులను డిజిటల్ తరగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు 10వ తరగతిలో పదికి పది మార్కులను సాధిస్తే రూ.10 వేలను బహుమతిగా అందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యార్థులు సిరిగిరి పురం, ఆకన్ పల్లి స్కూల్ విద్యార్థులు బస్సు సౌకర్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని ఆయన చెప్పారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక రాజకీయ సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మండలంలోని మన్సాన్ పల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. సమయపాలన పాటించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించించారు. కార్యక్రమంలో తహీల్దార్ సైదులు, ఎంపీడీవో శైలజ రెడ్డి, ఎంఈఓ కస్నానాయక్, ఎంపీ ఓ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారును కలిసిన ధర్మన్నగూడ రైతులు

నవతెలంగాణ-యాచారం
మండల పరిధిలోని ధర్మన్నగూడ గ్రామానికి చెందిన కొంతమంది రైతులు మంగళవారం తహసీల్దార్ అయ్యప్పను కలిశారు. అనంతరం చిన్నతుండ్ల గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న భూమి గురించి వినతి పత్రం అందజేశారు. చిన్న తుండ్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్: 146,147,148,149,150,15,152,153,154 లోని దాదాపు 70 ఎకరాలకు సంబంధించిన భూమిని ధర్మన్నగూడ గ్రామానికి చెందిన 35 పేద రైతు కుటుంబాలు 1991లో గ్రామంలో రాజిరెడ్డి కుటుంబం దగ్గర కొనుగోలు చేశారు. రైతులు కొన్న కొద్దిరోజులకే రాజిరెడ్డి మరణించాడు. రాజిరెడ్డి కొడుకు తమ్ముండ్లు అప్పటి నుంచి ఇప్పటి చేయలేదు. సాదాబైనామాకు కూడా అప్లికేషన్లు పెట్టుకున్నఫలితం లేకుండా పోయింది. రైతులపై రాజిరెడ్డి కొడుకులు, తమ్ముళ్లు దౌర్జన్యం చేస్తూ పట్టా చేసేదిలేదని రైతులను బెదిరిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని మండల తహశీల్దార్ ను పలుసార్లు కలిసి వినతిపత్రాలు కూడా అందించారు. అయితే అధికారులు పట్టించుకోలేదు. చివరకు భూ యజమానుల దగ్గరకు కాళ్ల భేరానికి పోయినా.... మీకు పట్టాలు చేసేది లేదు ఇటీవల రైతులంతా రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని కలిసి సమస్యను తెలిపారు. అయితే వెంటనే స్పందించిన కోదండరెడ్డి న్యాయం చేస్తామన్నారు. సంబంధింత మండల తహశీల్దార్ తోనూ ఫోన్లో మాట్లాడి రైతుల సమస్యను పరిష్కరించాలని తమశీల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు. గత 15 రోజుల క్రితం రైతులు కాస్తులో ఉన్న భూమీని రైతులకు తెలియకుండా రాజిరెడ్డి కొడుకు తమ్ముండ్ల పట్టా చేయించుకున్నారు 33 ఏండ్లుగా ఆ భూముపై కాస్తుతో పాటు పొజిషన్ ఇచ్చి ఇప్పుడు పట్టా చేయించుకోని రైతులకు అన్యాయం చేయడం సరికాదని రైతులు ఆందోళనకు గురైతున్నారు. ఈ విషయలన్ని మండల రెవెన్యూ అధికారులను కలిసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మన్నగూడ రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఆలంపల్లి రోశయ్య ఆశయ సాధనకు కృషి



- సీపీఐ(ఎం)మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ
- మేడిపల్లిలో ఆయన 34వ వర్ధంతి
- ఆయన చిత్రపటానికి పూలమాలవేసి సీపీఐ(ఎం) నాయకుల ఘన నివాళి

నవతెలంగాణ-యాచారం
కామ్రేడ్ ఆలంపల్లి రోశయ్య ఆశయ సాధనకు కృషి చేస్తామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ అన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లిలో కామ్రేడ్ రోశయ్య 34వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి సీపీఐ(ఎం) నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ ఆనాడు వెట్టి చాకిరి నశించాలని, దున్నేవాడికి భూమి పంచాలని, కార్మిక, కర్షక కూలి రేట్లు పెంచాలని రోశయ్య అనేక ఉద్యమాలు నడిపాడని గుర్తు చేశారు. భూస్వాములకు వ్యతిరేకంగా కూలీ పోరాటాలు చేశారని తెలిపారు. సీపీఐ(ఎం) బలోపేతానికి ఊరురా తిరుగుతూ కామ్రేడు రోశయ్య అనేక కళా ప్రదర్శనలు కూడా చేశాడని చెప్పారు. ఈ ప్రాంతంలో ఎర్రజెండాను అంతమోదించాలని మతోన్మాదులు, భూస్వామ్య గుండాలు అనేక అరాచకాలు సృష్టించారని గుర్తు చేశారు. కామ్రేడ్ ఆలంపల్లి రోశయ్యను ఈ ప్రాంతంలో ఉన్న భూస్వామ్య, మతోన్మాద గుండాలు అతి కిరాతకంగా దారికాశి హత్య చేశారని ఆయన పేర్కొన్నారు. రోశయ్య చేసిన కూలిపోరాటాలు ఈ ప్రాంత ప్రజలలో మెదులుతూనే ఉన్నాయని తెలియజేశారు. కామ్రేడ్ రోశయ్య అడుగుజాడల్లో నడుస్తూ సీపీఐ(ఎం) బలోపేతానికి తామంతా కలిసి పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య, మండల కమిటీ సభ్యుడు ముచ్చర్ల లాజర్, సీపీఐ(ఎం)నాయకులు భూషణ్, ఆలంపల్లి పెంటయ్య, గడ్డం యాదయ్య, గడ్డం రాములు, మడ్డి రాములు, ముచ్చర్ల నరసింహ, ఆలంపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణతో కరువు దూరం





- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- జిల్లాలోని భూములు సారవంతమైనవి
- కొడంగల్ ఎత్తిపోతల పథకంతో జిల్లా శశ్యామలం చేస్తాం
- నీటి భద్రత మోసినది పునర్జీవనం పై రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్
నీటి సంరక్షణతో కరువును దూరం చేయవచ్చని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంత పద్మనాభ కాలేజీలో ఏర్పాటు చేసిన హనుమంతరావు వాటర్ కాన్సెప్ట్- వికారాబాద్‌లో నీటి భద్రత, మూసీ నది పునరుజ్జీవనంలి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పీకర్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి, ప్రముఖ పర్యావరణవేత్త కె పురుషోత్తం రెడ్డి, దొంతి నర్సింహారెడ్డి, ట్రస్ట్ సభ్యులు మర్రి శశీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ..వికారాబాద్ జిల్లా మెట్ట ప్రాంతం, వర్షాధార మైనర్ ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు తప్ప మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు లేవన్నారు. జిల్లాలో మొత్తం సాగు విస్తీర్ణం 5లక్షల 88, 476 ఎకరాలు ఇందులో ప్రాజెక్టులు, చెరువులు, బోర్లు, బావుల ద్వారా సాగునీటి వసతి ఉన్నదని ఒక లక్షా 57,350 ఎకరాలకు మాత్రమే అంటే 25శాతం లోపే ఉన్నదని మిగిలినది వర్షాధారం పైనే ఆధారపడి ఉన్నదన్నారు. మూసి, ఈసీ, కాగ్నా నదులు ఉన్నా ఇవి చిన్నవని వర్షాలు కురిసినప్పుడు వానాకాలంలో మాత్రమే నీళ్ళు ప్రవహిస్తాయని వర్షాలు మంచిగా కురిసిన సంవత్సరం చెరువులు, కుంటలు నిండి సాగునీరు అందడంతో పాటుగా భూగర్భజలాలు పెరుగుతా యన్నారు. జిల్లాలోని భూములు సారవంతమైనవని హైదరాబాద్‌కు దగ్గరగా ఉండడంతో భూముల ధరలు కోట్లలో ఉన్నాయన్నారు. పూలు, పండ్లను సాగు చేయడానికి అవకాశాలు ఎక్కువ ఉన్నాయని కాకతీయుల కాలంలో, నిజాంల హయాంలో వ్యవసాయ అభివృద్ధి కోసం చెరువుల నిర్మాణం జరిగిందని దానితో ఊరు చెరువు అనుబంధం ఏర్పడిందన్నారు. జిల్లాలో మొత్తం 1311 చెరువులు, కుంటలు ఉన్నాయన్నారు. వానాకాలంలో 5 లక్షల 88, 476 ఎకరాలలో పంటలు సాగు చేస్తే అందులో సాగునీటి సౌకర్యం ఉన్నది లక్షా 57,360 ఎకరాలకు మాత్రమే అంటే మిగిలిన 4లక్షల 31, 126 ఎకరాలు వర్షాధారం పైనే ఆధారపడి ఉంటుందన్నారు. మెట్ట ప్రాంతాలలో ప్రతి సంవత్సరం వర్షాలు కురవడం లేదని రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురవని సంవత్సరం కరువు పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. ఒక్క ఏడాది వానలు కురవకపోయినా భూగర్భజలాలు పాతాళానికి తగ్గిపోయి సాగునీరు కాదు కనీసం తాగునీటికి కష్టాలు ఉంటున్నాయనాని వారు వాపోయారు. వర్షాధార ప్రాంతం, సారవంతమైన భూములు ఉన్నా సరైన సాగునీటి వసతులు లేవన్నది నిజమని 70 ఏండ్లలో ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేసినా పూర్తిగా ఫలితాలు రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి జిల్లాలోని కొంత ప్రాంతానికి నీళ్ళందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారని స్పీకర్ తెలిపారు.

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య
- ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి
ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బస్సు డిపోల వద్ద ధర్నా నిర్వహించాలనే పిలుపులో భాగంగా మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో ఎదుట ఆర్టీసీ కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2019 డిసెంబర్ నుంచి ఆర్టీసీ కార్మికోద్యమంపై ఆంక్షలు విధించిందన్నారు. తద్వారా కార్మికుల నుంచి ప్రశ్నే రాకుండా చేయడం ద్వారా ఆర్టీసీని తమ ఇష్టారాజ్యంగా నడవడం కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందని విమర్శించారు. ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ప్రజాతంత్ర హక్కులను పునరుద్ధించాలన్నారు. కార్మికుల మినిమం వేతనం మీద పిఆర్సి అమలు చేశారే తప్ప హెచ్‌ఆర్ఏ, డిఎ, స్టాండింగ్ అలవెన్స్, నైట్ అవుట్ అలవెన్స్, డే అవుట్ అలవెన్స్, స్పెషల్ అలవెన్స్, వాషింగ్ బిల్, తెలంగాణ ఇంక్రిమెంట్, ఐఆర్ వంటి వాటికి పెంచలేదన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆర్టీసీలో యూనియన్ కార్యకలాపాలకు అనుమతి ఇస్తామని కాంగ్రెస్ పార్టీ కార్మికులకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 11నెలలు పూర్తయిన ఇంతవరకు ఆ హామీని అమలు చేయలేదన్నారు. పైగా గత ప్రభుత్వ ఆంక్షలు ఎత్తివేసే ఉద్దేశం తమకు లేదనే చెప్పకనే చెప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎన్నికల ముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకపోతే బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోచమోని కృష్ణ, ఎల్లేశ, బుగ్గరాములు, చందునాయక్, సత్యనారాయణ, యాదగిరి, విగ్నేష్, వీరేష్, యాదయ్య దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పింఛన్ దారులను మోసం చేస్తున్న ప్రభుత్వం



- వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కరంటోత్ శ్రీనివాస్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి
ఆసరా పింఛన్దారులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కరంటోత్ శ్రీనివాసు విమర్శించారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యవర్యంలో ఆసరా పింఛన్ దారులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వికలాంగులకు రూ.6000, వృద్ధులు, వితంతువులు, వితంతువులు, ఒంటరి మహిళలకు, చేనేత, గీత కార్మికులకు, బీడీ కార్మికులకు రూ.4000 పింఛన్ పెంచుతామని చెప్పి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆసరా పింఛన్దారులను మర్చిపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవాచేశారు. పక్క రాష్ట్రంలో పింఛన్ పెంచితే బంగారు తెలంగాణలో మాత్రం పింఛన్ పెంచకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ లో ఆసరా పింఛన్ పెంచి ప్రతినెల 1వ తారీఖునే ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఇవ్వడం జరుగుతుంటే తెలంగాణలో మాత్రం 30వ వరకు కూడా అందజేయడం లేదని విమర్శించారు. పింఛన్లు పెంచమని కనీసం ప్రతిపక్షాలైన ఆసరా పింఛన్దారుల పక్షాన పోరాటం చేస్తారని అనుకుంటే వారు కూడా పింఛన్ దార్ల పక్షాన నిలబడక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆసరా పింఛన్ దారులకు అండగా ఉండి పోరాటాన్ని ముందుకు తీసుకెళుతున్న ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ మాత్రమే అన్నారు. మొన్నటికి మొన్న హైదరాబాదులో ప్రెస్ మీట్ పెట్టి పింఛన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంపై తాడోపేడో తెలుసుకోవడం కోసం ఉద్యమ కార్యచరణ ప్రకటించారన్నారు. నవంబర్ 18 నుండి 23 వరకు అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే లక్షలాది మందితో 26న చలో హైదరాబాద్ చేపట్టి తీరుతామని హెచ్చరించారు. అదేవిధంగా ఆసరా పింఛన్ దారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఈ దీక్షలో రెండో రోజు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాచారం జంగయ్య, గువ్వల యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్, సలీం, జిల్లా నాయకులు ఆకుల సంజీవ, చెరుకూరు భాను, ప్రసాద్, లింగమయ్య తదితరులున్నారు.

నోములలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు





నవతెలంగాణ-మంచాల
మండల పరిధిలోని నోముల గ్రామంలో ఉన్న మూడు గ్రామ సం ఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబురాల్లో ముఖ్యంగా సంఘంలో లేని వారిని బొట్టు పెట్టి సం ఘంలో చేర్పించడం,రుణ భీమా పథకం, ప్రమాద భీమా పథకం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, డ్వాక్రా బజార్ ఏర్పాటు, బ్యాంకు లింకేజి రుణాలు, వడ్డీ లేని రుణాలు, ఎంటర్ ప్రైజేస్ ఏర్పాటు మొదలగు అంశాల పై మహిళలకు అవగాహన కల్పించారు. నోములలో ఉన్న మూడు గ్రామ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, వీఓలు తదితరులున్నారు.

లగచర్ల ఘటనపై కఠిన చర్యలకు ఆదేశించండి

- గవర్నర్‌కు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ విజ్ఞప్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వికారాబాద్ జిల్లా లగచర్లలో ప్రభుత్వ అధికారులపై దాడికి పాల్పడ్డ కుట్రదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు జేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డి నేతృత్వంలోని బృందం మంగళవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. లగచర్ల ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను ఈ సందర్భంగా వారు గవర్నర్‌కు వివరించారు. రైతుల మాటున కొందరు దుండగులు అధికారులపై దాడికి పాల్పడటమనేది రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిందని తెలిపారు. ఇలాంటి ఘటనలపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకూ అవి విస్తరించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సురక్షిత వాతావరణంలో విధులు నిర్వర్తించే పరిస్థితులు కల్పించేలా సంబంధిత అధికారవర్గాలను ఆదేశించాలని విన్నవించారు. జేఏసీ ప్రస్తావించిన అంశాలపై గవర్నర్ సాను ఓకూలంగా స్పందించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జేఏసీ నాయకులు డా. నిర్మల, జీఎస్ కుమారస్వామి, కె. రామకృష్ణ, ఎస్.రాములు, రమేష్ పాక, మేడి రమేష్, దర్శన్‌గౌడ్, ఫూల్‌సింగ్ చౌహాన్, మహిపాల్‌రెడ్డి, అంజయ్య, రాబర్ట్ బ్రూస్, తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌టెన్షన్లు వద్దు-ప్రమోషన్లు ముద్దు

- జలసౌధలో ఇంజినీర్ల నిరసన
- కార్యదర్శి రాహుల్ బొజ్జాకు వినతి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తమ సమస్యలు పరిష్కరించాలంటూ సాగునీటి శాఖ ఇంజినీర్లు హైదరాబాద్‌లోని జలసౌధలో నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం పదుల సంఖ్యలో వచ్చిన ఇంజినీర్లు ఎక్స్‌టెన్షన్లు వద్దు..ప్రమోషన్లే ముద్దు అంటూ నినాదాలు చేశారు. దాదాపు గంటపాటు నిరసన కొనసాగింది. ఆందోళన అనంతరం సాగునీటి శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇంజినీర్ ఇన్ చీఫ్ జి అనిల్‌కుమార్ కలిసి వినతిపత్రాలు అందజేశారు. టీజీఓ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సహాధ్యక్షులు శ్యామ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామారావు ఇందులో పాల్గొన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ సర్వీసు ఎక్స్‌టెన్షన్లను సిఫా రసు చేయకూడదని విజ్ఞప్తి చేశారు. శాఖలో ఒక చీఫ్ ఇంజినీర్ పోస్టుకు ఎక్స్‌టెన్షన్ ఇస్తే ఆరుగురి ప్రమోషన్లు అడ్డుకున్నట్టేనని ఈ సందర్భంగా చెప్పారు. అలాగే ఎక్కువ కాలం సర్వీస్ చేసినా ప్రమోషన్ లేక దాదాపు 200 మంది ఇంజినీర్లు ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఈ సందర్భంగా స్పందిస్తూ ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ఇంజినీర్లు పాల్గొని మద్దతు తెలియజేశారని ఏటిపిఈఈ అసోసియేషన్ అధ్యక్షులు బండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాగరాజు తెలియజేశారు.

చనిపోయిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్

- నర్సాపూర్ పోలీసుల నిర్వాకం
- ఖాకీల తీరుపై సర్వత్రా విమర్శలు



నవతెలంగాణ-నర్సాపూర్

ఆరు సంవత్సరాల క్రితం చనిపోయిన వ్యక్తిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్‌లో సంచలనంగా మారింది. ఇందుకు సంబంధించి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం నారాయణపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లచ్చిరామ్ తండాలో సర్వే నెంబర్ 200లో భూ వివాదం నెలకొంది. రెండు నెలల క్రితం భూ వివాదంలో పోలీసులు కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ చేశారు. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న నలుగురి పేర్లలో ఎ-4 గా ఉన్న విఠల్ అనే వ్యక్తి ఆరేండ్ల క్రితమే మృతి చెందాడు. కనీసం దర్యాప్తు చేయకుండా నలుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ కోసం నర్సాపూర్ పోలీసులు విఠల్ ఇంటికి వెళ్లగా కుటుంబ సభ్యులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. కనీస విచారణ చేయకుండా చనిపోయిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయటమేంటని వారు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకపక్షంగా నర్సాపూర్ పోలీసులు వ్యవహరిస్తున్నారని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపించారు. రెండు నెలల క్రితం జరిగిన భూ వివాదంలో ఆరేండ్ల కిందట చనిపోయిన వ్యక్తి పేరు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎఫ్ఐఆర్‌లో విఠల్ పేరు తొలగించాలని కోరుతున్నారు.

అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ పాలన

- ప్రజలకు ఏమిచ్చారని సంబురాలు : ఎంపీ ఈటల రాజేందర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ పాలన నడుస్తున్నదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఏడాది కాలంలో ప్రజలకు ఏమిచ్చారని సంబురాలు చేసుకుంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో ముచ్చర్లలో ఫార్మాసిటీ కోసం హెలికాప్టర్లతో సర్వే చేయించి 14 వేల ఎకరాలు సేకరించారనీ, ఇంకా ఐదు వేల ఎకరాల భూమిపై కన్నేశారని విమర్శించారు. ప్రజాభిప్రాయ సేకరణ, హైకోర్టు ఆదేశానుసారం ముచ్చర్ల ఫార్మాసిటీని రద్దు చేస్తామని చెప్పి ఇప్పుడు ఇలా చేయడమేంటని ప్రశ్నించారు. ఫోర్త్ సిటీ, హ్యాపెనింగ్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ మాఫియాతో మిలాఖతై కోట్ల రూపాయల విలువ కలిగిన భూములను లాక్కుని రైతుల కండ్లలో మట్టికొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి డోర్లు ఓపెన్ చేశారని విమర్శించారు. లగచర్లలో భూములను ఇవ్వబోమని చెబుతున్న గిరిజనులను రాష్ట్ర ప్రభుత్వం బెదిరించడం దుర్మార్గమన్నారు. వికారాబాద్ కలెక్టర్ తనపై దాడి జరగలేదని చెబుతున్నా పేదలపై పోలీసులు దాడి చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించి వేధించడం అన్యాయమని చెప్పారు. ఇప్పటికే పోలేపల్లిలో భూములు కోల్పోయిన రైతులు.. టాయిలెట్లు, లిఫ్ట్ బాయ్‌లుగా, అటెండర్లుగా నౌకర్లుగా చేసుకుం టున్నారు తప్పితే.. పెద్ద ఉద్యోగాల్లో లేరని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డిది కొడంగల్ కాకపోయినా ప్రశ్నించే గొంతుకగా నిలుస్తారని గెలిపిస్తే తమనే హింసిస్తున్నా రంటూ రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారని చెప్పారు. హైడ్రా పేరుతో అన్ని అనుమతులున్న పేదల ఇండ్లను కూలగొట్టడాన్ని తప్పుబట్టారు. దాన్ని తెలంగాణ సమాజం ఛీత్కరించడంతో మూసీ ప్రక్షాళన పల్లవి ఎత్తుకున్నారని విమర్శించారు. మూసీకిరువైపులా ఉన్న విలువైన భూములను లాక్కొని.. మల్టీనేషనల్ కంపెనీలకు ఇచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కారు మహి ళలకు, యువతకు, రైతులకు, జర్నలిస్టులకు, ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అత్యధికంగా ఆత్మహత్యలు చేసుకున్నది ఆటో డ్రైవర్లేనని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కడుపునొప్పి టాబ్లెట్ దొరకడం లేదనీ, కిరాణం దుకాణాల్లో మాత్రం లిక్కర్ దొరుకుతున్నదని విమర్శించారు. గతంలో సర్పంచులు, ఎంపీటీసీలుగా పనిచేసినవారు బిల్లుల కోసం పోతే పదిశాతం కమీషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు.

ఆడబిడ్డలను కోటీశ్వరుల్ని చేస్తాం



(మొదటిపేజీ తరువాయి)

పాలనలో ఉన్నారని తెలిపారు. అంబానీ, అదానీలను తలదన్నేలా ఇందిరమ్మ రాజ్యంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేల కృషి ఫలితమే..

పదేండ్లు అధికారంలో ఉండి కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి.. మంత్రి పొంగులేటితో చర్చించి కళాక్షేత్రాన్ని పూర్తి చేయడానికి నిధులు అడిగారని, దాంతో రూ.50 కోట్లు విడుదల చేసి పూర్తి చేయించి ఇప్పుడు ప్రారంభించుకున్నామని తెలిపారు. తాము చేసిన పనులు అభినందించకపోయినా, కాళ్లలో కట్టెలు పెట్టే ప్రయత్నం చేయొద్దని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు. అలా చేస్తే వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవన్నారు. కేసీఆర్ చేతుల్లో మోసపోయి గోసపడుతుంటే హైదరాబాద్‌కు పోటీగా వరంగల్‌ను మహానగరంగా అభివృద్ధి చేయడానికి మంత్రి సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి పట్టుబట్టి నిధులు తెచ్చారన్నారు.

వరంగల్ అభివృద్ధిలో పొంగులేటి కృషి

జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులు నిత్యం పట్టుపడుతుండటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని హుటాహుటిన వరంగల్ అభివృద్ధికి సంబంధించి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశమై వెంటనే నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించినట్టు సీఎం చెప్పారు. ఆ ఫలితంగానే ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఖమ్మం జిల్లా కంటే కూడా వరంగల్‌పై దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేశారని, ఈ సందర్భంగా పొంగులేటిని అభినందించారు. వీరందరి తోడ్పాటు, తన మంత్రివర్గ సహచరుల కృషి వల్లే ఈరోజు వరంగల్ అభివృద్ధికి రూ.5,500 కోట్ల మేరకు నిధులు విడుదల చేశామని స్పష్టంచేశారు. వరంగల్ అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను అభివృద్ధి చేసినట్టేనని తెలిపారు. వరంగల్, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌ల్లో కొత్తగా ఎయిర్‌పోర్టులను ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. ఇందుకు ప్రజాప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు..

పది నెలల్లో ఏం చేసింద్రని ప్రశ్నించిన వాళ్లకు సమాధానంగా పది నెలల్లో 50 వేల ఉద్యోగాలిచ్చామని రేవంత్‌రెడ్డి తెలిపారు. 23 లక్షల రైతు కుటుంబాలకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామన్నారు. రూ.18,000 కోట్ల రుణాలను మాఫీ చేశామని, ఇంకా పలువురు రైతుల ఖాతాల్లో సమస్యలున్నాయని, వాటిని సరి చేసుకుంటే వాళ్లకు కూడా మాఫీ చేస్తామని తెలిపారు.

ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో 66 లక్షల ఎకరాల్లో కోటీ 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించారని, ఇది దేశంలోనే రికార్డు ఉత్పత్తి అని స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎమ్మెస్పీ ధర చెల్లించడమే కాకుండా సన్నాలకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నామన్నారు.

కేసీఆర్.. రాహుల్‌గాంధీని చూసి నేర్చుకో..

మీ కుట్రలు, కుతంత్రాలన్నీ తెలుసని, కుక్క కాటుకు చెప్పు దెబ్బ మంత్రం తన వద్ద ఉందని, కుట్రలు చేస్తే ఊచలు లెక్కించాల్సిందేనని కేసీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. రాహుల్‌గాంధీని చూసి బుద్ధి తెచ్చుకోవాలని, మూడుసార్లు ఓడిపోయినా ఆయన ప్రజల మధ్యనే ఉండి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిండని, కేసీఆర్ మాత్రం ఫామ్ హౌస్‌లో పడుకున్నాడని అన్నారు. అధికారంలో ఉంటే ప్రజల మధ్య ఉంటరు.. అధికారం పోతే ఫామ్ హౌస్‌లో పంటరా అని ఎద్దేవా చేశారు. జెండకిడిసిన ఎడ్లను వదిలేస్తే రోడ్లపై తిరిగినట్టు.. కేసీఆర్ కొడుకు, అల్లుడు కేటీఆర్, హరీశ్‌రావులను రోడ్లపై వదిలిండని, నోటికి ఏదొస్తే అది మాట్లాడుతున్నరన్నారు. చివరకు దేవుడెడ్లను ప్రజలు దేవుడికి బలి ఇస్తరన్నారు. పది నెలల్లో తెలంగాణలో ఏం కోల్పోయినమో ప్రజలకు తెలిసిందని కేసీఆర్ అంటున్నడని, ఏం కోల్పోయింద్రు.. కేసీఆర్ కుటుంబంలో నలుగురు పదవులు కోల్పోయింద్రు.. తప్పా ఏం కోల్పోలేదన్నారు. వాళ్లు పదేండ్లలో చేయలేనిది పది నెలల్లో తాను, తన మంత్రి వర్గ సహచరులమందరం కలిసి చేశామన్నారు.

కిషన్‌రెడ్డి గుజరాత్‌కు పో..

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై నాకు గౌరవం ఉండేదని, కాని ఈ మధ్య ఆయన మాట్లాడే మాటలు విన్నాక తనకు గౌరవం పోయిందన్నారు. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధిని గొప్పగా చెప్పుకునే కిషన్‌రెడ్డి, మేం మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తే వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. కిషన్‌రెడ్డి.. మోడీకి గులాంగా పనిచేస్తున్నారని, తెలంగాణను వ్యతిరేకించే మోడీకి గులామైన కిషన్‌రెడ్డికి తెలంగాణలో ఉండాల్సిన అర్హత లేదని, వెంటనే గుజరాత్‌కు వెళ్లిపోవాలన్నారు. ఆయన తనని సోనియాకు గులాంగా ఉన్నానని అన్నారని, అవును.. ఎంతో మంది తెలంగాణ కోసం అమరులైన బిడ్డల త్యాగాలను చూసి, ఏపీలో కాంగ్రెస్ చచ్చిపోతదని తెలిసినా తెలంగాణ ఇచ్చిన అమ్మ సోనియమ్మ అని, ఆమెకు మేమందరం గులాంలమేనన్నారు. అది మేం ఆత్మగౌరవంగానే భావిస్తున్నామన్నారు. కాళోజీ ఉంటే కిషన్‌రెడ్డి, కేసీఆర్‌ను పొలిమేరల్లో పాతిపెట్టేటోడన్నారు. జయశంకర్ సార్‌ను పదేండ్లపాటు సిద్ధాంతకర్తగా చెప్పుకొని ఆయన స్వగ్రామం అక్కంపేటను కేసీఆర్ రెవెన్యూ గ్రామంగా చేయలేకపోయారని, ఆ పని తమ ప్రభుత్వం చేసిందన్నారు.

మహిళాభివృద్ధే రాష్ట్రాభివృద్ధి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మహిళాభివృద్ధే రాష్ట్రాభివృద్ధి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రూ.6 వేల కోట్లను మంజూరు చేసి ఒకేరోజు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం దేశంలో ఎక్కడా జరగలేదని, తెలంగాణలోనే సాధ్యమైందన్నారు. ఒకే ఏడాదిలో రూ.25 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇవ్వాలని, వచ్చే ఐదేండ్లలో లక్ష కోట్లు ఇచ్చేలా కృషి చేస్తున్నామన్నారు. 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తిని మహిళా సంఘాలకు ఇవ్వడానికి ఈరోజు ఒప్పందం జరుగుతుందని తెలిపారు.

పెట్టుబడిని బ్యాంకులతో ఇప్పించి, ఉత్పత్తిని ప్రభుత్వమే కొనుగోలు చేసి మహిళలను కోటీశ్వరులుగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్‌లో కుర్చీ వేసుకొని ఇండ్లు కట్టిస్తనని మాటలు చెప్పి వెళ్లిపోయిండని, కుర్చీ వేసుకుంది లేదు.. కట్టించింది లేదన్నారు. చివరకు కనపడకుండా పోయాడన్నారు. వరంగల్‌లో కాళోజీ కళాక్షేత్రానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆరు నెలల్లోనే నిధులిచ్చి పూర్తి చేశారన్నారు. ఇది మా ప్రభుత్వ నిబద్ధత అన్నారు.

ఈ సభలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, చీఫ్ సెక్రెటరీ శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, విప్ రాంచందర్‌నాయక్, వరంగల్ ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, మురళీనాయక్, యశస్వినీరెడ్డి, డీసీసీబీ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు, కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, వక్ఫ్‌బోర్డు చైర్మెన్ ఖుస్రూపాషా బియాబాని, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మహ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

సాగు భూముల్లోనే ఫార్మా!

(మొదటిపేజీ తరువాయి)

వెళ్తున్న వివిధ పార్టీల నేతలను, ప్రజాసంఘాల నేతలను పోనీయకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. ఫార్మా విలేజీ ఏర్పాటు చేసే ప్రాంతాలు, దాడి జరిగిన ప్రాంతాలు కాంగ్రెస్ పార్టీకి బలం ఉన్న ప్రాంతాలని సమాచారం. అక్కడే రైతులు ఫార్మాకు భూములు ఇచ్చేందుకు ససేమిరా అనడం గమనార్హం. అయితే ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా విలేజ్‌ల విషయంలో పక్కా ప్రణాళికతో ముందుకు పోతామని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. ఫార్మా విలేజ్‌కు భూసే కరణలో వివాదాలు తలెత్తినా.. రైతులకు నచ్చజెప్పి ఒప్పించడం ద్వారా ముందుకెళతామని అధికార కాంగ్రెస్‌పార్టీ నేతలు, ప్రభుత్వవర్గాలు అంటున్నాయి.

ఫార్మాకే ప్రాధాన్యత కాదు...

రాష్ట్ర ప్రభుత్వం ఇదే ప్రాంతంలో ఒక దశలో ఫార్మా కంపెనీ కాకుండా.. సిల్క్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేస్తామనే ఆలోచన కూడా చేసింది. కానీ కొన్ని రాజకీయ పరిణామాల దృష్ట్యా ఫార్మాకు ప్రాధాన్యత ఇస్తూ.. భూములు సేకరించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు రైతులతో బహిరంగ చర్చలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు కూడా చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన అధికారులను "మా భూములు ఇచ్చేది లేదు... ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని" అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికారులపై దాడి జరిగింది. ప్రస్తుతం ఫార్మా ఒక్కటే గాకుండా అనేక కంపెనీలు, సంస్థలు వస్తాయని ప్రచారం జరుగుతోంది. మొదట్లో ఎకరానికి రూ. పది లక్షలు ఇస్తారని ప్రచారం జరిగినా.. ఇప్పుడు ఎకరానికి రూ. 16 లక్షలు, ఇంట్లో నాలుగైదు కుటుంబాలు ఉంటే ఒక్కో కుటుంబానికి 125 గజాల స్థలం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధపడినట్టుగా తెలుస్తోంది. దీనిని ఆ పార్టీకి చెందిన ముఖ్యనేతలు లీకులు ఇస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి.

అభివృద్ధి పేరుతో సాగు భూములు ఎలా తీసుకుంటారు?

ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడం భాగానే ఉన్నప్పటికీ.. అభివృద్ధి పేరుతో పేదల భూములు లాక్కోవడం ఏంటి అన్నది రైతుల ఆవేదన. దుద్యాల మండల పరిధిలోని మూడు రెవెన్యూ గ్రామాల పరిధిలో సుమారు 1,314 ఎకరాల భూమిని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో 676.25 ఎకరాల పట్టా భూమి ఉండగా, 637.36 ఎకరాలు అసైన్డ్ భూములు ఉన్నాయి. ఈ భూములు మూడు రెవెన్యూ గ్రామాలు, రెండు తండాల పరిధిలో ఉన్నాయి. లగచర్ల రెవెన్యూ గ్రామ పరిధిలో 677.27 ఎకరాలు ఉండగా ఇందులో పట్టా భూములు 521.22 ఎకరాలు, 156.05 ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయి. ఇందులో అత్యధికంగా రోటిబండతాండకు సంబంధించిన భూములు ఎక్కువగా ఫార్మా విలేజ్‌లో పోనున్నాయి. హకీంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో, హకీంపేట, పులిచింతకుంట తండా గ్రామాలకు సంబంధించి 506.13 ఎకరాలు ఉండగా ఇందులో అసైన్డ్ భూములు 351.34 ఎకరాలు, పట్టా భూములు 155.03 ఎకరాలు ఉన్నాయి. ఇక్కడ పులిచింతకుంట తండాను పూర్తిగా అక్కడి నుంచి లిఫ్టు చేయాల్సి ఉంది. పోలేపల్లి రెవెన్యూ గ్రామం పరిధిలో 130.21 ఎకరాల ఉండగా.. ఇందులో మొత్తం అసైన్డ్ భూములు ఉన్నాయి. ప్రస్తుతం ఈ భూములను రైతుల నుంచి తీసుకోవడానికి ప్రభుత్వం ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఇందుకు లగచర్ల రెవెన్యూ పరిధిలోని రైతులకు నోటీసులు ఇచ్చినట్టు అధికారులు చెబుతున్నప్పటికీ.. రైతులు మాత్రం ఎలాంటి నోటీసులూ అందలేదని చెబుతున్నారు.

సాగు భూముల్లో ఫార్మా వొద్దు..

ప్రస్తుతం ప్రభుత్వం ఫార్మా విలేజ్‌కు తీసుకోవాలని నిర్ణయించిన భూములన్నీ రైతులు సాగు చేస్తున్నారు. ఈ భూములను ప్రభుత్వం తీసుకుంటే తమ బతుకులు అగమ్యగోచరమేననీ ఆ రైతు కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. 'మా పూర్వీకులు మాకు ఇచ్చిన భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తూ.. మా పిల్లలను సాదుకుంటున్నాం. ఈ భూములను ప్రభుత్వానికి ఇస్తే.. మా పిల్లల బతుకులు ఏంటీ?. మా భూములు లాక్కుంటే ఇక్కడ ఉండడానికి అవకాశం లేనప్పుడు.. మాకు ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చేదెట్లా.. మేము ఉద్యోగం చేసెదెట్లా... ఇవన్నీ మమ్మల్ని నమ్మించి గొంతు గోసే ముచ్చట్లు తప్పా.. మమ్మల్ని ఉద్ధరించేవిగా ఏమీ లేవు. మా భూములు ఇచ్చేది లేదు' అని ఆ తండాల రైతు కుటుంబాలు అంటున్నాయి.

బలవంతంగా లాక్కునే ప్రయత్నం వద్దు

ఫార్మా విలేజ్‌కు సంబంధించిన భూ సేకరణ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాలి. రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కోవడానికి ప్రయత్నం చేయొద్దు. 2013 చట్టాన్ని అమలు చేస్తూ.. రైతులను ఒప్పించి భూ సేకరణ చేపట్టాలి. 2017 భూ సేకరణ సవరణ చట్టాన్ని అమలు చేస్తే ఊరుకునేది లేదు. రైతులకు న్యాయం చేయాలి.

- ఆర్.మహిపాల్, సీపీఐ (ఎం) వికారాబాద్ జిల్లా కార్యదర్శి

పోలీసు బందోబస్తుతో.. ఫోర్త్ సిటీ రోడ్డు నిర్మాణానికి భూ సర్వే

- రైతులకు సమాచారం లేకుండా భూముల కొలతలు
- లబోదిబోమంటున్న రైతులు



నవతెలంగాణ-కందుకూరు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫోర్త్ సిటీలోకి రోడ్డు నిర్మాణం కోసం పోలీసుల బందోబస్తుతో అధికారులు మంగళవారం భూ సర్వే చేపట్టారు. రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వే చేపట్టడంతో వారు లబోదిబోమంటున్నారు. తమ పొలాల్లో సర్వే జరుగుతున్న సమాచారం తెలుసుకున్న రైతులు.. తమకు తెలియకుండా సర్వే ఎలా చేస్తారని రైతులు అధికారులను ప్రశ్నించారు. 330 అడుగుల రోడ్డు కాకుండా 200 అడుగుల రోడ్డు నిర్మాణం చేపట్టాలని, తద్వారా తమ భూమి ఎక్కువ నష్టం కాదని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, ఏసీపీ లక్ష్మీకాంతరెడ్డి, కందుకూరు సీఐ సీతారాం, మహేశ్వరం సీఐ, కందుకూరు, మహేశ్వరం ఎస్ఐలు, తహసీల్దార్ గోపాల్ బందోబస్తులో పాల్గొన్నారు. లగచర్ల ఘటన నేపథ్యంలో అధికారులు, పోలీసులు, ముందస్తుగానే అప్రమత్తమయ్యారు. సర్వే చేస్తున్న ప్రాంతానికి రైతులను రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. నాలుగు రోజుల నుంచి అధికారులు రోడ్డు నిర్మాణం కోసం భూ సర్వే చేస్తున్నారు. అప్పటినుంచి రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమ భూములు తమకు తెలియకుండా భూ సర్వే ఎలా చేస్తారని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ. 4 కోట్లు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

అమీన్‌పూర్ మున్సిపాల్టీలో 'హైడ్రా' తనిఖీలు

- చెరువుల అలుగులు, తూముల పరిశీలన
- ఫిర్యాదుల మేరకే చెకింగ్,
- పెద్దచెరువు విస్తీర్ణంపైనా విచారణ: హైడ్రా కమిషనర్ రంగనాథ్



నవతెలంగాణ-అమీన్‌పూర్

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని చెరువులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. అమీన్‌పూర్ పెద్దచెరువు, శంభునికుంట, పద్మావతినగర్ కాలనీ, వెంకటరమణ కాలనీవాసుల ఫిర్యాదు మేరకు పర్యటించిన కమిషనర్.. చెరువుల అలుగులు, తూములను పరిశీలించారు. పెద్ద చెరువు విస్తీర్ణంపైనా స్థానికులనడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకట రమణ కాలనీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దచెరువు విస్తీర్ణం 99 ఎకరాలు ఉందని, చెరువు అలుగులు, తూములు మూసివేయడంతో చెరువులోకి వచ్చే నీరంతా బయటకు వచ్చి అనేక మంది ప్లాట్లు మునిగిపోయాయనే ఫిర్యాదు మేరకు పరిశీలించామన్నారు. ప్రభుత్వంతో చర్చలు జరిపి ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పద్మావతి నగర్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డి కబ్జాపై ఫిర్యాదు వచ్చిందని, సర్వే చేయించి న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. ఇదే కాలనీకి ఆనుకుని ఉన్న హెచ్‌ఎంటీ స్వర్ణపురి కాలనీలో పార్కు కబ్జా అయినట్టు తెలిసిందన్నారు. శంభునికుంట చెరువు రెండు భాగాలుగా విభజించబడిందని, ఎఫ్‌టీఎల్‌లో భవనాలు నిర్మించారని, వీటిపై ఎన్‌జీటీలో ఉన్న కేసులను కూలంకుశంగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెంకట రమణ కాలనీలో గోల్డెన్ కీ వారు కబ్జా చేసిన పార్కు స్థలాలను హైడ్రా అధికారులు ఇది వరకే సర్వే చేశారని, మరోసారి పరిశీలించి పార్కులు, ఓపెన్ స్థలం కబ్జా అయినట్టు నిర్ధారణ అయితే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. హైడ్రా ప్రధాన ఉద్దేశం చెరువుల పునరుద్ధరణ, రోడ్లను, పార్కులను ఆక్రమించకుండా చర్యలు తీసుకోవడమేనని, ఫిర్యాదు వచ్చిన వాటన్నింటిపై సర్వే చేయించి మూడు నెలల్లో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పర్యటనలో ఆయన వెంట వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

దాడులను ప్రోత్సహించడం సరికాదు

మేయర్ భర్తపై దాడిని ఖండించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగర మేయర్ దండు నీతు కిరణ్ భర్త దండు శేఖర్‌పై నగరంలోని నాగారం ప్రాంతంలో సోమవారం దాడి చేసి హత్యా ప్రయత్నం చేయటాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్‌బాబు తెలిపారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దాడులు చేయటం, హత్యాప్రయత్నాలు చేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, చర్చలు, చట్టసభల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవటానికి ఆవకాశం ఉందని తెలిపారు. అయితే కొద్దిమంది రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ప్రజల ఆస్తులను, భూములను స్వాధీనం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. దాంతోపాటు ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్నారని, అటువంటి వారిపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం సకాలంలో చర్యలు తీసుకుంటే ఈ రకమైన అలజడలు జరగవని తెలిపారు. దండు శేఖర్‌పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, నాయకులు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

నిందితుని అరెస్ట్.. రిమాండ్

కాగా మేయర్ భర్తపై దాడికి పాల్పడిన నిందితుడు ఆటో డ్రైవర్ అయిన షేక్ రసూల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. నాలుగు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టి మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్టు ఏసీపీ తెలిపారు.

మేయర్ భర్తను పరామర్శించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దండు శేఖర్‌ను మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్త పరామర్శించారు. దాడిని తీవ్రంగా ఖండించారు. నగర ప్రథమ పౌరురాలి భర్తకే రక్షణ లేకుంటే సామాన్య ప్రజలకు ఎలా రక్షణ కల్పిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, దాడికి పాల్పడిన నిందితుడిని, అందుకు ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మేయర్ దండు నీతు కిరణ్ కంటతడి పెట్టగా ఓదార్చారు.

చర్మం పొడిబారిపోతుందా..?

చలికాలం వచ్చిందంటే చాలు ప్రతి ఒక్కరి ముఖంపై పగుళ్ల సమస్యతో బాధపడుతుంటారు. అంతేకాదు... చర్మం, పెదవులు ఎక్కువగా పగులుతుంటాయి.

చలికాలంలో ముఖ్యంగా చర్మం పొడిబారకుండా ఉండాలంటే కొన్ని నియమాలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు.

ఈ కాలంలో చాలా మంది నీళ్లను తాగడం నిర్లక్ష్యం చేస్తారు. కానీ నీళ్లను చలికాలంలో ఎక్కువగా తాగాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చల్లటి నీళ్లను కాకుండా గోరు వెచ్చని నీళ్లను తాగితే ఎక్కువ ఉపయోగం.


ఈ కాలంలో రాత్రిపూట పడుకునేటప్పుడు తప్పకుండా ఆయిల్‌తో మర్దన చేసుకోవాలి. లేకుంటే మార్కెట్‌లో లభించే ఏదైన మాయిశ్చరైజర్‌లను అప్లై చేసుకోవాలి. ఇలా చేస్తే చర్మం పొడిబారకుండా ఉంటుంది.

అలాగే బైటకు వెళ్లేటప్పుడు తప్పకుండా స్కార్ఫ్ లను ధరించి వెళ్లాలి. స్కార్ఫ్ లేదా కర్చీఫ్‌లు, బైక్ ల మీద వెళ్లేటప్పుడు హెల్మెట్ లను ధరించాలి. బైట ఫుడ్‌ను వీలైనంత మానేస్తేనే మంచిది. ఆయిల్ ఫుడ్, జంక్ ఫుడ్ తింటే ముఖంపై మొటిమలు వస్తుంటాయి. అందుకే చాలా మందికి చలికాలంలో ముఖంపై మచ్చలు వస్తాయి.

ఉదయం పూట కూడా బయటకు వెళ్లేటప్పుడు సైతం.. బాడీకి మాయిశ్చరైజర్‌లు రాసుకోవాలి. వీలైనంతగా దుమ్ము, ధూళి, వాహనాల నుంచి వచ్చే పొగలకు దూరంగా ఉండాలి. మంచి హెల్తీఫుడ్, ఫ్రూట్స్ లను ఆహారంగా తీసుకోవాలి. ■

భారత్ హాకీ క్వీన్

రాణి రాయ్‌పాల్... కుల ఆధిపత్యం, సంప్రదాయాలకు పెట్టింది పేరుగా ఉన్న హర్యానా రాష్ట్రంలోని ఓ చిన్న పట్టణంలో పుట్టి పెరిగింది. ఆరేండ్ల వయసులో హాకీ పట్టుకుంది. అడ్డంకులను ఎదిరించి తొమ్మిదేండ్లకు అకాడమీలో శిక్షణ మొదలుపెట్టింది. అనతి కాలంలోనే బరిలోకి దిగి ఎన్నో పతకాలు కైవసం చేసుకుంది. ప్లేయర్‌గానే కాక భారత జట్టుకు కెప్టెన్‌గా అరుదైన విజయాలు సాధించి అతి చిన్న వయసులోనే భారత్ హాకీ క్వీన్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఆమె పరిచయం నేటి మానవిలో...



హర్యానాలోని ఎంతో ప్రసిద్ధి చెందిన గ్రాంట్‌ట్రంక్ రోడ్‌పై శాహాబాద్ అనే చిన్న పట్టణం రాణిది. దాదాపు 50 వేల జనాభా గల అలాంటి పట్టణాన్ని ఎవరూ పెద్దగా పట్టించుకోరు. కానీ ఆ పట్టణ అమ్మాయిలు ఆ ప్రాంతానికే ఓ గుర్తింపు తెచ్చారు. కుల ఆధిపత్యం, సంప్రదాయాలు, కట్టుబాట్లు, ఖాప్ పంచాయిత్‌ల నియమ నిబంధనలు అన్నింటినీ బద్దలు కొట్టి షార్ట్ స్కర్ట్స్‌తో అమ్మాయిలు హాకీ ఆడగలగడమే అక్కడ పెద్ద ఘనత. దేశమంతా ఆ పట్టణం గురించి చర్చించుకునేలా చేశారు. భారత హాకీ జట్టులో ఆ అమ్మాయిలు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే శాహాబాద్ నుంచే జూనియర్లు, సీనియర్లు కలిసి 45 మంది భారత హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారంటే ఆశ్చర్యం కలగకమానదు. వారు హాకీ స్టిక్ పట్టుకొని బరిలోకి దిగితే దుమ్ము రేగిపోవల్సిందే. అలాంటి గొప్ప చరిత్ర ఉన్న ప్రాంతం నుండి వచ్చిన మరో అమ్మాయి రాణి.

ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్‌గా...

రాణీ హాకీ జట్టులోకి వచ్చేటప్పటికి ఎంతో మంది సీనియర్లు ఆట నుండి పక్కకు తప్పుకుంటున్నారు. అలాంటి సమయంలో తన ఆటతో టీమ్ బెస్ట్ ప్లేయర్‌గా ఎదిగింది. అంతేకాదు 15 ఏండ్ల పాటు ఆ జట్టు బరువు బాధ్యతలు మోసింది. ఒంటి చేత్తో కీలక విజయాలు దేశానికి అందించింది. అంతర్జాతీయ హాకీలో అరంగేట్రం చేసిన ఏడాది తర్వాత రష్యాలో జరిగిన చాంపియన్స్ చాలెంజ్ టోర్నమెంట్ అత్యధిక గోల్స్ సాధించడంతో పాటు యంగ్ ప్లేయర్ ఆఫ్ ద టోర్న్‌మెంట్‌గా నిలవడంతో ఆమె విజయప్రస్థానం మొదలైంది. తర్వాతి ఏడాదే అర్జెంటీనాలో జరిగిన వరల్డ్‌కప్‌లో ఐదు గోల్స్ కొట్టిన రాణి ఇక్కడా ఉత్తమ యంగ్ ప్లేయర్ ఆఫ్ ద వరల్డ్ కప్‌గా నిలిచింది. 19 ఏండ్ల వయసులో జూనియర్ వరల్డ్ కప్‌లో భారత జట్టు తొలిసారి పతకం సాధించడం(కాంస్యం)లో కీలక పాత్ర పోషించిన ఆమె ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్‌గా అగ్రభాగాన నిలిచింది.

ఇంత చిన్న అమ్మాయా...


రాణి తన అద్భుత ఆటతో మరెన్నో మెట్లు పైకెక్కి తన స్థాయిని పెంచుకుంది. ఆరేళ్ల వయసులోనే హాకీకి ఆకర్షితురాలైన ఆమె స్టిక్ చేతపట్టింది. మరో మూడేండ్ల తర్వాత స్థానిక హాకీ అకాడమీలో చేరిన అనంతరం రాణి ఒక్కసారిగా దూసుకుపోయింది. హర్యానా జట్టు తరపున స్కూల్ నేషనల్స్, ఆపై జూనియర్ నేషనల్స్‌లో ఆమె అసాధారణ ప్రదర్శన అందరినీ ఆకర్షించింది. ఒలింపిక్స్ క్వాలిఫయింగ్ టోర్నీ కోసం భారత సీనియర్ జట్టు ఎంపిక జరుగుతున్న సమయంలో ఆమె పేరు కూడా ప్రస్తావనకు వచ్చింది. ఇంత చిన్న అమ్మాయా... అంటూ తీవ్రంగా చర్చ సాగినా ఆటలో మేటిగా గుర్తించి సెలక్టర్లు ఎంపిక చేయక తప్పలేదు. ఫలితంగా 14 ఏండ్ల వయసులోనే భారత సీనియర్ జట్టు తరపున రాణి అంతర్జాతీయ హాకీలోకి అడుగు పెట్టింది. ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కురాలిగా రికార్డు సృష్టించింది.

కెరీర్ ఉన్నత స్థితిలో...

మైదానంలో రాణి చూపించిన పదునైన ఆట, చురుకుదనం ఆమెను ఇతర ప్లేయర్లకంటే భిన్నంగా అగ్రస్థానాన నిలబెట్టాయి. ఫార్వర్డ్‌గా కీలక గోల్స్ చేయడంతో పాటు మిడ్‌ఫీల్డర్‌గా కూడా రెట్టింపు బాధ్యతతో ఆడింది. 254 అంతర్జాతీయ మ్యాచ్‌లలో సాధించిన 120 గోల్స్ రాణిని ప్రపంచ అత్యుత్తమ హాకీ క్రీడాకారిణులలో ఒకరిగా నిలబెట్టాయి. 2009లో జరిగిన ఆసియా కప్‌లో రజతం సాధించిన భారత జట్టులో రాణి సభ్యురాలిగా ఉంది. ఆ తర్వాత 2017లో ఇదే టోర్నీలో జట్టు టైటిల్ సాధించడంలో కూడా ఆమెదే ప్రధాన పాత్ర. ప్రతిష్టాత్మక ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో ఆరేండ్ల వ్యవధిలో భారత జట్టు కాంస్య, రజత, స్వర్ణ పతకాలు గెలుచుకుంది. ఆ సమయంలో ప్లేయర్‌గా కెరీర్‌లో ఉన్నత స్థితిలో ఉన్న రాణి ప్రదర్శనే ఈ విజయాలకు కారణం అనడంలో ఎలాంటి సందేహం లేదు. 2014 ఆసియా క్రీడల్లో కాంస్యం సాధించిన జట్టులో కూడా రాణి సభ్యురాలు.

జట్టుపై ఆమె ప్రభావం

ప్రతి ప్లేయర్‌కి కెరీర్‌లో చెప్పుకోదగ్గ, అత్యుత్తమ క్షణాలు కొన్ని ఉంటాయి. రాణి సుదీర్ఘ కెరీర్‌లోనూ అలాంటివి చాలా ఉన్నాయి. 2019 ఆసియా క్రీడల్లో రాణి సారథ్యంలో జట్టు రజత పతకాన్ని గెలుచుకుంది. అదే ఏడాది జరిగిన వరల్డ్ కప్‌లో క్వార్టర్ ఫైనల్‌కి చేరిన జట్టు కామన్వెల్త్ క్రీడల్లో నాలుగో స్థానంలో నిలిచి త్రుటిలో పతకం కోల్పోయింది. 1980 తర్వాత 26 ఏండ్లకు 2016 రియో ఒలింపిక్స్‌కు భారత మహిళల హాకీ జట్టు అర్హత సాధించడంలో ప్లేయర్‌గా రాణిదే కీలక పాత్ర. ఆ ఈవెంట్‌లో టీమ్ విఫలమైనా జట్టుపై ఆమె ప్రభావం కొనసాగింది. అలా టీం లీడర్‌గా జట్టును సమర్థంగా నడిపించిన ఆమె 2020 టోక్యో ఒలింపిక్స్‌కు టీమ్ అర్హత సాధించేలా చేయగలిగింది. ఈ ఒలింపిక్స్‌లో ప్లేయర్‌గా, కెప్టెన్‌గా రాణి ప్రదర్శన ఎప్పటికీ మర్చిపోలేనిది. లీగ్ దశను దాటి హాట్ ఫేవరెట్ ఆస్ట్రేలియాపై క్వార్టర్ ఫైనల్లో సాధించిన సంచలన విజయంతో భారత సెమీస్‌కి చేరింది. కాంస్యపతక పోరులో చివరి వరకు పోరాడి 3-4తో బ్రిటన్ చేతిలో మన అమ్మాయిలు ఓడిపోయారు. అయితే ఈ నాలుగో స్థానం భారత మహిళల హాకీ చరిత్రలోనే అత్యుత్తమమైంది. ■



ప్రతిష్టాత్మక పురస్కారాలు

టోక్యో ఒలింపిక్స్ తర్వాత వరుస గాయాలు ఆమెను వరల్డ్ కప్‌కు, కామన్‌వెల్త్ క్రీడలకు దూరం చేశాయి. కోలుకొని తిరిగి జట్టులోకి వచ్చినా ఫిట్‌నెస్ సమస్యలు వెంటాడాయి. దాంతో 15 ఏండ్ల అసాధారణ కెరీర్‌కు గుడ్‌బై చెబుతూ రాణి ఇటీవల 29 ఏండ్లకే రిటైర్మెంట్‌ను ప్రకటించింది. తన ప్రదర్శనకుగాను అర్జున, ఖేల్‌రత్న, పద్మశ్రీ వంటి ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకుంది. భారతీయ రైల్వే రాయబరేలీలోని కొత్త హాకీ స్టేడియానికి రాణి పేరు పెట్టి ఆమెపై గౌరవాన్ని ప్రదర్శించింది. రాణి ఘనకీర్తిని గుర్తిస్తూ ఆమె ధరించిన 28 నంబర్ జెర్సీని ఇకపై ఎవరూ వాడకుండా హాకీ ఇండియా దానికీ రిటైర్మెంట్‌ను ఇవ్వడం విశేషం.

కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చెల్లదు

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకమన్నారు. ఈ వ్యాజ్యాలను 2017లో దాఖలు చేయగా అప్పటి నుంచి హైకోర్టులో విచారణ జరుగుతున్నది. ఇప్పుడు జీవోను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పు వల్ల ఇప్పటికే క్రమబద్ధీకరణ అయిన ఉద్యోగులకు ఎలాంటి నష్టం ఉండదు. క్రమబద్ధీకరణ అయిన వాళ్లను సర్వీస్ నుంచి తొలగించ వద్దని హైకోర్టు తీర్పులో తేల్చి చెప్పింది. ఈ తీర్పు ప్రకారం ఇక ముందు భర్తీ చేసే ఉద్యోగాలన్నీ చట్ట ప్రకారం చేయాలనీ, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయరాదని స్పష్టం చేసింది. ఇకపై కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకుండా ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ల ద్వారా చట్టబద్ధంగా మాత్రమే చేయాలని ఆదేశించింది. ఉద్యోగ నియామకాలకు ఎడ్యుకేషన్ సర్వీస్ రూల్స్ ఉన్నాయనీ, దాన్ని ఉల్లంఘిస్తూ సెక్షన్ 10 ఏ ఉందని పేర్కొంది. ఉద్యోగ నియామకాలకు రెండు సమాంతర ఉత్తర్వులు ఉండటానికి వీల్లేదని నొక్కి చెప్పింది. జీవోను పునర్‌వ్యవస్థీకరణ చట్టం కింద తెచ్చామనడం చెల్లదని ప్రకటించింది. 'కాంట్రాక్ట్ విధానంలో నియమితులై క్రమబద్ధీకరణ జరిగిన వాళ్లను పిటిషనర్లు ప్రతివాదులుగా చేర్చలేదు. వాళ్లను సర్వీసు నుంచి తొలగించాలని కూడా కోరలేదు. వాళ్లంతా 2009లో నియమితులయ్యారు. 2016లో రెగ్యులరైజ్ అయ్యారు. ఈ పరిస్థితుల్లో వాళ్ల సర్వీసులను రద్దు చేయాలని ఉత్తర్వులు జారీ చేయలేం. 5500 మందికిపైగా నియమితులైన వాళ్లను కొనసాగించాలి. అయితే ఇకపై ఈ తరహాలో నియామకాలు చేయడానికి వీల్లేదు. 1994 నాటి చట్టంలో సెక్షన్ 10ఏను చేర్చుతూ 2016లో జీవో 16 జారీ చేయడం చెల్లదు. సెక్షన్ 10ఎను చేర్చి కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజేషన్ చేయడం రాజ్యాంగ విరుద్ధం. చట్టబద్ధమైన నిబంధనలు ఉన్నప్పుడు వాటికి సమాంతరంగా భిన్నమైన నిబంధనలను చేర్చడానికి వీల్లేదు. కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు సర్కార్ ఎంచుకున్న మార్గం సబబుకాదు' అని తీర్పులో పేర్కొంది.

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తేయాలి

(మొదటిపేజీ తరువాయి)



ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించడంలో భాగంగా హైదరాబాద్‌లోని ఆర్టీసీ బస్ భవన్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వీఎస్.రావు, ఎం.వెంకటేష్ మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛినం చేయడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆందోళనలపై ఆంక్షలు విధించిందన్నారు. కార్మికులు ప్రశ్నించకుండా అణచివేయడం, ఆర్టీసీని తమ ఇష్టారాజ్యంగా నడపడానికి ఆ నిర్ణయం తీసుకున్నదని విమర్శించారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న డిపో మేనేజర్ల నుంచి ఉన్నతాధికారుల వరకు ఎవరికి వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

పని గంటలు పెంచి కార్మికులపై విపరీతంగా భారం వేశారన్నారు. వారంలో ఆరు రోజులు సింగిల్ క్రూ డ్యూటీలు చేస్తున్నారని వాపోయారు. సిబ్బంది సరిపోను లేరని, ఆఫ్‌లు క్యాన్సల్ చేయడంతోపాటు డబుల్ డ్యూటీలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్యూటీ ముగిశాక కూడా మరో ట్రిప్ వేయాలని వేధిస్తున్నారన్నారు. వీటిల్లో మహిళా ఉద్యోగులకు కూడా ఎలాంటి మినహాయింపులూ ఉండటం లేదన్నారు. నెలకు నాలుగు డబుల్ డ్యూటీలు కచ్చితంగా చేయాలని, అలా చేయనిపక్షంలో సెలవులు ఇవ్వబోమని, చర్యలు తీసుకుంటామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పర్మినెంట్ డ్యూటీ చార్టులో మార్పులు చేస్తామని ఓ డిపో మేనేజర్ బహిరంగంగా నోటీసు బోర్డులు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే తరహాలో అనేక మంది డిపో మేనేజర్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. సిబ్బంది కొరత ఉంటే రిక్రూమెంట్ చేయకుండా కార్మికులను వేధించడం సరైన పద్ధతి కాదన్నారు. తక్షణమే ఇటువంటి చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆర్టీసీలో యూనియన్ల కార్యకలాపాలను అనుమతిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇంతవరకు హామీ అమలు చేయలేదన్నారు. పైగా బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన వెల్ఫేర్ కమిటీల్లో కొత్త వారితో నియమించాలని ఆర్టీసీ ఆదేశించడం ద్వారా కార్మికుల ఉద్యమంపై అంక్షలు ఎత్తివేసే ఉద్దేశం లేదని చెప్పకనే చెప్పిందన్నారు.

రవాణాశాఖ మంత్రి ఇంతవరకు కార్మిక సంఘాలతో ఒక్కసారి కూడా సమావేశం జరపలేదన్నారు. 2017 వేతనాల పెంపుదల కూడా ఏకపక్షంగానే ప్రకటన చేసి ఏరియర్స్‌ను రిటైర్మెంట్ సమయంలో చెల్లిస్తామని ప్రకటించి అన్యాయం చేశారని తెలిపారు. ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఎస్ఆర్బీఎస్, పీఎఫ్, ఎస్‌బీటీ ట్రస్టులకు కార్మిక సంఘాల భాగ్యస్వామ్యంతో బోర్డ్ ఆఫ్ ట్రస్టీను ఏర్పాటు చేయాలని కోరారు. క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీకి ఎన్నికల నిర్వహించేందుకు సహకరించాలన్నారు. ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం చేయాలన్నారు. ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులను పునరుద్ధరించాలని, కార్మికులపై వేధింపులు ఆపాలని, ప్రజా అవసరాల మేరకు బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు.

ఈ మహాధర్నాలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయలక్ష్మి, రమ, ఆర్టీసీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.జగిత్యాల ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు బొమ్మెన సురేష్ మాట్లాడుతూ.. ఆర్టీసీలో కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఆర్టీసీ బస్ డిపో ముందు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఆర్టీసీ డిపో వద్ద ధర్నా చేశారు. భద్రాచలం మండలంలోనూ ధర్నా నిర్వహించారు. సంగారెడ్డి ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా డీఎం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

ప్రభుత్వానికి భయమెందుకు?

(మొదటిపేజీ తరువాయి)

ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు మనుగడ సాగించలేదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అఖిలపక్ష నాయకులు, ప్రజా సంఘాల నాయకులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. లగచర్లలో అధికారులపై దాడి ఘటన పూర్తి బాధ్యత పోలీసులదేనని తెలిపారు. రాష్ట్రంలో నియంత పాలన పోయి.. ప్రజా పాలన వచ్చిందని చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి లగచర్ల బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న వారిని అరెస్టు చేయడాన్ని ఏమంటారో చెప్పాలని అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న రాజకీయ విభేదాలతో.. లగచర్ల రైతుల సమస్యను ముందు పెట్టుకుని రాజకీయ కక్ష సాధింపులు చేయడం తగదన్నారు. రైతులను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. శోభన్ నాయక్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహిపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంకటయ్య, జిల్లా నాయకులు బుగ్గప్ప, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు జటావత్ శ్రీనివాస్ నాయక్, సీఐటీయూ ఉపాధ్యక్షులు చంద్రయ్య, నాయకులు శ్రీనివాస్, సత్తయ్య, రఘురాం, శేఖర్ పాల్గొన్నారు.

ప్రజాసంఘాల నాయకుల అరెస్టును ఖండిస్తున్నాం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజనులను పరామర్శించడానికి వెళ్తున్న క్రమంలో ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా ఖండించింది. తంకిమెట్లలో అరెస్టు చేసి బొంరాస్‌పేటకు తరలించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు, రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటయ్య, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. శ్రీరాం నాయక్, ఎం. ధర్మా నాయక్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, జిల్లా నేతలు శ్రీను నాయక్, వెంకటయ్య, మహిపాల్, తదితరులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. మంగళవారం ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య, ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, బి.పద్మ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, ప్రభుత్వాధికారులపై దాడికి పాల్పడిన ఘటనను ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాల్సిందేనని పేర్కొన్నారు. అయితే, గిరిజనులకు, దళితులకు చెందిన సాగు భూములను లాక్కోవడం దుర్మార్గమని తెలిపారు. ఫార్మా కోసం భూ సేకరణ జరుగుతున్న గ్రామాల్లో ఇంటర్నెట్‌ను బంద్ చేయడం, సెల్‌ఫోన్లను ట్యాపింగ్ చేయడం, పేదలను నిర్బంధించడం ప్రజల జీవించే, మాట్లాడే హక్కులను హరించడమే అవుతుందని తెలిపారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని తొలగించి ప్రజాస్వామ్య వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు.

కొడంగల్ కోర్టులో లొంగిపోయిన భోగమోని సురేష్

నవతెలంగాణ-కొడంగల్

వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులపై జరిగిన దాడి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. దాడి ఘటనలో ఏ2 నిందితుడు భోగమోని సురేష్ మంగళవారం కొడంగల్ కోర్టు ఎదుట లొంగిపోయాడు. దీంతో సురేశ్‌ను విచారించేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సురేశ్‌కు కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది.

నేడే "మహా"సంగ్రామం

(మొదటిపేజీ తరువాయి)

(శరద్ పవర్) 86, సీపీఐ(ఎం) 3, ఇతరులు 3 స్థానాల్లో పోటీ

ఇతరులు : బీఎస్పీ 237 స్థానాలు, ఎంఐఎం 17 స్థానాల్లో పోటీ

వీరిలో స్వతంత్రులు : 2,086 మంది

150 నియోజకవర్గాల్లో రెబల్స్ పోటీ

మొత్తం ఓటర్లు : 9,63,69,410

పోలింగ్ బూత్‌లు : 1,00,186

జార్ఖండ్‌లో రెండో విడత 38 స్థానాలకు పోలింగ్ జరగనున్నది. 528 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

వాతావరణ నిధి, ఉక్రెయిన్‌పై కుదరని రాజీ

గాజా, లెబనాన్‌ల్లో సమగ్ర కాల్పుల విరమణ : జీ -20 పిలుపు

పలు దేశాల నేతలతో మోడీ ద్వైపాక్షిక భేటీలు

రియో డీ జెనీరో : ఇక్కడ జరుగుతున్న జీ 20 సదస్సు నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఇటలీ, ఇండోనేషియా, నార్వే, పోర్చుగల్, ఈజిప్ట్, దక్షిణ కొరియా సహా పలు దేశాల నేతలతో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు చేపట్టాల్సిన చర్యలు, మార్గాలపై చర్చించారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపినాథ్, యురోపియన్ యూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌లతో కూడా మోడీ భేటీ అయ్యారు. నైజీరియాలో రెండు రోజుల పర్యటన ముగించుకుని ఆదివారం ఇక్కడకు వచ్చిన మోడీ సోమవారం ఇటలీ ప్రధాని మెలోనితో సమావేశమై రక్షణ, భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో ఇరు దేశాల మధ్య బంధాన్ని పటిష్టపరుచుకునేందుకు గల మార్గాలపై చర్చించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు కూడా పెట్టారు. ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థల ప్రయోజనాల కోసం కూడా ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని మెలోని ఆకాంక్షించారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొ సుబియాంటో, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌లతో కూడా మోడీ సమావేశమయ్యారు. రోదసీ, ఇంధన రంగాల్లో కలిసి పని చేయడంపై మాక్రాన్‌తో చర్చించారు. భారత్-ఇండోనేషియా దౌత్య సంబంధాలకు 75ఏళ్ళు పూర్తయిన నేపథ్యంలో ఈ సంబంధాలను మరింత పటిష్టపరుచుకునేందుకు కృషి చేయాలని ఇరువురు నేతలు అభిలషించారు.

వాతావరణం, ఉక్రెయిన్‌పై రాని ఏకాభిప్రాయం

రియో సదస్సులో వాతావరణ మార్పులపై జరిగిన చర్చల్లో జీ 20 నేతలు ఏకాభిప్రాయానికి రావడంలో విఫలమయ్యారు. ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలోకూడా ఈ విభేదాలు తీవ్రంగా ప్రస్ఫుటమయ్యాయి. అజర్‌బైజాన్ రాజధాని బాకూలో జరుగుతున్న కాప్ 29 చర్చల్లో ప్రతిష్టంభన నెలకొందని, దాన్ని పరిష్కరించేందుకు చొరవలు తీసుకోవాల్సిందిగా ఐక్యరాజ్య సమితి సంపన్న దేశాల నేతలకు విజ్ఞప్తి చేసింది. జీ 20 సదస్సుకు ముందుగానే యుఎన్ క్లైమేట్ చీఫ్ ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. అయినా ఫలితం లేకపోయింది. ఎవరు చెల్లించాలనే విషయమై జీ 20 సభ్యులు చీలిపోయారు. ఎలాంటి హామీలివ్వడానికి తిరస్కరించారు. అన్ని మార్గాలు, వనరుల నుండి లక్షలాది డాలర్లు రావాల్సిన అవసరం వుందని మాత్రమే చెప్పారు.

గాజా, లెబనాన్‌ల్లో సమగ్ర కాల్పుల విరమణలు జరగాలని జీ 20 పిలుపిచ్చింది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. అధిక సంపన్నులు, శతకోటీశ్వరులపై సమర్ధవంతమైన రీతిలో పన్నులు విధించేందుకు చర్యలు



తీసుకుంటామని హామీ కల్పించేందుకు పరస్పరం సహకరించుకోవాలని నేతలు ప్రతిన చేశారు. పన్ను అధికారుల నుండి తప్పించుకోకుండా నివారించేలా యంత్రాంగాలను కూడా రూపొందించాలని పేర్కొన్నారు.

యుద్ధాలతో పేద దేశాల ఇబ్బందులు : మోడీ

అంతర్జాతీయంగా సాగుతున్న ఘర్షణలు, యుద్ధాల కారణంగా ఆహారం, ఇంధనం, ఎరువుల సంక్షోభాలతో ప్రపంచంలోని పేద దేశాలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయని మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. జీ20 సదస్సులో భాగంగా తొలి రోజున 'ఆకలి, దారిద్ర్యంపై పోరాటం'పై జరిగిన సమావేశంలో మోడీ ప్రసంగిస్తూ పేద దేశాల ఆందోళనలు, ప్రాధాన్యతల పరిష్కారానికి జీ 20 కచ్చితంగా పెద్ద పీట వేయాలని కోరారు. అప్పుడు మాత్రమే మన చర్చలు విజయవంతమవుతాయని అన్నారు. ఈ దిశగా చేపట్టే చొరవలకు భారత్ పూర్తి తోడ్పాటునందిస్తుందని చెప్పారు. ఆఫ్రికా, ఇతర ప్రాంతాల్లో ఆహార భద్రత కోసం భారత్ తీసుకున్న చర్యలను ఈ సందర్భంగా మోడీ వివరించారు. ఆహార భద్రతే కాకుండా పోషకాహారంపై కూడా దృష్టి పెట్టామన్నారు. వివిధ దేశాలకు ఆహార ధాన్యాలు పంపుతున్నామన్నారు. మహిళల నేతృత్వంలో అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించినట్లు చెప్పారు.

ప్రజానుకూల నిర్ణయాలతో ముందుకు వెళుతున్న బ్రెజిల్ అధ్యక్షుడిని అభినందించారు. అంతకుముందు సదస్సును ప్రారంభిస్తూ బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వా ప్రసంగించారు.

చైనా, భారత విదేశాంగ మంత్రులు భేటీ

జీ 20 సదస్సులో భాగంగా చైనా, భారత విదేశాంగ మంత్రులు భేటీ అయ్యారు. కేంద్రమంత్రి జైశంకర్, చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యి తో సమావేశమయ్యారు. అనంతరం జైశంకర్ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. జీ 20 సదస్సులో భాగంగా చైనా కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో సమావేశమై పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. భారత్, చైనా సరిహద్దు ప్రాంతాల్లో బలగాల ఉపసంహరణ విషయంలో పురోగతి చోటు చేసుకుందని పేర్కొన్నారు. ఇతర ప్రపంచ దేశాల పరిస్థితులపై కూడా చర్చలు జరిపామని జైశంకర్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.



కాళోజీ కళాక్షేత్రంతో మరో మణిహారం

హనుమకొండలో కాళోజి కళాక్షేత్రాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

ప్రజాకవి కాళోజి కాంస్య విగ్రహం ఆవిష్కరణ

రూ.4601.15 కోట్ల అభివృద్ధి పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా / వరంగల్

కళలు, కళాకారులకు పుట్టినిల్లుగా పేరుగాంచిన ఓరుగల్లు కళామతల్లిసిగలో కాళోజీ కళాక్షేత్రం ప్రారంభంతో మరో మణిహారం తొడిగారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జిల్లా ప్రజలు కళాకారులు,కళాభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాళోజీ కళాక్షేత్రాన్ని మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మంగళవారం హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా హనుమకొండ కుడా గ్రౌండ్స్‌కు మధ్యాహ్నం 2.30 గంటలకు చేరుకున్నారు.అనంతరం పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అక్కడ నుంచి నేరుగా కాళోజీ కళాక్షేత్రానికి చేరుకున్నారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి కాళోజీ నారాయణరావు నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం కళాక్షేత్ర భవనాన్ని ప్రారంభించారు.కళాక్షేత్ర భవన కింది అంతస్తులో కాళోజీ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఫొటోలు, పురస్కారాలు, వస్తువులు ప్రదర్శించిన ఆర్ట్స్ గ్యాలరీని సందర్శించారు.ఈ సందర్భంగా కాళోజీ ఫౌండేషన్ ప్రతినిధి పొట్లపల్లి శ్రీనివాస్ రావు.. ముఖ్యమంత్రికి కాళోజీ జీవితం, అక్కడి వస్తువుల గురించి వివరించారు. ఆ తర్వాత ఆడిటోరియంలో కాళోజీ జీవిత విశేషాలతో నిర్మించిన లఘు చిత్రాన్ని కాళోజీ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి వీక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత అంపశయ్య నవీన్ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.డిజిటల్ పద్ధతిలో అక్కడినుంచే స్క్రీన్ ద్వారా హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించిన రూ.4601.15 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ (సీతక్క), కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ రాజకీయ సలహాదారు కే.కేశవరావు, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఎంపీలు బలరాంనాయక్, డాక్టర్ కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, యశస్విని రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ఎంఏయూడీ ప్రిన్సిపాల్ సెక్రెటరీ దానకిషోర్, రోడ్ల భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, సమాచార శాఖ కమిషనర్ డాక్టర్ హరీష్, విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, హన్మకొండ, వరంగల్ కలెక్టర్లు పీ.ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, కుడా చైర్మెన్ వెంకట్రామిరెడ్డి,జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే తదితరులు పాల్గొన్నారు.

క్రమంగా పెరుగుతున్న చలి

- సంగారెడ్డిలో 9.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో చలితీవ్రత క్రమంగా పెరుగుతున్నది. సంగారెడ్డిలో అత్యల్పంగా 9.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. సూర్యాపేట, వనపర్తి, ఖమ్మం, జోగులాంబ గద్వాల జిల్లాలు మినహా మిగతా అన్ని జిల్లాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 15 డిగ్రీలకు పడిపోయాయి. వచ్చే మూడు రోజుల పాటు కూడా చలితీవ్రత ఉండనున్నది. అది క్రమంగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. పగటి పూట ఉష్ణోగ్రతలు కూడా 35 డిగ్రీల లోపే(రంగారెడ్డి-36, జగిత్యాల 35.2 డిగ్రీలు మినహా) నమోదవుతున్నాయి. వచ్చే మూడు రోజుల పాటు గరిష్ట ఉష్ణోగ్రతలు మూడు నుంచి ఆరు డిగ్రీల మేర తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. తూర్పు, ఈశాన్య దిశలో రాష్ట్రం మీదుగా ఉపరితల గాలులు వీచే అవకాశముంది.

శ్రీలంకదే సిరీస్

కివీస్‌తో మూడో వన్డే వర్షార్పణం



పల్లెకల్ : న్యూజిలాండ్‌పై శ్రీలంక జోరు కొనసాగుతుంది. ఇటీవల టెస్టుల్లో ఆ జట్టును క్లీన్‌స్వీప్ చేసిన లంకేయులు.. తాజాగా వన్డే సిరీస్‌ను 2-0తో దక్కించుకున్నారు. మంగళవారం జరగాల్సిన మూడో వన్డే వర్షం కారణంగా రద్దుగా ముగిసింది. న్యూజిలాండ్ 21 ఓవర్లలో 112/1తో ఆడుతుండగా.. వర్షం ఆటకం కలిగించింది. ఎడతెరపి లేని వర్షంతో మ్యాచ్ సాగలేదు. తొలి వన్డేలో శ్రీలంక 45 పరుగుల తేడాతో, రెండో వన్డేలో 3 వికెట్లతో విజయాలు సాధించింది. దీంతో 2-0తో సిరీస్ సాధించింది. కుశాల్ మెండిస్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు.

షెఫాలీపై వేటు


ఆసీస్‌తో వన్డేలకు భారత జట్టు ఎంపిక



ముంబయి : యువ బ్యాటర్ షెఫాలీ వర్మ, పూజ వస్త్రాకర్‌కు సెలక్టర్లు షాక్ ఇచ్చారు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు షెఫాలీ వర్మ, పూజను ఎంపిక చేయలేదు. మంగళవారం సమావేశమైన బీసీసీఐ మహిళల సీనియర్ సెలక్షన్ కమిటీ ఆసీస్ పర్యటనలో మూడు వన్డేలకు భారత జట్టును ప్రకటించింది. వికెట్ కీపర్ రిచా ఘోష్ వన్డే ఫార్మాట్‌లో మళ్లీ చోటు దక్కించుకోగా.. తెలుగమ్మాయి అరుంధతి రెడ్డి జట్టులో స్థానం నిలుపుకుంది. ప్రియ పూనియ, హర్లీన్ డియోల్, మిన్నూ మణి, టిటాస్ సాధులకు సెలక్టర్లు పిలుపు అందించారు. బ్రిస్బేన్, పెర్త్ వేదికగా డిసెంబర్ 5, 8, 11న ఆసీస్, భారత్ మహిళలు వన్డే సిరీస్‌లో పోటీపడనున్నారు. హేమలత, శ్రేయాంక పాటిల్‌లకు సైతం జట్టులో చోటు దక్కలేదు. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీ నిలుపుకోగా.. స్మృతీ మంధాన వైస్ కెప్టెన్ బాధ్యతలు చూసుకోనుంది.

భారత మహిళల వన్డే జట్టు : హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతీ మంధాన (వైస్ కెప్టెన్), ప్రియ పూనియా, జెమీమా రొడ్రిగస్, హర్లీన్ డియోల్, యస్తికా భాటియా, రిచా ఘోష్, తేజల్, దీప్తి శర్మ, మిన్నూ మణి, ప్రియ మిశ్రా, రాధ యాదవ్, టిటాస్ సాధు, అరుంధతి రెడ్డి, రేణుక సింగ్, సైమ ఠాకూర్.

నితీశ్ అరంగేట్రం?



పెర్త్ : బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి అరంగేట్రం చేసే అవకాశం కనిపిస్తోంది. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ లేని బ్యాటింగ్ లైనప్ బలహీనంగా కనిపిస్తోంది. దీంతో పరుగుల వేటకు అనుగుణంగా పేస్ ఆల్‌రౌండర్‌గా నితీశ్ కుమార్ రెడ్డి పెర్త్ టెస్టులో ఆడనున్నాడు. అభిమన్యు ఈశ్వరన్, కెఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ సైతం తుది జట్టులో ఉండనున్నారు.బుమ్రా, సిరాజ్, ఆకాశ్ దీప్‌లు పేస్ బృందంలో ఉండనున్నారు. భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్టు శుక్రవారం నుంచి పెర్త్‌లో ఆరంభం కానుంది.

యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా కీలకం కానున్నారు. సీనియర్ స్పిన్నర్ అశ్విన్‌కు తుది జట్టులో చోటు లభించే అవకాశం కనిపించటం లేదు. గతంలో ఇక్కడ రాణించిన వాషింగ్టన్ సుందర్ సైతం తుది జట్టులో బెర్త్ కోసం పోటీపడుతున్నాడు.

ఫైనల్లో అమ్మాయిలు

- సెమీస్‌లో జపాన్‌పై 2-0తో గెలుపు
- నేడు చైనాతో భారత్ టైటిల్ పోరు
- మహిళల ఆసియా హాకీ చాంపియన్స్ ట్రోఫీ



పట్నా (బిహార్) : డిఫెండింగ్ చాంపియన్ టీమ్ ఇండియా దుమ్మురేపింది. మహిళల 2024 ఆసియా హాకీ చాంపియన్స్ ట్రోఫీలో అజేయ జైత్రయాత్ర కొనసాగించింది. మంగళవారం బిహార్‌లోని రాజ్‌గిర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన సెమీఫైనల్లో జపాన్‌పై భారత్ 2-0తో సూపర్ విక్టరీ సాధించింది. ఆటలో తొలి మూడు క్వార్టర్లలో ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. ఆఖరు 15 నిమిషాల ఆటలో రెండు సార్లు జపాన్ గోల్‌పోస్టును ఛేదించిన టీమ్ ఇండియా అమ్మాయిలు.. 2-0తో విజయాన్ని అందించారు. మరో సెమీఫైనల్లో చైనా 3-1తో మలేషియాపై గెలుపొందింది. నేడు జరిగే ఫైనల్లో చైనా, భారత్ టైటిల్ కోసం పోటీపడనున్నాయి. గ్రూప్ దశ మ్యాచ్‌లో చైనాపై భారత్ 2-0తో మెరుపు విజయం సాధించింది. హాకీ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో చైనా ఆరో స్థానంలో ఉండగా, భారత్ 9వ స్థానంలో కొనసాగుతుంది. నేడు టైటిల్ పోరులో ఆతిథ్య టీమ్ ఇండియా హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది.

ఆఖర్లో మెరుపుల్ : సెమీఫైనల్లో భారత్ ఆశించిన ప్రదర్శన చేయలేదు. జపాన్‌పై తొలి 45 నిమిషాల ఆటలో ఒక్క గోల్ చేయలేదు. పెనాల్టీ అవకాశాలను గోల్స్ మలచటంలో విఫలమైంది. ఆఖరు 15 నిమిషాల ఆటలో ఒత్తిడిని అధిగమించిన నవనీత్ కౌర్ భారత్‌కు తొలి గోల్ అందించింది. 48వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచింది. 56వ నిమిషంలో లాల్‌రెమిసియామి ఫీల్డ్ గోల్‌తో అదరగొట్టింది. దీంతో భారత్ 2-0తో తిరుగులేని ఆధిక్యం సాధించింది. గోల్స్ వేటలో సునెలిత, ప్రీతి దూబెలకు గ్రీన్ కార్డ్ ఎదురైనా.. భారత్ దూకుడు తగ్గలేదు. నేడు ఫైనల్లో దీపిక సెహ్రావత్, సంగీత కుమారి, ప్రీతి దూబె, నవనీత్ కౌర్, లాల్‌రెమిసియామిలపై భారీ అంచనాలు ఉన్నాయి.

అధ్యక్ష రేసులో జితేందర్ రెడ్డి, చాముండి

రేపు తెలంగాణ ఒలింపిక్ సంఘం ఎన్నికలు

నవతెలంగాణ-హైదరాబాద్

కోర్టు కేసులు, ఎలక్టోరల్ కాలేజ్‌లో నిబంధనల ఉల్లంఘనలు సహా ఐఓఏ నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు నడుమ ఎట్టకేలకు తెలంగాణ ఒలింపిక్ సంఘం (టిఓఏ) ఎన్నికలు గురువారం జరుగనున్నాయి. జూన్ 9న జరగాల్సిన ఎన్నికలు న్యాయస్థానం జోక్యంతో వాయిదా పడిన సంగతి తెలిసిందే. మే 25న ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ విడుదల చేసిన ఎలక్టోరల్ కాలేజ్ ప్రకారం టీఓఏ ఎన్నికల్లో 66 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పలు కారణాలతో ఇద్దరు సభ్యులకు ఓటు హక్కు నిరాకరించారు. సాధారణ మెజారిటీ కనీసం 34 ఓట్లు సాధిస్తే ఎన్నికల్లో విజయం సాధించవచ్చు. ఎల్బీ స్టేడియం ఆవరణలోని ఒలింపిక్ భవన్‌లో గురువారం ఉదయం 11.30 గంటలకు తెలంగాణ ఒలింపిక్ సంఘం ఎన్నికలు జరుగనున్నాయి. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సి ప్రవీణ్ కుమార్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నారు.



అధ్యక్ష రేసు ఆసక్తికరం : అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు మాత్రమే ఎన్నిక నిర్వహించనున్నారు. ఉపాధ్యక్ష పదవి (4), సంయుక్త కార్యదర్శులు (4), ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు (క్రీడా సంఘాలు 10, జిల్లా ఒలింపిక్ సంఘాలు 5) ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. ప్రెసిడెంట్ పదవి కోసం ఏపీ జితేందర్ రెడ్డి, వి. చాముండేశ్వరనాథ్ పోటీపడుతున్నారు. ఏపీ జితేందర్ రెడ్డి ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారుగా కొనసాగుతున్నారు. టీఓఏ అధ్యక్ష పదవి రేసులో రాష్ట్ర ప్రభుత్వం అండదండలు పుష్కలంగా ఉన్న జితేందర్ రెడ్డి వైపు ఎలక్టోరల్ కాలేజ్ ఉన్నట్టు తెలుస్తోంది. ప్రధాన కార్యదర్శి పదవికి మల్లారెడ్డి, బాబురావు పోటీపడుతున్నారు. కోశాధికారి పదవి కోసం సతీశ్ గౌడ్, ప్రదీప్ కుమార్ పోటీపడుతున్నారు. ఉపాధ్యక్షులుగా వేణుగోపాల్ చారి, సంజీవ్ రెడ్డి, అమిత్ సంఘీ, అప్పారావు... సంయుక్త కార్యదర్శులుగా జనార్ధన్ రెడ్డి, విజయ్ కుమార్, మహ్మద్ ఖాజ ఖాన్, ఉమేశ్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు.

'మెకానిక్ రాకీ' కచ్చితంగా సర్‌ప్రైజ్ చేస్తాడు



విశ్వక్‌సేన్

'గత నాలుగైదు ఏండ్లుగా జరుగుతున్న ఒక బర్నింగ్ పాయింట్‌ని ఈ సినిమాలో టచ్ చేశాం. అది స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది. అసలు ఇంతకాలం ఈ పాయింట్ ఎవరు ఎందుకు టచ్ చేయలేదనిపిస్తుంది' అని చెప్పారు హీరో విశ్వక్‌సేన్. ఆయన తాజాగా చిత్రం 'మెకానిక్ రాకీ'. నూతన దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలు. ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మించారు. ఈ చిత్రం ఈనెల 22న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో విశ్వక్ సేన్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

- 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి', ఈ సినిమా రెండు ఒకే సమయంలో చేశాను. ఆ సినిమా చేస్తున్నప్పుడు ఒక చిన్న భయం ఉండేది. ఈ సినిమాలో మేం చెబుతున్న పాయింట్‌తో ఇంకేదైనా సినిమా వస్తుందా అని ఒక చిన్న టెన్షన్ ఉండేది. కచ్చితంగా ఆ ఎలిమెంట్‌కి ప్రేక్షకులు సర్‌ప్రైజ్ అవుతారు. ఇది అన్ ప్రిడిక్టబుల్ మూవీ. ఊహించని విధంగా ఉంటుంది.
- ఈ సినిమా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది. సెకండ్ హాఫ్‌కి వచ్చేసరికి అడ్రినలిన్ రష్ ఉంటుంది. ఫస్ట్ హాఫ్‌కి, సెకండ్ హాఫ్‌కి జోనర్ మారుతుంది.
- సెకండ్ హాఫ్ మొదలైన పది నిమిషాల తర్వాత హై స్టార్ట్ అయిపోతుంది. ఫోన్ వస్తే కట్ చేసి జేబులో పెట్టుకునేంత మేటర్ ఉంది. మేం ట్రైలర్‌లో కథని పెద్దగా రివీల్ చేయలేదు. సినిమాలో చాలా కథ ఉంది. అందరూ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. రవితేజ చాలా స్మార్ట్ డైరెక్టర్. తను ఈ కథని తీయగలుగుతాడని బలంగా నమ్మాను. అద్భుతంగా తీశాడు. సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు డైరెక్టర్‌ని, రైటింగ్‌ని మెచ్చుకుంటారు.
- ఇది వాస్తవ సంఘటనలను బేస్ చేసుకుని, తీసిన సినిమా. ఈ సంఘటనలకు ప్రేక్షకులు బాగా కనెక్ట్ అవుతారు. జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బీజీఎం అదగొట్టేశాడు. పాటలన్నీ బాగా ఎంజాయ్ చేస్తారు.
- మీనాక్షి, శ్రద్ధా, నరేష్, రఘు, సునీల్.. ఇలా అన్నీ పాత్రలు ఈక్వెల్ ఇంపార్టెన్స్‌తో ఉంటాయి. ఇది కేవలం హీరో డ్రివెన్ ఫిలిం కాదు. స్క్రీన్ ప్లే రైటింగ్‌కి చాలా మంచి పేరు వస్తుంది. నిర్మాత రామ్ తాళ్లూరి చాలా ఓపికగా ఈ సినిమా చేశారు. ఆ కారణంగానే ఇంత మంచి ప్రొడక్ట్ వచ్చింది.
- 'మంచి క్వశ్చన్ కొట్టు.. గోల్డ్ కాయిన్ పట్టు'.. దీన్ని పాత్రికేయులు ఎవరైనా సరే మంచి ప్రశ్న వేస్తే ఇస్తాం (నవ్వుతూ). 'లైలా', సుధాకర్, అనుదీప్ సినిమాలు ప్యార్లల్‌గా జరుగుతాయి. 'కల్ట్' మార్చిలో స్టార్ట్ చేస్తాను.

నవచిత్రం

యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్



అల్లరి నరేష్

అల్లరి నరేష్ నటిస్తున్న యూనిక్ మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చల మల్లి'. 'సోలో బ్రతుకే సో బెటర్' ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వంలో హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించిన ఈ చిత్రం థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది. మేకర్స్ అధికారికంగా అనౌన్స్ చేసినట్లుగా, డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

క్రిస్మస్, న్యూ ఇయర్ హాలీడేస్ బెనిఫిట్ ఉంటుంది కాబట్టి సినిమా థియేటర్లలోకి రావడానికి ఇది పర్ఫెక్ట్ టైం. నరేష్ రగ్గడ్ న్యూ లుక్‌లో రిలీజ్ డేట్ పోస్టర్ అందరి దృష్టినిఇ ఆకర్షించింది. ఫస్ట్ లుక్, బర్త్ డే స్పెషల్ గ్లింప్స్, ఫస్ట్ గ్లింప్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అమృత అయ్యర్ కథానాయికగా కనిపించనున్న ఈ చిత్రానికి 'సీతారామం' ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం సమకూరుస్తున్నారు అని చిత్ర యూనిట్ తెలిపింది.

'ఇప్పటివరకు అల్లరినరేష్‌ని చూడని కోణంలో ప్రజెంట్ చేసే సినిమా ఇది. అలాగే కథాపరంగా కూడా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిస్తుంది. దర్శకుడు సుబ్బు ఈ కథని అత్యద్భుతంగా తెరకెక్కించారు. ఈసినిమా ఆయనతోపాటు మా అందరికీ మంచి పేరు తీసుకొస్తుంది. క్రిస్మస్ కానుకగా ఈ చిత్రాన్ని డిసెంబర్ 20న భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నాం. ఇది అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే సినిమా అవుతుందనే నమ్మకంతో ఉన్నాం' అని నిర్మాతలు తెలిపారు. రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ, మాటలు, దర్శకత్వం - సుబ్బు మంగదేవి, నిర్మాతలు - రాజేష్ దండా, బాలాజీ గుత్తా, స్క్రీన్ ప్లే: విప్పర్తి మధు, అడిషినల్ స్క్రీన్ ప్లే: విశ్వనేత్ర, సంగీతం- విశాల్ చంద్రశేఖర్, డీవోపీ- రిచర్డ్ ఎం. నాథన్, ఎడిటింగ్- ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైన్- బ్రహ్మ కడలి.

వాస్తవ కథతో 'రాజు వెడ్స్ రాంబాబు'



'నీది నాది ఒకే కథ', 'విరాట పర్వం' వంటి చిత్రాలతో అటు ప్రేక్షకులు, ఇటు విమర్శకుల ప్రశంసలు పొందిన దర్శకుడు వేణు ఉడుగుల. 'రాజు వెడ్స్ రాంబాబు' సినిమాతో ఆయన నిర్మాతగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. రాహుల్ మోపిదేవితో కలిసి డోలాముఖి సబాల్టర్న్ ఫిల్మ్స్, మాన్సూన్స్ టేల్స్ బ్యానర్‌పై ఈ సినిమాని ఆయన నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.

ఖమ్మం, వరంగల్ బోర్డర్ నేపథ్యంలో సాగే ఈ సినిమా వాస్తవ కథ ఆధారంగా తెరకెక్కింది. టైటిల్ గ్లింప్స్ లాంచ్ ప్రెస్‌మీట్‌లో నిర్మాత వేణు ఊడుగుల మాట్లాడుతూ,'సాయిలు నాతో మూడేళ్లుగా ట్రావెల్ చేస్తున్నాడు. ఒకరోజు వాళ్ళ ప్రాంతంలో జరిగిన ఒక ట్రూ ఇన్సిడెంట్‌ని బేస్ చేసుకుని ఒక కథ రాశానని చెప్పాడు. ఆ కథ విన్న తర్వాత నాకు ఒక అద్భుతమైన ఫీలింగ్ కలిగింది. కథలో ఉన్న ఇన్నోసెన్స్, కథ జరిగే ప్రాంతం, పాత్రలు, ఆ పాత్రల మధ్య సంఘర్షణ అన్ని నన్ను బాగా ఎట్రాక్ట్ చేశాయి. క్లైమాక్స్ మూడు రోజులపాటు నిద్రపోనివ్వలేదు. ఇంత వైవిధ్యమైనటువంటి ప్రేమ కథని నేనెప్పుడూ చూడలేదు, వినలేదు. ఈ కథని సినిమాగా తీయాలని స్ట్రాంగ్ ఇంటెన్షన్‌తో ఈటీవీ విన్ వాళ్లతో షేర్ చేయడం జరిగింది. వాళ్లు కూడా కథ విని, హ్యాపీగా ఫీలయ్యారు. ఈ కొలాబరేషన్‌తో మీ ముందుకు వచ్చాం. ఇప్పుడు టైటిల్ గ్లింప్స్‌ని రిలీజ్ చేశాం. ఇది మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

'ఇది రియల్ ఇన్సిడెంట్ బేస్డ్ కథ. పాత్రలన్నీ చాలా సహజంగా ఉంటాయి. ఇద్దరం కలసి ప్రొడ్యూస్ చేసి, థియేటర్స్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం. సినిమా తప్పకుండా అందరినీ గొప్పగా అలరిస్తుంది' అని ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ చెప్పారు. ఈటీవీ విన్ కంటెంట్ హెడ్ నితిన్ మాట్లాడుతూ, 'థియేటర్స్‌కి సత్తా ఉన్న కథని తీసుకెళ్దామని అనుకున్నాం. అందులో మేం చేస్తున్న మొదటి ప్రయత్నం 'రాజు వెడ్స్ రాంబాయి'. ఈ కథ విన్నప్పుడే థియేటర్స్ సినిమా అనుకున్నాం. గొప్ప థియేటర్స్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది' అని తెలిపారు.

'నేను అనుకున్న కథని స్క్రీన్‌మీదకి తీసుకొచ్చేందుకు వేణు ఊడుగుల సహకారం మరువలేనిది. ఈ కథ విని ఆయన నిర్మాతగా మారటం చాలా సంతోషంగా ఉంది. ఆయన నమ్మకాన్ని నిలబెట్టే సినిమా ఇది. వాస్తవ సంఘటనలతో తెరకెక్కే సినిమాలను ప్రేక్షకులు బాగా ఆదరిస్తారు. ఈ సినిమాని కూడా అదే కోవలో ఆదరిస్తారని ఆశిస్తున్నాను. దర్శకుడిగా ఈ సినిమా నాకు, నా టీమ్‌కి మంచి పేరు తీసుకొచ్చే సినిమా అవుతుంది' అని అన్నారు.

ఈ చిత్రానికి నిర్మాతలు: వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి, రచన, దర్శకత్వం: సాయిలు కంపాటి, సంగీతం: సురేష్ బొబ్బిలి, సినిమాటోగ్రఫీ: వాజిద్ బేగ్, ఎడిటింగ్: నరేష్ అడుప, ప్రొడక్షన్ డిజైన్: గాంధీ నడికుడికర్, సౌండ్ డిజైన్: ప్రదీప్ జి, సాహిత్యం: మెట్టపల్లి సురేందర్.

కేసీఆర్ రిలీజ్‌కి రెడీ..



రాకింగ్ రాకేష్ కథానాయకుడిగా నటిస్తున్న మూవీ 'కేశవ చంద్ర రమావత్' (కెసిఆర్). గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ మూవీకి గరుడవేగ అంజి దర్శకత్వం వహించారు. అన్నన్య కృష్ణన్ కథానాయిక. రాకింగ్ రాకేష్ స్వయంగా నిర్మించారు. ఈ సినిమా ఈనెల 22న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్‌ని నిర్వహించారు.

ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ, కేసీఆర్ స్ఫూర్తితో రాకేష్ అద్భుతమైన సినిమా తీయడం చాలా సంతోషం. కేసీఆర్ అంటే ఒక చరిత్ర. రాష్ట్రం సాధించడమే కాదు రాష్ట్రాన్ని పదేళ్ళు అద్భుతమైన ప్రగతి పథంలో నడిపిన నాయకుడు. వారి కృషిని, పోరాటాన్ని ప్రజలకు చూపించే ప్రయత్నం రాకేష్ చేశాడు' అని అన్నారు.

ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ మంత్రి రోజా, డైరెక్టర్ ఎన్.శంకర్, నిర్మాత చదలవాడ శ్రీనివాస రావు, గోరేటి వెంకన్న, జానీ మాస్టర్, సుడిగాలి సుధీర్, హైపర్ ఆది, ధనరాజ్, బిగ్ బాస్ విన్నర్ పల్లవి ప్రశాంత్, శివ బాలాజీ తదితరులు ఈ వేడుకలో పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.

హీరో, ప్రొడ్యూసర్ రాకింగ్ రాకేష్ మాట్లాడుతూ,' ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందంటే దానికి కారణమైన దీప ఆర్ట్స్ శ్రీనివాస్ గౌడ్‌కి ధన్యవాదాలు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాను. ఈ సినిమాకి ఒక ఉద్యమ నాయకుడు పేరు పెట్టుకున్నాం. నిజంగా నా జీవితంలో ఒక ఉద్యమమే జరిగింది. ఈ ప్రయాణంలో నాకు సపోర్ట్‌గా నిలిచిన నా భార్య సుజాత థ్యాంక్స్' అని అన్నారు. 'చాలా ఎమోషనల్ కంటెంట్ ఉన్న సినిమా ఇది. ఈ సినిమాని 'బలగం' సినిమాతో కంపేర్ చేస్తున్నారు. అక్కడే మేము సక్సెస్ అయ్యాం' అని డైరెక్టర్ అంజి చెప్పారు.

మరో కర్తవ్యం..



లక్ష్మీ రాయ్

లక్ష్మీ రాయ్ ప్రధాన పాత్రలో గురుప్రసాద్ తెరకెక్కించిన చిత్రం 'ఝాన్సీ ఐపీఎస్'. తమిళంలో విడుదలై, ఘన విజయాన్ని సాధించిన ఈ చిత్రం ఈనెల 29న గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైంది. ఆర్ కె ఫిలిమ్స్ పతాకంపై నిర్మాత ప్రతాని రామకృష్ణ గౌడ్ అత్యధిక థియేటర్లలో భారీ స్థాయిలో రిలీజ్‌కు ప్లాన్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'తమిళంలో సూపర్ హిట్ అయిన ఈ చిత్రాన్ని తెలుగులో అత్యధిక థియేటర్లలో రిలీజ్ చేస్తున్నాను. లక్ష్మీ రాయ్ త్రిపాత్రాభినయం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ. లక్ష్మీ రాయ్ చేసిన మూడు క్యారెక్టర్స్ డిఫరెంట్ షేడ్స్‌లో ఉంటాయి. ఫైట్ మాస్టర్ థ్రిల్లర్ మంజు 8 అద్భుతమైన ఫైట్స్ కంపోజ్ చేశారు. మాస్ ప్రేక్షకులను ఫైట్స్ విపరీతంగా ఆకట్టుకుంటాయి విద్యార్థులకు మాదక ద్రవ్యాలను అలవాటు చేసి, యువత భవిష్యత్‌ను పెడదారి పట్టించే,డ్రగ్స్ ముఠా ఆటకట్టించే ఐపిఎస్ ఆఫీసర్‌గా, గ్రామాల్లో రౌడీల ఆగడాలకు అడ్డుకట్టవేసే ఉగ్రనారిగా, కుర్రకారును ఉర్రూతలూగించే గ్లామర్ పాత్రల్లో లక్ష్మీ రాయ్ తన నట విశ్వరూపాన్ని ప్రదర్శించింది. విజయశాంతి నటించిన కర్తవ్యం లాంటి సినిమా ఇది. 'కర్తవ్యం' చిత్రంతో విజయశాంతి లేడీ సూపర్‌స్టార్‌గా ఎదిగారు. ఈ చిత్రం ఎలాంటి విజయాన్ని సాధించిందో, మా చిత్రం కూడా ఘన విజయాన్ని సాధిస్తుంది. త్వరలో ప్రీ రిలీజ్ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహిస్తాం' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot No. 8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Published At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot.8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2015/60815